ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5

ప్రకాశం
జిల్లా వార్తలు

శనివారం 24, మే 2025

సమగ్రాభివృద్ధే లక్ష్యం

- వెలిగొండ పూర్తి-మార్కాపురం జిల్లా-డెయిరీ పునరుద్ధరణ
- పలు కీలక అంశాలపై టీడీపీ జిల్లా మహానాడులో తీర్మానాలు
- నియోజకవర్గ మినీ మహానాడుల్లో చేసిన అంశాలకు ఆమోదం
- అభివృద్ధి, సంక్షేమం, ఇతర సమస్యలను ప్రస్తావించిన ప్రజాప్రతినిధులు
- పాల్గొన్న మంత్రులు ఆనం, స్వామి, ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు
- ప్రతినిధుల హాజరు పేలవం, కార్యకర్తలు హుషారుగా ఉండాలని నేతల విజ్ఞప్తి


ఎన్టీఆర్ ప్రతిమ వద్ద నివాళులర్పిస్తున్న మంత్రులు ఆనం, డోలా, టీడీపీ ఎమ్మెల్యేలు, నాయకులు


టీడీపీ జిల్లా మహానాడులో మాట్లాడుతున్న ఇన్‌చార్జి మంత్రి ఆనం, వేదికపై ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, ఇతర ప్రతినిధులు

జిల్లా ప్రగతి, విభిన్నవర్గాల ప్రజల సమగ్రాభివృద్ధే లక్ష్యమని మంత్రులు, ముఖ్య నేతలు ప్రకటించారు. అందుకు ఉపకరించే పలు కీలక అంశాలపై శుక్రవారం ఒంగోలులో జరిగిన టీడీపీ జిల్లా మహానాడులో చర్చించారు. దాదాపు 35కుపైగా వివిధ అంశాలపై తీర్మానాలు చేశారు. వాటిలో ప్రజల్లో విస్తృత చర్చ నడుస్తున్న వెలిగొండ ప్రాజెక్టు పూర్తి, మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు, గత వైసీపీ ప్రభుత్వంలో సమాధి కట్టిన ఒంగోలు డెయిరీ పునరుద్ధరణ వంటి ప్రధానమైనవి ఉన్నాయి.

ఒంగోలు, మే 23 (ఆంధ్రజ్యోతి): సంస్థాగత నిర్మాణంలో భాగంగా టీడీపీ నిర్వహిస్తున్న మినీ మహానాడుల్లో భాగంగా జిల్లాస్థాయి సమావేశం శుక్రవారం సాయంత్రం ఒంగోలు నగరపరిధిలోని బృందావనం కల్యాణ మండపంలో జరిగింది. పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ అధ్యక్షత వహించారు. ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లాకు చెందిన మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, బీఎన్.విజయకుమార్, ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, కందుల నారాయణరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జిలు ఎరిక్షన్‌బాబు, డాక్టర్ గొట్టిపాటి లక్ష్మితోపాటు పలువురు ముఖ్యనాయకులు హాజరయ్యారు. ఇప్పటికే జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల స్థాయిలో మినీ మహానాడులు పూర్తికాగా వాటిలో ఆయా నియోజకవర్గాల పరిధిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజల సమస్యలు, వాటి పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి తీర్మానాలు చేశారు. వాటిని జిల్లా మహానాడులో ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు తమ ప్రసంగంలో ప్రతినిధుల దృష్టికి తీసుకురాగా ఆమోదముద్ర వేశారు. పశ్చిమ ప్రాంత ప్రజాప్రతినిధులు ముక్తకంఠంతో తమ ప్రాంత ప్రజల తరఫున వెలిగొండ ప్రాజెక్టు పూర్తిద్వారా పశ్చిమ ప్రాంతానికి సాగు, తాగునీరు అందించాలని, మార్కాపురం

మిగతా 6వ పేజీలో

ప్రతినిధుల హాజరు పేలవం

టీడీపీ జిల్లా మహానాడుకు ప్రతినిధుల హాజరు పేలవంగా కనిపించింది. పార్టీ ఆదేశాల మేరకు జిల్లా నుంచి రాష్ట్రస్థాయి వరకు సుమారు మూడువేల మందికిపైగా ప్రతినిధులు హాజరుకావాలి. అయితే అందులో నాల్గోవంతు కూడా రాలేదు. సమయపాలన పాటించలేదు. మధ్యాహ్నం మూడు గంటలకు అని చెప్పి ఆరు గంటలకు అతిథులు రావడంతో అప్పటికి వచ్చిన పార్టీశ్రేణులు కార్యక్రమం ప్రారంభమైన అర్ధగంటకే వెళ్లిపోవడం ప్రారంభించారు. చివరకు ఏడున్నర ప్రాంతంలో సభాప్రాంగణంలోని కుర్చీలలో మూడింట రెండొంతులు మాత్రమే ఉన్నారు. అంతేకాక ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపే మహానాడు నిర్వహించగా ఆ జోష్ కార్యకర్తల్లో కనిపించలేదు. కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి తన ప్రసంగంలో కార్యకర్తలు హాజరుకాకపోవడం, జోష్ కనిపించకపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తల కష్టంతో తాము అసెంబ్లీకి వెళ్లామంటూ వారిని ఉత్సాహపరిచేలా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడే ప్రయత్నం చేశారు. ఎంపీ మాగుంట ఢిల్లీలో మీటింగ్‌తో హాజరుకాకపోగా మంత్రి డాక్టర్ స్వామి, ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి కార్యక్రమాలకు దూరప్రాంతాలకు వెళ్లాల్సి ఉండటంతో తొలిగానే ప్రసంగించి వెళ్లిపోయారు.

తల్లిని కాపాడబోయి.. కత్తిపోటుకు కొడుకు బలి

- మద్యం మత్తులో పొడిచిన తండ్రి
- ఎర్రగొండపాలెంలో ఘటన

ఎర్రగొండపాలెం, మే 23 (ఆంధ్రజ్యోతి) : భార్యాభర్తల మధ్య తలెత్తిన ఘర్షణలో తల్లిని కాపాడబోయి, తండ్రి చేతిలో కత్తిపోటుకు గురై కుమారుడు చనిపోయాడు. ఈ ఘటన శుక్రవారం ఎర్రగొండపాలెంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... ఎర్రగొండపాలెంలోని పాలశీతల కేంద్రం ఎదురు జాతీయ రహదారి పక్కన తోట వెంకటలక్ష్మీనారాయణరావు (అలియాస్ బుజ్జి), భార్య వరలక్ష్మి నివాసం ఉంటున్నారు. తూర్పుగోదావరి జిల్లా అమలాపురం నుంచి 30 ఏళ్ల క్రితం వచ్చి స్థిరపడిన వారికి ఇద్దరు కుమారులున్నారు. చిరువ్యాపారం చేసే దుకాణం తోపాటు సొంత ఇల్లు కూడా అక్కడే ఉంది. శుక్రవారం భార్యాభర్తల మధ్య గొడవ తలెత్తింది. మద్యం మత్తులో ఉన్న లక్ష్మీనారాయణ భార్య వరలక్ష్మిని కొడుతుండగా రెండో కుమారుడు కాశీవిశ్వనాథ్ (29) అడ్డుకున్నాడు. దీంతో కోపోద్రిక్తుడైన తండ్రి అక్కడే ఉన్న కూరగాయలు కోసే కత్తితో కాశీవిశ్వనాథ్‌ను ఎడమ పక్కన చాతీలో పొడిచాడు. దీంతో తీవ్ర రక్తస్రావమవుతుండగా సమీపంలో ఉన్న స్నేహితుడు గమనించి కాశీవిశ్వనాథ్‌ను ద్విచక్రవాహనంపై తీసుకెళ్లి స్థానిక ప్రైవేటు వైద్యశాలలో చేర్పించారు. అక్కడ డాక్టర్లు ప్రాథమిక వైద్యం చేశారు. మెరుగైన చికిత్స కోసం ప్రభుత్వ వైద్యశాలకు 108 వాహనంలో తరలిస్తుండగా మధ్యలో మృతి చెందాడు. మృతదేహానికి శుక్రవారం సాయంత్రం పోస్టుమార్టం నిర్వహించారు. తల్లి ఫిర్యాదు మేరకు ఎస్ఐ చౌడయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


తండ్రి చేతిలో హత్యకు గురైన కాశీవిశ్వనాథ్ (ఫైల్)

కుమార్తె కోసం వెళ్లి మృత్యువాత

రోడ్డు ప్రమాదంలో ఆరుగురు దుర్మరణం

- వారిలో తల్లీకూతురు, కుమారుడు
- అందరూ బంధువులే
- లారీని ఎదురుగా వెళ్లి ఢీకొట్టిన కారు
- స్వగ్రామమైన స్టూవర్టుపురంలో విషాదం
- హృదయవిదారకంగా తాటిచెర్లమోటు వద్ద ప్రమాద దృశ్యాలు
- మృత్యుంజయులైన ఇద్దరు చిన్నారులు


నరసింహ, సందీప్, జోసఫ్‌రాజ్, దివాకర్ మృతదేహాలు


లారీ క్యాబిన్ కింద ఇరుక్కుపోయిన కారును బయటకు లాగుతున్న దృశ్యం

గిద్దలూరు, మే 23 (ఆంధ్రజ్యోతి) : కూతురి కాపురాన్ని సరిదిద్దాలన్న ఉద్దేశంతో వెళ్లిన తల్లితోపాటు కూతురు, కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడ్డారు. ఇదే ప్రమాదంలో వారి బంధువులైన మరో ముగ్గురు కూడా దుర్మణం చెందారు. ఇద్దరు చిన్నారులు గాయాలతో బయటపడ్డారు. ఈ ఘటన కొమరోలు మండలం తాటిచెర్ల మోటు వద్ద శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... బాపట్ల జిల్లా స్టూవర్టుపురానికి చెందిన గజ్జల జనార్దన్ అలియాస్ చిన్న బోరయ్య, అంకాలు భార్యాభర్తలు. చాన్నాళ్ల క్రితమే జనార్దన్ మృతి చెందాడు. అంకాలు.. కుమారుడు నరసింహ, కూతురు భవానీకి వివాహాలు చేసింది. భవానీకి కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఇటీవల ఆమె మరో వ్యక్తితో కలిసి వెళ్లి నంద్యాల జిల్లా డోన్‌లో ఉంటోంది. ఈ క్రమంలో తల్లి అంకాలు, కుమారుడు నరసింహ, వీరి బంధువులు కలిసి గురువారం డోన్ వెళ్లారు. వారు భవానీతో మాట్లాడి ఒప్పించి తిరిగి స్వగ్రామమైన స్టూవర్టుపురానికి శుక్రవారం ఉదయం బయల్దేరారు. మార్గమధ్యంలో కొమరోలు మండలం తాటిచెర్లమోటు వద్ద ఎదురుగా వస్తున్న లారీని వీరు ప్రయాణిస్తున్న కారు బలంగా ఢీకొట్టింది. కారులో ఉన్న ఆరుగురు (డ్రైవర్ సహా) సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. వీరిలో గజ్జల అంకాలు (40), ఆమె కూతురు గజ్జల భవానీ (25), కొడుకు గజ్జల నరసింహ (20), నరసింహ బావ అయిన బచ్చు సందీప్ అలియాస్ సన్నీ(25), నరసింహకు అన్నయ్య వరుసైన జోసఫ్‌రాజ్ అలియాస్ బబ్లు (25), బావమరిది వరుసైన కర్రెద్దుల దివాకర్ అలియాస్ చిన్ని (30) ఉన్నారు. దివాకర్ ఈ వాహనానికి డ్రైవర్‌గా ఉన్నాడు. భవానీ పిల్లలైన శీషా, సిద్ధులు గాయాలతో బయటపడ్డారు. వారిని గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుమార్తె కోసం వెళ్లి వారి కుటుంబీకులతో పాటు తోటి బంధువులు మృత్యువాతపడటం అందరినీ కలచివేసింది.


రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అంకాలు (ఫైల్)

ఒక్కో కుటుంబానిది ఒక్కో కథ...

కొమరోలు మండలం తాటిచెర్లమోటు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం పలు కుటుంబాలలో తీరని వ్యథను మిగిల్చింది. ఈ ప్రమాదంలో మృతి చెందిన గజ్జల నరసింహ కుటుంబాన్ని పరిశీలిస్తే.. చెల్లెలి కాపురాన్ని నిలబెట్టేందుకు వెళ్లి రోడ్డు ప్రమాదంలో అందరూ మృత్యువాతపడ్డారు. రెండేళ్ల

మిగతా 6వ పేజీలో


నరసింహ (ఫైల్)


సందీప్ (ఫైల్)


జోసఫ్‌రాజ్ (ఫైల్)


దివాకర్ (ఫైల్)

బకాయిల వసూలుకు ప్రత్యేక డ్రైవ్

- జిల్లాకు 10 సబ్ స్టేషన్‌లు మంజూరు
- 2,500 వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్‌ల దరఖాస్తులు పెండింగ్
- విద్యుత్‌శాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు

మార్కాపురం, మే 23 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో విద్యుత్ బకాయిల వసూలుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు చెప్పారు. స్థానిక ఈఈ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో మొత్తం రూ.600 కోట్ల మేర విద్యుత్ బకాయిలున్నాయన్నారు. అందులో పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టులోని కీలకమైన రెండు టన్నెళ్ల తవ్వకానికి సంబంధించి రూ.100 కోట్ల మేర ఉన్నాయన్నారు. పలు ప్రభుత్వ శాఖలు కూడా పెద్ద మొత్తంలో చెల్లించాల్సి ఉందని చెప్పారు. జిల్లాలో వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్‌ల కోసం 3,500 మంది రైతులు దరఖాస్తు చేసుకోగా ఇప్పటి వరకు వెయ్యి ఏర్పాటు చేశామన్నారు. ఇంకా 2,500 ట్రాన్స్‌ఫారాలు ఏర్పాటు చేయాల్సి ఉందని చెప్పారు. ప్రస్తుతం 300 ట్రాన్స్‌ఫారాలు జిల్లాకు వచ్చాయన్నారు. మార్కాపురం డివిజన్‌లోనే ఎక్కువ మొత్తంలో వాటి అవసరం ఉందని చెప్పారు. అదేవిధంగా జిల్లాకు 10 విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరయ్యాయన్నారు. ఒంగోలు నగరంలో మంగమ్మ కాలేజీ, హౌసింగ్ బోర్డు, టంగుటూరు మండలంలోని తూర్పునాయుడుపాలెం, సంతనూతలపాడు మండలంలోని బూదవాడ, కందుకూరు మండలంలోని మన్నేటికోట, కనిగిరిలోని గార్లపేట రోడ్డు, కొమరోలు మండలంలోని కసినేపల్లి, రాచర్ల మండలంలోని మేడవారిపల్లి, పొదిలి మండలంలోని ఏలూరు, కురిచేడు మండలంలోని కల్లూరు, పుల్లలచెరువు మండలంలోని గండిబావిచెరువులకు సబ్‌స్టేషన్లు మంజూరయ్యాయని చెప్పారు. మరికొన్ని సబ్‌స్టేషన్ల నిర్మాణాల పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. మార్కాపురం మండలంలోని చింతగుంట్ల గ్రామం వద్ద హెచ్‌టీ విద్యుత్‌లైన్ తెగిపడి 19 గేదెలు మృతి చెందాయని, ఒక్కొక్కదానికి రూ.40 వేల చొప్పున నష్టపరిహారాన్ని యజమానులకు త్వరలో అందజేస్తామని చెప్పారు. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం జిల్లాలో 1,250 మంది రూఫ్‌టాప్ సోలార్ ప్యానళ్లను ఏర్పాటు చేసుకున్నారని చెప్పారు. ఈ పథకం అమలులో జిల్లా 8వ స్థానంలో ఉన్నదని చెప్పారు. సమావేశంలో మార్కాపురం ఈఈ నాగేశ్వరరావు, ఏడీఈ షియానాయక్ పాల్గొన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న విద్యుత్‌శాఖ ఎస్ఈ వెంకటేశ్వర్లు, పక్కన మార్కాపురం ఈఈ నాగేశ్వరరావు



దానిమ్మ.. లాభాలు తెచ్చెనమ్మా..

- ఎకరాకు 8 టన్నులకుపైగా దిగుబడి
- రూ.లక్షల్లో ఆదాయం ఆర్జన
- సాగులో ఆదర్శంగా నిలుస్తున్న రైతు

పట్టుకున్నారు.. వదిలేశారు!

- ఇదీ ఎక్సైజ్ అధికారుల మాయ

ఒంగోలు క్రైం, మే 23 (ఆంధ్రజ్యోతి): అలా పట్టుకుంటారు.. ఇలా వదిలేస్తారు.. మధ్యలో మాత్రం మంత్రాంగం నడుస్తుంది! ఇదీ జిల్లాలో ఎక్సైజ్ అధికారుల తీరు. మొత్తంగా వారి చర్యలు అంతటా చర్చనీయాంశమయ్యాయి. ఆ శాఖ కమిషనర్ ఆదేశాలు బేఖాతర్ చేసి ఎమ్మార్పీ కంటే అదనంగా క్వార్టర్ బాటిల్‌కు రూ.10 పెంచి విక్రయిస్తూ ఓ మద్యం దుకాణం వారు పట్టుబడ్డారు. అయితే జిల్లా ఎక్సైజ్ అధికారులు వ్యవహారం నడిపి వదిలేశారు. జిల్లాలో మద్యం విక్రయాలు విచ్చలవిడిగా

మిగతా 6వ పేజీలో

సమగ్రాభివృద్ధే లక్ష్యం

(5వ పేజీ తరువాయి)

కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయడం ద్వారా ఆ ప్రాంత అభివృద్ధికి, సౌకర్యాలమెరుగుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికే ఆ దిశగా వేస్తున్న అడుగులను ప్రస్తావిస్తూ త్వరితగతిన చేయాలని కోరుతూ ఎమ్మెల్యేలు అశోక్‌రెడ్డి, నారాయణరెడ్డి, వైపాలెం ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబులు తీర్మానాలను ప్రవేశపెట్టగా మహానాడులో ఆమోదించారు.

డెయిరీ పునరుద్ధరణ కీలకం

జిల్లాలోని రైతులు, పాడి పరిశ్రమకు ఊతం ఇచ్చే ఒంగోలు డెయిరీ పునరుద్ధరించడంతోపాటు రామతీర్థం ప్రాజెక్టు సామర్థ్యం పెంపుపై సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్.విజయకుమార్ తీర్మానం ప్రవేశపెట్టగా ఆమోదించారు. కనిగిరి ప్రాంతంతోపాటు జిల్లావ్యాప్తంగా ఉన్న భూసమస్యల పరిష్కారానికి సంబంధించి అగ్రిమెంట్ ద్వారా భూములు కొనుగోలు చేసిన రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని. ఇతర పలు అంశాలపై ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి మహానాడు దృష్టికి చెచ్చారు. ఒంగోలులో భూగర్భ డ్రైనేజీ, పోతురాజు కాలువ ఆధునికీకరణ, ఎయిర్‌పోర్టు, ఫిషింగ్ హార్బర్ నిర్మాణాలపై ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడారు. దొనకొండలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు, డ్రైవింగ్ స్కూలు నిర్మాణం పూర్తి అంశాలపై టీడీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ప్రవేశపెట్టిన తీర్మానాలను సమావేశం ఆమోదించింది. ఆయా నియోజకవర్గాల పరిధిలోని పలు కీలక అంశాలపై తీర్మానాలు చేశారు. సభలో మంత్రులు ఆనం, డాక్టర్ స్వామిలు మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షసపాలనను అంతం చేసి చంద్రబాబునాయుడు నేతృత్వంలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలను కోరారు. జిల్లా అభివృద్ధికి కీలకమైన వెలిగొండ ప్రాజెక్టు, మార్కాపురం జిల్లా ఏర్పాటు, పారిశ్రామిక అభివృద్ధి, రోడ్లు, తాగునీరు ఇతర మౌలికరంగాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధ కృషి ప్రభుత్వపరంగా జరుగుతున్నదన్నారు.

కుమార్తె కోసం వెళ్లి.. మృత్యువాత

(5వ పేజీ తరువాయి)

క్రితం నరసింహకు వివాహమైంది. అతనికి భార్య, 6 నెలల వయస్సు గల కుమారుడు ఉన్నాడు. గత వారమే కుమారునికి అన్న ప్రాసన కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించాడు. ఈ ప్రమాదంలో నర సింహ మృతి చెందడంతో అభంశుభం తెలియని ఆ చిన్నారి బాలుడికి తండ్రి లేని లోటు మిగలగా నరసింహ భార్యను ఓదార్చడం ఎవరివల్లా కావడం లేదు.

ఒక్కడే కుమారుడు

రోడ్డుప్రమాదంలో స్టూవర్టుపురానికి చెందిన గజ్జల జోసఫ్‌రాజు అలియాస్ బబ్లు మృతిచెందాడు. ఎబొనైజర్ దంపతులకు జోసఫ్‌రాజు ఒక్కడే కుమారుడు. ఇంకా వివాహం కాలేదు. గ్రామంలో చిన్నపాటి ఫైనాన్స్ వ్యాపారం చేసుకుంటూ తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా ఉంటున్నాడు. ఉన్న ఒక్క కుమారుడు మృతి చెందడంతో తల్లిదండ్రుల బాధ అంతాఇంతా కాదు.

తల్లికి తీరని శోకం

ఈ ప్రమాదంలో మృతి చెందిన సందీప్ అలియాస్ సన్ని కుటుంబానిది మరింద దీనగాథ. తండ్రి చాలాకాలం క్రితం మృతి చెందగా తల్లి వ్యవసాయకూలీగా, ఇతరత్రా చిన్న పనులు చేసుకుంటూ తనకున్న ముగ్గురు పిల్లలను పెంచి పోషిస్తోంది. పెద్దకుమారుడైన సన్ని రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆ తల్లి గుండెలవిసేలా రోదిస్తోంది.. సన్నికి పెళ్లి చేద్దామనుకుంటుండగా ఈసంఘటన జరగడం ఆ కుటుంబాన్ని కలిచివేసింది.

పట్టుకున్నారు.. వదిలేశారు!

(5వ పేజీ తరువాయి)

జరుగుతున్నాయి. మొత్తం వివరాలను పరిశీలించిన ఎక్సైజ్ కమిషనర్ ఇటీవల ఉన్నతాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కీలక అధికారులకు జాగ్రత్త అంటూ వార్నింగ్ కూడా ఇచ్చారు. ఈ నేపథ్యంలో రాష్ట్రస్థాయి తనిఖీ బృందాలు మద్దిపాడు మండలం కొట్టాలు సెంటర్‌లో ఓ మద్యం దుకాణంలో అధిక ధరలకు మద్యం విక్రయిస్తుండగా శుక్రవారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నాయి. అయితే జిల్లాకు చెందిన ఓ ఎక్సైజ్ అధికారి రంగంలోకి దిగి తన మార్కు మంత్రాంగం నడిపి ఏమీ జరగలేదన్నట్లుగా బయటకు చెప్పారు. అయితే అక్కడ పట్టుకున్న అధికారులకు భారీగా చేతులు తడిపినట్లు ప్రచారం జరుగుతోంది. కంచే చేను మేసినట్లుగా ఎమ్మార్పీ ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఇలా మిన్నకుండిపోవడం సర్వత్రా చర్చనీయాంశమైంది.

రక్షణ లేని వంతెనపైనే రాకపోకలు

● ఇబ్బంది పడుతున్న వాహనచోదకులు



పమిడిపాడు మేజరుపై ప్రమాదకరంగా ఉన్న వంతెన

పంగులూరు, మే 23(ఆంధ్రజ్యోతి): ఇరు వైపుల రక్షణ గోడలు లేని నిడివి తక్కువ వంతెనపై రాకపోకలు సాగించలేక వాహన చోదకులు అవస్థలు పడుతున్నారు. మండ లంలోని భగవాన్‌రాజుపాలెం నుండి రామ కూరు వెళ్లే మార్గంలో పమిడిపాడు మేజర్‌పై వంతెన పరిస్థితి అధ్వానంగా ఉంది. దశాబ్దాల క్రితం ఆనాటి అవసరాలకు అనుగుణంగా నిడివి తక్కువతో ఈ వంతెన నిర్మించారు. అయితే వంతెన వెంబడి రక్షణ గోడలు లేవు. ఇదే నేపథ్యంలో మండలంలోని రామకూరు గ్రామం నుంచి భగవాన్‌రాజుపాలెం వైపుగా నిత్యం కంకర చేరవేసే టిప్పర్లు, ట్రాక్టర్లు, పొలాల నుండి సుబాబుల్ కర్ర చేరవేసే లారీలు, ట్రాక్టర్లు ఈ వంతెన పైనుంచి ప్రయాణిస్తున్నాయి. దీంతో పాటు ఈ రెండు గ్రామాల మధ్య ప్రజల రాకపోకలు అధికంగానే ఉంటాయి. ఇక రాత్రి పమయంలో ద్విచక్ర వాహనాలపై రాకపోకలు సాగించే వాహనాల లైట్లు కళ్లలో పడి రోడ్డుఅంచులు కనిపించక ప్రమాదాల బారిన పడిన ఘటనలు ఉన్నాయి. దీంతో ఈ వంతెన ఇరు వైపులా రక్షణ కోసం ఉన్న అల్యూమి నియం స్టాండ్లు కూడా వంగిపోయాయి. ప్రస్తుతం ఆధునిక పద్ధతులతో నిడివి పెంచి తగిన రక్షణ గోడలు నిర్మించాలని వాహనచోదకులు కోరుతున్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు

ఇంకొల్లు, మే 23, (ఆంధ్రజ్యోతి) : ఇంకొల్లు ప్రధాన నగరంలో రోడ్డుకు ఇరువైపు లా వాహనాలు నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే తీసుకుంటామని ఎస్ఐ సురేష్ హెచ్చరించారు. శుక్రవారం ఇంకొల్లులో ఆటోతో ప్రచారం నిర్వహించారు. ఎవరి దుకాణాల ఎదురు వారే వాహనాలను, దుకాణాలకు సంబంధించిన సామగ్రిని ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

చంద్రబాబు స్ఫూర్తితో అందరూ కష్టపడాలి

● జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం ● ఉత్సాహంగా జిల్లా మహానాడు

ఒంగోలు కార్పొరేషన్, మే 23 (ఆంధ్రజ్యోతి) : నిరంతర కృషివలుడు చంద్రబాబు స్ఫూర్తితో అందరూ పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ జిల్లా మహానాడు ఒంగోలు సమీపంలోని బృందావనం ఫంక్షన్ హాలులో గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షుడు నూకసాని బాలాజీ అధ్యక్షత వహించారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, జిల్లాకు చెందిన మంత్రి స్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మంత్రి ఆనం మాట్లాడుతూ గత 40 ఏళ్లగా పేద, బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలబడి, వారిని అభివృద్ధి కోసం పాటుపడుతున్న పార్టీ టీడీపీ అని అన్నారు. గత ఐదేళ్ల పాలనలో ఒక దుష్టుడి అరాచకానికి రాష్ట్రం అన్ని విధాలుగా చిన్నాభిన్నమైందన్నారు. ఆ దుష్టుడిని ఎదుర్కోవడానికి పార్టీలన్నీ ఏకమై కూటమిగా ఏర్పడి, దుష్టపార్టీని పాతాళంలోకి తొక్కేశాయని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ రాష్ట్ర సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, అందులో కార్యకర్తలంతా భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. మంత్రి స్వామి మాట్లాడుతూ ధ్వంసమైన రాష్ట్రాన్ని సీఎం గాడిలో పెట్టేందుకు అహర్నిశలూ పనిచేస్తున్నారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని చెప్పారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం, విశ్వాసానికి టీడీపీ ప్రతీక అని, తెలుగువారికి అభివృద్ధితో విడదీయరాని అనుబంధం ఉందని అన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సమయానికి అనేక మంది కష్టపడిన నాయకులకు పదవులు వచ్చాయని, త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో మరిన్ని పదవులు లభిస్తాయని స్పష్టం చేశారు. కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర మహానాడుకు కనిగిరి నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మద్యం, ఇసుక మాఫియాలు, భూకబ్జాలు, అవినీతి యథేచ్ఛగా జరిగాయని విమర్శించారు. గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడుతూ కీర్తిశేషులు ఎన్టీఆర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రసంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర మహానాడును భారీఎత్తున విజయవంతం చేయాలని, జిల్లా నుంచి కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యే విజయకుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత అభివృద్ధి సంక్షేమ పథకాలతో నియోజకవర్గంలో ముందుకు సాగుతున్నామని, మరో 20 ఏళ్ల టీడీపీ అధికారంలో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని, పౌరుషాన్ని దేశ విదేశాల్లో చాటిచెప్పిన మహా నేత ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆయా నియోజకవర్గ ఇన్‌చార్జులు, ఎమ్మెల్యేలు పలు తీర్మానాలను ప్రవేశపెట్టగా అందరూ ముక్తకంఠంతో ఆమోదించారు.



మాట్లాడుతున్న మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, పాల్గొన్న ఇతర నాయకులు



జిల్లా మహానాడులో పాల్గొన్న టీడీపీ శ్రేణులు

గుండ్లకమ్మలో అక్రమంగా చేపల చెరువులు

- గుర్తించిన అధికారుల బృందం
- పరిశీలించిన ఒంగోలు ఆర్డీవో, మున్సిపల్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు
- చేపల పెంపకానికి కోళ్ల వ్యర్థాలు వినియోగిస్తున్నట్లు నిర్ధారణ
- గుండ్లకమ్మలోనికి ఆ కలుషిత నీరు

అద్దంకి, మే23 (ఆంధ్రజ్యోతి) : గుండ్లకమ్మ రిజర్వాయర్ పరిధిలో, పరివాహక ప్రాంతంలో ఉన్న చేపల చెరువులను ప్రకాశం జిల్లా అధికారుల బృందం శుక్రవారం పరిశీలించింది. ఒంగోలు ఆర్‌డీవో లక్ష్మీ ప్రసన్న ఒంగోలు కార్పొరేషన్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ బాలశంకర్, గుండ్లకమ్మ ప్రాజెక్టు ఈఈ చంద్రయ్యలతో పాటు పలువురు అధికారులు శుక్రవారం చేపల చెరువులను పరిశీలించారు. బాపట్ల జిల్లా అద్దంకి మండలం మణికేశ్వరం, కొరిశపాడు మండలం అనమనమూరు ప్రాంతాలలో గుండ్లకమ్మ రిజర్వాయర్ ముంపు భూములతో పాటు పరివాహక ప్రాంతంలో ఇబ్బడిముబ్బడిగా చేపల చెరువులు ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. గుండ్లకమ్మ రిజర్వాయర్ ప్రాంతంలోని చేపల చెరువులలో చేపల పెంపకానికి కోడిమాంసం వ్యర్థాలు వినియోస్తున్నట్లు గుర్తించారు. చేపల చెరువులలో రంగు మారి దుర్వాసన వెదజల్లుతున్న నీటిని పరిశీలించారు. ఆ చెరువుల నుంచి కలుషిత నీటిని గుండ్లకమ్మ రిజర్వాయర్‌లోకి వదులుతున్నట్లు నిర్ధారణకు వచ్చారు. గుండ్లకమ్మ రిజర్వాయర్ పరివాహక ప్రాంతంలో ఉన్న చేపల చెరువులపై పూర్తి నివేదిక తయారు చేసి జిల్లా కలెక్టర్‌కు నివేదిక ఇవ్వనున్నట్లు ఒంగోలు ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న తెలిపారు. ప్రకాశం జిల్లా కలెక్టర్ నుంచి నివేదిక బాపట్ల జిల్లా కలెక్టర్‌కు పంపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈలోపు బాపట్ల జిల్లా అధికారులు చేపల చెరువులను మరోసారి పరిశీలిస్తారో లేక ప్రకాశం జిల్లా అధికారుల నుండి వచ్చే నివేదిక ఆధారంగా చర్యలకు ఉపక్రమిస్తారో వేచి చూడాల్సి ఉంది. చేపల చెరువులు అన్నీ గుండ్లకమ్మ రిజర్వాయర్ పరిధిలో ఉన్నందున ఎలాంటి నోటీసులు కూడా ఇవ్వకుండానే తొలగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. చేపల చెరువుల వద్ద వచ్చే దుర్వాసనకు పరిశీలనకు వచ్చిన అధికారులు సైతం ముక్కులు మూసుకున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రామ్మోహన్, మద్దిపాడు, కొరిశపాడు ఎఈలు బాబు, కాలేషా, ఈఈ సంజయ్ తదితరులు ఉన్నారు.



చేపల చెరువుల వద్ద వెలువడే దుర్వాసనకు ముక్కులు మూసుకున్న ఒంగోలు ఆర్డీవో లక్ష్మిప్రసన్న

చీరాలలో మెరుగైన విద్యుత్ సేవలు

● ఎమ్మెల్యే కొండయ్య హామీ ● రూ.2.50 కోట్లు నిధులతో రెండు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

చీరాల, మే 23 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో ఇకపై విద్యుత్ అంతరాయానికి చెక్ పడనుంది. అందుకు సంబంధించి ఎమ్మెల్యే కొండయ్య రూ.2.50 కోట్లు నిధులతో రెండు శక్తిమంతమైన ట్రాన్స్‌ఫార్మర్లను శుక్రవారం ప్రారంభించారు. అందులో ఒకటి దండు బాట రోడ్డులోని సబ్‌స్టేషన్‌లో, మరొకటి గంజిపాలెం సబ్‌స్టేషన్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా అమర్చిన రెండు ట్రాన్స్‌ఫార్మర్లతో విద్యుత్ సేవలు మెరుగ్గా ఉంటాయన్నారు. నియోజక వర్గంలో మొత్తం నాలుగు శక్తిమంతమైన ట్రాన్స్‌ఫార్మర్‌లకు ప్రతిపాదనలు పంపించామన్నారు. విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ కృషితో ప్రస్తుతం రెండు మంజూరయినట్లు వివరించారు. త్వరలోనే మిగిలిన రెండు మంజూరవుతాయన్నారు. అలాగే మండలపరిధిలోని గవినివారి పాలెం పంచాయతీ పరిధిలో ప్రజల సమస్యలను తెలుసుకుని దాదాపుగా 200 విద్యుత్ స్తంభాలు అమర్చిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే సోలార్ అమరిక వలన కలుగు ప్రయోజనాలు, అందుకు ప్రభుత్వం నుండి అందుతున్న రాయితీపై మాట్లాడారు. సంబంధిత కరపత్రాలు ఆవిష్కరించారు. గురువారం కూడా పందిళ్లపల్లిలో రూ.11 లక్షల నిధులతో ఫీడర్ బ్రేకర్ నిర్మించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆ శాఖ అధికారులు జాన్‌థామస్, హరిప్రసాదరావు, తదితర సిబ్బంది, టీడీపీ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

వైద్య సేవలు పొంది ఇబ్బందుల్లో ఉన్న పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్‌తో నిరుపేదలకు ఉపయోగకరమని ఎమ్మెల్యే కొండయ్య పేర్కొన్నారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో 37 మందికి రూ.25.40 లక్షలు చెక్కులు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య విధానంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అద్దంకి మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచుగరటయ్య ఏఎంసీ చైర్మన్ కౌతవరపు జనార్ధనరావు పాల్గొన్నారు.



ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

నేడు నల్లబర్లీ రైతులతో మంత్రులు ముఖాముఖి

- ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయం వద్ద వేదిక
- హాజరుకానున్న మంత్రులు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి
- పొగాకు రైతుల సమస్యపై సాంబశివరావు కృషి

పర్చూరు, మే 23 (ఆంధ్రజ్యోతి) నల్లబర్లీ రైతుల సమస్యల పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. స్థానిక ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషితో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రులు కింజరావు అచ్చెన్నాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌లు పర్యటించనున్నారు. ఎమ్మెల్యే ఏలూరి రైతు సమస్యలను వివిధ మార్గాల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయారు. అందులో భాగంగా పొగాకు రైతుల సమస్య కోసం గుంటూరులో వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో కంపెనీలు, వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మానిటరింగ్ సెల్‌ను కూడా ఏర్పాటు చేశారు. క్షేత్రస్థాయిలో ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్, కమిషనర్ ఢిల్లీరావు పొగాకు పంటను పరిశీలించారు. తదుపరి జరిగిన జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో పొగాకు సమస్య తీవ్రతను ఎమ్మెల్యే ఏలూరి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయారు. దీనిపై స్పందించిన ప్రభుత్వం పొగాకు సమస్య పరిష్కారం కోసం చర్యలు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో మంత్రుల బృందం పర్యటించనుంది.

షెడ్యూలు ఇలా...

మంత్రి అచ్చెన్నాయుడు ఉదయం 9 గంటలకు విజయవాడలో బయలుదేరి 10 గంటలకు పర్చూరు నియోజకవర్గంలోని సురవరపల్లి సమీపంలోని కోయ కోల్డ్ స్టోరేజ్(హైవే వద్ద) పొగాకు పొలాల వద్దకు చేరుకుంటారు. అనంతరం నల్లబర్లీ పొగాకు మండెలను పరిశీలిస్తారు. 11గంటలకు మార్టూరు పట్టణ పరిధిలోని నాగరాజుపల్లి రోడ్డులో ఎంఎల్‌ఏపీ వద్దకు చేరుకుంటారు. అక్కడ ఉన్న పొగాకు పరిశ్రమను సందర్శిస్తారు. 11.30 గంటలకు ఎంఎల్‌ఏపీ నుండి ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయానికి బయలు దేరుతారు. 11.40 గంటలకు రైతులు, పొగాకు కంపెనీల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో ముఖాముఖి నిర్వహిస్తారు. అనంతరం నల్లబర్లీ కొనుగోలు కార్యాచరణపై ప్రకటనచేస్తారు.

ఓవర్‌హెడ్ ట్యాంకు తొలగింపు పనులు ప్రారంభం

- పరిసర ప్రాంతాలకు వెళ్లవద్దని హెచ్చరిక
- ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచన

అద్దంకి, మే23(ఆంధ్రజ్యోతి): అద్దంకి పట్టణంలో ఐదు దశాబ్దాల క్రితం నిర్మించి శిథిలావస్థకు చేరిన ఓవర్‌హెడ్ ట్యాంక్ తొలగింపు పనులు మున్సిపల్ అధికారులు ప్రారంభించారు. 1978 సంవత్సరంలో అద్దంకి పట్టణ ప్రజలకు మంచినీటి సరఫరాకు బొడ్డపాటి పెదహనుమయ్య సర్పంచ్‌గా ఉన్న సమయంలో ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మించారు. ప్రస్తుతం అది పూర్తిగా శిథిలావస్థకు చేరింది. దీంతో దశాబ్ద కాలంగా ఓవర్‌హెడ్ ట్యాంక్‌కు నీటి పంపింగ్ నిలిపివేశారు. ప్రస్తుతం నేరుగా సంపు నుంచే నీటిని సరఫరా చేస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల వీచిన గాలులకు ట్యాంక్ పెచ్చులు ఊడాయి. దీంతో కొద్దిమేర ట్యాంకు ఒరిగింది. ఈ విషయం విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకుపోవడంతో ప్రమాదం జరగక ముందే తొలగించాల్సిందిగా ఆదేశించినట్లు కమిషనర్ రవీంద్ర తెలిపారు. దీంతో గురువారం నుంచి తొలగింపు పనులు ప్రారంభించారు. మరో పదిరోజులు తొలగింపు పూర్తవుతుందన్నారు. ఈ సమయంలో మున్సిపల్ కార్యాలయం పరిసర ప్రాంతాలలో ఉన్న నివాస గృహాల ప్రజలు ఇటువైపు రావద్దన్నారు. తగు ముందస్తు జా గ్రత్తలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ కాంప్లెక్స్ లోని దుకాణాలను కూడా మూసివేస్తున్నట్లు తెలిపారు. అదే సమయంలో మున్సిపల్ కార్యాలయానికి రెండు వైపులా ఉన్న రోడ్లలో వాహనచోదకులు, పాదచారుల రాకపోకలు నిలిపివేసినట్లు తెలిపారు.



ఓవర్‌హెడ్ ట్యాంకును తొలగిస్తున్న కార్మికులు

నవధాన్యాల సాగుపై రైతులకు అవగాహన

చినగంజాం, మే 23(ఆంధ్రజ్యోతి) : మండలంలోని సంతరావూరు గ్రామంలో నవధాన్యాల సాగుపై రైతులకు శుక్రవారం ప్రకృతి వ్యవసాయశాఖ సిబ్బంది అవగాహన కల్పించారు. నవధాన్యాలైన మినుము, ధనియాలు, తెల్లగోంగూర, సజ్జ, ఆవాలు, శనగలు, పొద్దు తిరుగుడు, ఆముదం, మొక్కజొన్న, పిల్లిపెసర, ఉలవలు, నువ్వులు తదితర 15 రకాల పీఎండీఎస్ కిట్లను తయారు చేసి రైతులకు ఉచితంగా అందజేశారు. పంటమార్పిడి వలన దిగుబడులు ఆశించిన స్థాయిలో కంటే అధికంగా సాధించవచ్చునని సిబ్బంది సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యురాలు మార్లగడ్డ లక్ష్మి, సిబ్బంది డి.లక్ష్మి, వి.రాజశేఖర్, బి.లక్ష్మి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల ద్వారానే ప్రజలకు సరుకులు

బల్లికురవ, మే 23 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం జూన్ ఒకటో తేదీ నుంచి రేషన్ దుకాణాల ద్వారా సరుకులు పంపిణీ చేపడు తుందని తహసీల్దార్ రవి నాయక్ తెలిపారు. శుక్ర వారం మండలంలోని అన్ని గ్రామాల రేషన్‌డీలర్లతో తహ సీల్దార్ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా అయ న మాట్లాడుతూ ఇప్పటి వరకు రేషన్ సరుకులను వాహనాల ద్వారా అందిస్తు న్నామన్నారు. ఇక నుంచి గతంలో మాదిరిగానే రేషన్ దుకాణాలకు వెళ్లి ప్రజలు సరుకులు తెచ్చుకొనేలా ఉత్తర్వులు వచ్చాయన్నారు. డీలర్లు కూడా సక్రమంగా రేషన్ పంపిణీ చేయాలన్నారు. ఎక్కడైన అవకతవకలు జరిగితే చర్యలు తప్పవు అన్నారు. అలానే వృద్ధులు, దివ్యాంగులకు ఇంటికే రేషన్ సరుకులను డీలర్లు అందించాలన్నారు. సమావేశంలో ఆర్ఐ పోతురాజు పాల్గొన్నారు.

రోడ్డువెంబడి తుమ్మచెట్ల తొలగింపు



బల్లికురవ. మే 23 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని ముక్తేశ్వరం -రామాంజనేయపురం గ్రామాల మధ్య ప్రయాణానికి ఇబ్బందిగా మారిన రోడ్డు అంచుల్లోని తుమ్మచెట్లను గ్రామ పంచాయతీ ఆద్వర్యంలో శుక్రవారం తొలగించారు. ఈ నెల 17న ప్రమాదకంరగా ముక్తేశ్వరం -రామాంజనేయపురం గ్రామాల మధ్య రోడ్డుపై ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైన సంగతి తెలిసిందే. దీంతో గ్రామ పంచాయతీ వెంటనే ఈ రోడ్డులో రెండు వైపులా ప్రమాదకరంగా ఉన్న తుమ్మ చెట్లను ఎక్స్‌కవేటర్‌తో తొలగించే పనులు చేపట్టారు. ఈ రోడ్డులో మేజర్ కాలువపై ప్రమాదకరంగా చప్టా ఉందని వెంటనే మర్మత్తులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. రోడ్డు పక్కన ఉన్న తుమ్మ చెట్లు తొలగించడంతో కొంత ఇబ్బందులు తగ్గుతాయని వాహనదారులు పేర్కొంటున్నారు.



దానిమ్మ.. లాభాలు తెచ్చెనమ్మ

● ఎకరాకు 8 టన్నులకుపైగా దిగుబడి ● రూ.లక్షల్లో ఆదాయం ● సాగులో ఆదర్శంగా నిలుస్తున్న రైతు



తోటలో గుత్తులుగా కాసిన దానిమ్మ

దానిమ్మ. ఈ పేరు వినగానే టక్కున గుర్తొచ్చేది మహారాష్ట్రలోని షోలాపూర్. ఈ పంట ప్రధాన ఎగుమతి ప్రాంతమిది. దీనికి ఏ మాత్రం తగ్గని రీతిలో మన దగ్గర కూడా దానిమ్మ సాగువుతోంది. ఓ రైతు ఆదర్శ సాగుతో బంజరు భూముల్లోనూ సిరులు కురిపిస్తున్నారు. తక్కువ పెట్టుబడితో మంచి దిగుబడి రాబడుతున్నారు. చక్కటి యాజమాన్య పద్ధతులు పాటిస్తే అన్ని రకాల భూముల్లో సాగు చేసి ఆదాయం గడించొచ్చని నిరూపిస్తున్నారు. ఆయనే బేస్తవారపేట మండలంలోని సింగరపల్లెకు చెందిన ఎన్.సత్యనారాయణ. ఆ ప్రత్యేకతలను తెలుసుకుందాం.

బేస్తవారపేట, మే23 (ఆంధ్రజ్యోతి) : తూర్పుగోదావరి జిల్లాకు చెందిన సత్యనారాయణ వ్యవసాయంపై ఆసక్తితో దశాబ్దం క్రితం పశ్చిమ ప్రాంతాన కొంత భూమి కొనుగోలు చేశారు. ముందు జామాయిల్ కర్ర సాగు చేశారు. కొంత కాలానికి పండ్ల తోట సాగు చేయాలని భావించారు. భూసార పరీక్ష చేయించారు. దానిమ్మ పంటలకు అనుకులంగా ఉందని తేలడంతో రాళ్లను, గుట్టలను చదును చేయించారు. బళ్లారి ప్రాంతానికి చెందిన భగువ రకానికి చెందిన దానిమ్మ మొక్కలు తీసుకువచ్చి నాటారు. 2019లో 15 ఎకరాల్లో దానిమ్మ సాగు చేశారు. చలికాలంలో చల్లగానూ, ఎండకాలంలో వేడిగానూ ఉండే మెట్ట ప్రదేశాల్లో బాగా దిగుబడి వస్తుందని, ఈ పంట అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకుంటుందని తెలుసుకుని సాగు చేశారు. ఎకరాకు రూ.2 లక్షలు పెట్టుబడి అయ్యింది. ఇప్పుడు ఎకరాకు సూమారు 9 టన్నుల దిగుబడి వస్తోంది. టన్ను రూ.90 వేలు చొప్పున చెన్నయ్, బెంగళూరు మార్కెట్‌కు అమ్మి మంచి లాభాలు పొందుతున్నారు. సత్యనారాయణ గతేడాది రూ.కోటిన్నరకుపైగా ఆదాయం గడించారు.



తోటలో పండిన నాణ్యమైన దానిమ్మ కాయలు

డ్రిప్, నెట్ ఏర్పాటు

దానిమ్మ తోటలో నీటి పారుదల కోసం డ్రిప్ ఏర్పాటు చేశారు. తక్కువ నీటితో అన్ని మొక్కలకు నీరు అందుతోంది. కాపు ఉన్న చెట్లకు ఇన్‌సెట్ సైడ్‌నెట్ ఏర్పాటు చేశారు. దీనిద్వారా ఎటువంటి దోమా రాదని, దీని ద్వారా కాయలకు హాని కలుగకుండా మంచి నాణ్యతతో ఎరుపు రంగులో మెరుస్తాయి.

దానిమ్మకు బీమా

జిల్లాలో అనేకమంది రైతులు దానిమ్మ పంట సాగు చేస్తున్నారు. సరైన యాజమాన్య పద్ధతులు తెలియక కాయలు అనేక రకాల వైరస్‌లు సోకి రైతులు నష్టపోతున్నారు. ఇటువంటి రైతులకు నష్టం కలగకుండా అధికారులు తోటలకు బీమా సదుపాయం కల్పించాలి.

దానిమ్మ రైతులకు లాభాలే



ప్రభుత్వం 10 ఎకరాలకు మొక్కలు, సబ్సిడీ ఇస్తోంది. ఇన్‌సెట్ సైడ్‌నెట్ మాత్రం ఒక హెక్టారుకే ఇస్తోంది. అదే 10 ఎకరాలకు ఇన్‌సెట్ సైడ్‌నెట్ సబ్సిడీపై అందిస్తే రైతులు దానిమ్మ సాగులో మరింత ముందుకు వెళ్లవచ్చు. ఉద్యానవన అధికారులు సరైన సలహాలు ఇచ్చి ప్రోత్సహిస్తే ప్రాంతంలో అనేక మంది రైతులు ముందుకొస్తారు.

- సింగరపల్లి సత్యనారయణ

రోడ్డు ప్రమాదంపై సీఎం దిగ్భ్రాంతి

ఒంగోలు మే 23 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కొమరోలు మండలం తాటిచర్ల మోటు వద్ద లారీ కారు ఢీకొన్న ఘటనలో స్వూవర్టుపురానికి చెందిన ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సాయం అందించాలని జిల్లా అధికారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు.

● మంత్రులు డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి, గొట్టిపాటి రవికుమార్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి వేర్వేరు ప్రకటనల్లో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈఘటన తనను తీవ్రంగా కలిచి వేసిందని మంత్రి డాక్టర్ స్వామి పేర్కొన్నారు. ప్రమాద ఘటనటపై జిల్లా యంత్రాంగంతో మాట్లాడి క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రి గొట్టిపాటి ఆదేశించడంతో పాటు మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రమాదం ఏలా జరిగింది, కారణాలు ఏమిటనే దానిపై రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి.. జిల్లా రవాణా శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తక్షణం క్షతగాత్రులకు చికిత్సను అందించడంతో పాటు సహాయక చర్యలు చేపట్టాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. విద్యాశాఖ, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

లాంగ్ స్టాండింగ్ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి



ఒంగోలు విద్య, మే 23 (ఆంధ్రజ్యోతి) : 2014 లాంగ్ స్టాండింగ్ ఉపాధ్యాయులకు న్యాయం జరిగే విధంగా చూడాలని పలువురు అభ్యర్థులు కోరారు. శుక్రవారం జిల్లా విద్యాశాఖాధికారి కిరణ్‌కుమార్‌ను కలిసి ఈమేరకు వినతిపత్రం అందజేశారు. 2021, 2023 సంవత్సరాలలో జరిగిన బదిలీల్లో ఎటువంటి సీలింగ్ విధించకపోవడం వల్ల గరిష్ఠంగా ఎన్ని సంవత్సరాలు అయితే పనిచేశారో అన్ని సంవత్సరాలకు స్టేషన్ పాయింట్లు ఇచ్చారన్నారు. ఇప్పుడు కేవలం ఎనిమిది సంవత్సరాలకు సీలింగ్ పెట్టడం వల్ల నష్టపోవాల్సి వస్తోందని తెలిపారు. ఎన్ని సంవత్సరాలు పనిచేశామో అన్ని సంవత్సరాలకు స్టేషన్‌పాయింట్లు కల్పించి న్యాయం చేయాలని డీఈవోను కోరారు.

గిరిజన వర్గాల సమ్మిళిత వృద్ధిపై దృష్టి

ఒంగోలు కలెక్టరేట్, మే 23 (ఆంధ్రజ్యోతి): గిరిజన వర్గాల సమ్మిళిత వృద్ధి, అభ్యున్నతి కోసం ధర్తి అబాజం జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ ద్వారా జూన్ 15 నుంచి 30వ తేదీ వరకు సమాచార, విద్య, కమ్యూనికేషన్ కార్యకలాపాలను నిర్వహించనున్నట్లు కలెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. గిరిజన గ్రామాల్లో కీలక అంతరాలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. సురక్షితమైన గృహ నిర్మాణం, శుభ్రమైన తాగునీరు, పథకాల ద్వారా స్థిరమైన జీవనోపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు.

హెచ్ఎంల బదిలీల కోసం 141 దరఖాస్తులు

ఒంగోలు విద్య, మే 23 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ప్రధానోపాధ్యాయుల బదిలీల కోసం 141 దరఖాస్తులు వచ్చాయి. హెచ్ఎంల బదిలీల కోసం ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించింది. తప్పనిసరిగా 13 మంది హెచ్ఎంలు బదిలీలు కావాల్సి ఉండగా 128 మంది రిక్వెస్టు బదిలీల కోసం దరఖాస్తులు చేసుకున్నారు.

వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి

కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఒంగోలు కలెక్టరేట్, మే 23 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ వైద్యశాలల్లో పేదలకు మెరుగైన సేవల అందించడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ తమీమ్ అన్సారియా అన్నారు. అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. శుక్రవారం ఒంగోలులోని మాతా శిశువైద్యశాల, ప్రభుత్వ ప్రధాన వైద్యశాల(జీజీహెచ్)లను ఆమె తనిఖీ చేశారు. ఆయా వైద్యశాలలను సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, చేపడుతున్న మరమ్మతు పనులను పరిశీలించారు. తొలుత మాతాశిశువైద్యశాలను సందర్శించి అక్కడ ఓపీ రిజస్ట్రేషన్ విధానాన్ని పరిశీలించారు. జనరల్ ఓపీ వార్డును, ఎన్టీఆర్ వైద్య సేవల కౌంటర్, ఆపరేషన్ థియేటర్‌ను, పోస్ట్‌నెటల్ వార్డు, కాన్పుల వార్డు, సెర్లిలైజేషన్ రూము, యాంటినెటల్ వార్డుతోపాటు పలు విభాగాలను సందర్శించి పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో మరమ్మతు పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం జీజీహెచ్‌ని సందర్శించారు. అక్కడ ఆయుష్మాన్ భారత్ హెల్త్ రిజస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం రోగులతో మాట్లాడారు. భోజనాన్ని పరిశీలించారు. వైద్య సేవల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాతాశిశు వైద్యశాలలో ఎంఎన్‌బీయూ యూనిట్ పనులు జరుగుతున్నాయని, పది రోజుల్లో ఆ పనులు పూర్తి చేసి వినియోగంలోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కలెక్టర్ వెంట డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస నాయక్, మాతాశిశువైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటరావు, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏడుకొండలు, ఆయా వైద్యశాలల వైద్యులు ఉన్నారు.



జీజీహెచ్‌లో రోగులకు అందించే ఆహారాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ అన్సారియా

మంత్రి అనగానితో ఎమ్మెల్యేల భేటీ

మరో మంత్రి స్వామితో కలిసి పలు అంశాలపై చర్చ

సింగరాయకొండ, మే 23 (ఆంధ్రజ్యోతి) : కడపలో నిర్వహిస్తున్న టీడీపీ మహానాడు ఏర్పాట్లను పరిశీలించేందుకు వెళ్తున్న రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మార్గమధ్యలోని సింగరాయకొండ వద్ద శుక్రవారం ఆగారు. స్థానిక దేవీ సీఫుడ్స్ గెస్ట్‌హౌస్‌లో ఆయన కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్నారు. విషయం తెలుసుకున్న సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, ఎం.ఎం.కొండయ్య, టూరిజం బోర్డు చైర్మన్ నూకసాని బాలాజీ, దర్శి, ఎర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జిలు గొట్టిపాటి లక్ష్మి, గూడూరి ఎరిక్షన్‌బాబు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్‌లు సత్యప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇద్దరు మంత్రులతో పలు విషయాలపై చర్చించారు. అనంతరం అనగాని అక్కడి నుంచి కడపకు బయల్దేరి వెళ్లారు. కాసేపటికి జిల్లా మహానాడుకు హాజరయ్యేందుకు వెళ్తూ ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కూడా గెస్ట్‌హౌస్‌కు వచ్చారు. మంత్రి స్వామి, ఎమ్మెల్యేలు ఉగ్ర, కొండయ్య, టూరిజం బోర్డు చైర్మన్ బాలాజీ స్వాగతం పలికారు. ఆయనతో పలు విషయాలపై మంత్రి స్వామి, ఎమ్మెల్యేలు చర్చించారు.



మంత్రి అనగానికి స్వాగతం పలుకుతున్న మంత్రి స్వామి, ఎమ్మెల్యేలు అశోక్‌రెడ్డి, జనార్దన్, ముత్తుముల

ఐబీ హెడ్‌కానిస్టేబుల్ దుర్మరణం

- అదుపుతప్పి చెట్టును ఢీకొన్న కారు
- డ్రైవర్ గుప్తకు స్వల్ప గాయాలు
- పెదనందిపాడు - పర్చూరు రోడ్డులో ఘటన
- కుటుంబ సభ్యులను పరామర్శించిన ఐజీ రామకృష్ణ
- పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు

చీరాల, మే 23 (ఆంధ్రజ్యోతి) : చెట్టును కారు ఢీకొని ఇంటిలిజెన్స్ బ్యూరో హెడ్‌కానిస్టేబుల్ మృతిచెందగా, మరొకరు గాయాలపాలయ్యాయి. ఈ ఘటన గురువారం అర్ధరాత్రి పెద్దనందిపాడు- పర్చూరు మధ్య చోటుచేసుకొంది. పేరాల గొల్లపాలేనికి చెందిన కీర్తి వెంకటరాజు (50) బాపట్ల జిల్లా ఇంటిలిజెన్స్ కార్యాలయంలో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. చీరాలలో ఐస్‌క్రీం డిస్ట్రిబ్యూటర్‌గా పనిచేస్తున్న గుప్తతో కలిసి రాష్ట్ర సచివాలయం వద్దకు గురువారం వెళ్లారు. పని ముగిసిన తర్వాత రాత్రి కారులో తిరిగి చీరాలకు వస్తున్నారు. ఈ క్రమంలో అర్ధరాత్రి సమయంలో వీరి కారు చెట్టును ఢీకొట్టింది. దీంతో కారులోని వెంకటరాజు అక్కడిక్కడే మృతిచెందాడు. గుప్తా కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. ఆయన వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. వెంకటరాజుకు భార్య నన్నూరమ్మ, బీటెక్ పూర్తి చేసిన సింహాయాదవ్, బీటెక్ ఆఖరి సంవత్సరం చదువుతున్న కుమార్తె సారిక ఉన్నారు. 1993లో పోలీసుశాఖలో ఉద్యోగం పొందిన తరువాత చీరాల, ఇంకొల్లు, పర్చూరు, బాపట్ల ప్రాంతాల్లో వెంకటరాజు పనిచేశారు. తోటివారితో స్నేహపూర్వకంగా ఉండేవారు.



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఇంటెలిజెన్స్ ఐజీ రామకృష్ణ



వెంకటరాజు (ఫైల్)

కుటుంబ సభ్యులకు ఐజీ పరామర్శ

పేరాలలోని వెంకటరాజు ఇంటికి ఇంటెలిజెన్స్ ఐజీ పీహెచ్‌డీ రామకృష్ణ చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతిపై ఆరా తీసి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా సహాయం ఉంటుందని వివరించారు. అనంతరం పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

మద్యం విక్రయాలు క్రమబద్ధీకరణ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్ ● సమయపాలనపై చర్యలు ● ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ వెల్లడి

ఒంగోలు క్రైం, మే23(ఆంధ్రజ్యోతి): విచ్చలవిడిగా మద్యం విక్రయాలపై ఎక్సైజ్ అధికారులు చర్యలు చేపట్టారు. ఈనెల 18న ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన 'ఎక్సైజ్‌లో కోల్డ్‌వార్' అనే కథనంపై ఎక్సైజ్ కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేయడంతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తం అయింది. గత మూడు రోజుల నుంచి మద్యం దుకాణాలు, బార్లులో మద్యం విక్రయాలకు సమయపాలన పాటించేలా చర్యలు తీసుకున్నారు. కమిషనర్ ఆదేశాల మేరకు నిత్యం ఎక్సైజ్ అధికారులు గస్తీ నిర్వహించి సమయపాలన పాటించేలా ఆదేశాల ఇచ్చామని ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. విచ్చలవిడిగా విక్రయాలు జరుగుతుంటే జిల్లా కంట్రోల్ రూం నంబరు 9441744760, టోల్‌ఫ్రీ నంబరు 14405కు సమాచారం ఇవ్వాలని కోరారు. కమిషనర్ ఆదేశాల మేరకు గత మూడు రోజుల నుంచి సిబ్బంది గస్తీ తిరుగుతున్నారని జిల్లా ఎక్సైజ్ అధికారి ఎస్‌కే.ఖాజామోహిద్దీన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో 188 మద్యం దుకాణాలు, 23 బార్లులో నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరగకుండా చర్యలు చేపట్టామని, ఎవరైనా అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



పోటీలకు ఎంపికైన వంశీకృష్ణతో కోచ్

జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు చీమకుర్తి యువకుడు

చీమకుర్తి, మే 23 (ఆంధ్రజ్యోతి) : జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు చీమకుర్తి పట్టణానికి చెందిన కె.వంశీకృష్ణ ఎంపికైనట్లు కోచ్ ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈనెల 27వ తేదీ నుంచి హర్యానాలో జరగనున్న జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలలో వంశీకృష్ణ పాల్గొంటాడని తెలిపారు.

పెళ్లి పేరుతో సహజీవనం

- మోసం చేసిన యువకుడిపై యువతి ఫిర్యాదు
- కేసు నమోదు చేసిన పోలీసులు

ఒంగోలు క్రైం, మే 23(ఆంధ్రజ్యోతి): పెళ్ళి చేసుకుంటానని నమ్మించి సహజీవనం చేసి మోసం చేసిన యువకుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఒంగోలు నగరంలోని ఓ ప్రైవేటు ఎలక్ట్రానిక్ షోరుంలో ప్రమోటర్‌గా పనిచేస్తున్న యువతి భర్తకు దూరంగా జీవిస్తుంది. ప్రస్తుతం రాజీవ్‌కాలనీ రెండో లైన్‌లో నివాసం ఉంటుండగా ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉండే పులి శ్రీనివాసులు పరిచయం అయ్యాడు. వారు మూడేళ్ళగా సహజీవనం చేస్తున్నారు. ఈక్రమంలో రెండుసార్లు ఆమె గర్భం దాల్చడంతో శ్రీనివాసులు మాయమాటలు చెప్పి తీసి వేయించాడు. అయితే పెళ్ళి చేసుకోవాలని ఒత్తిడి చేయడంతో అప్పటి నుంచి ముఖం చాటు వేసి తిరుగుతున్నాడు. అదే క్రమంలో ఈనెల 18న పులి శ్రీనివాసులు ఇంటికి సదరు యువతి వెళ్ళి తనను పెళ్ళి చేసుకుంటాని చెప్పి ఎందుకు కనిపించకుండా తిరుగుతున్నావంటూ ప్రశ్నించింది. దీంతో శ్రీనివాసులు, ఆయన తల్లిదండ్రులు కలిసి కులం పేరుతో ఆమెను దూషించి దాడి చేశారు. అనంతరం బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. అంతేగాకుండా తన వద్ద సుమారు రూ.5లక్షల నగదు కూడా తీసుకున్నాడని ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు తాలుకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

11న మార్కాపురం మున్సిపల్ సమావేశం

మార్కాపురం, మే 23 (ఆంధ్రజ్యోతి) : మున్సిపల్ చైర్మన్‌పై టీడీపీ సభ్యులు ఇచ్చిన అవిశ్వాస తీర్మానంపై ప్రత్యేక సమావేశం జూన్ 11న జరగనుంది. ఈ మేరకు కలెక్టర్ అన్సారియా శుక్రవారం నోటీసు జారీ చేశారు. వైసీపీకి చెందిన చైర్మన్ మురళీకృష్ణపై ఎమ్మెల్యే నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల టీడీపీ కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానానికి సిద్ధమని కలెక్టర్‌కు నోటీసు ఇచ్చిన విషయం తెలిసిందే.

పడకేసిన బాల ఆధార్..!

● అంగన్‌వాడీ కేంద్రాల్లో 50 శాతమే పూర్తి
● శాఖల మధ్య సమన్వయలోపం

సంతనూతలపాడు, మే 23(ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రతి చిన్నారికి ఆధార్ ఉండాల్సిందేనన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్ధేశాన్ని అధికార యంత్రాంగం నీరు కారుస్తోంది. బాలఆధార్‌పై ఆశించిన మేర శ్రద్ధ చూపడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. గత ఏడు నెలలుగా ఈప్రకియ కొనసాగుతోంది. గతేడాది నవంబరు నుంచి ఇప్పటివరకు నియోజకవర్గంలో 50 శాతం పిల్లలకే ఆధార్ నమోదు పూర్తి చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల ఆవరణల్లోనే ఆధార్‌ను జారీ చేయాలన్న ప్రభుత్వ మార్గదర్శకాలను అమలు చేయడం లేదు సరికదా.. గ్రామ, వార్డు సచివాలయాల్లోను చిత్తశుద్ధి కొరవడింది. ఇక్కడ సిబ్బంది ఆధార్ జారీపై నిర్లక్ష్యం వహిస్తున్నారన్న ఆరోపణలు వినపడుతున్నాయి. ఐసీడీఎస్, రెవెన్యూ, ఎంపీడీవో, మున్సిపాలిటీ శాఖల మధ్యన సమన్వయం లోపంతోనే కొంత సమస్యలు ఏర్పడుతున్నాయనే ఆరోపణలు వినపడుతున్నాయి. ప్రత్యేక శిబిరాలు నిర్వహించిన తూతూ మంత్రంగా నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారు. మరోవైపు తగిన సంఖ్యలో ఆధార్ కిట్లు లేవు.

జనన ధృవీకరణపై సందిగ్ధం..

అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదైన ఆరు సంవత్సరాలలోపు వారికి జనన ధృవీకరణ తప్పనిసరి. అది లేకుండానే అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల పేర్లను నమోదు చేసుకున్నారు. నూతనంగా బాల ఆధార్ జారీ కోసం జనన ధృవీకరణ దాఖలు చేయడంలేదు. నియోజకవర్గంలో పలువురు చిన్నారులకు ధృవీకరణ పత్రాలు లేవని సమాచారం. తల్లిదండ్రుల వద్ద, మున్సిపల్, ఆసుపత్రుల్లో లేనట్లు తెలుస్తోంది. క్షేత్రస్థాయిలో సమస్యలు ఎదురవుతున్నా పరిష్కారం దిశగా చర్యలు శూన్యం.

మద్దిపాడు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో..

మద్దిపాడు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఆధార్‌లేని పిల్లలు 1,658 మంది ఉండగా 810మంది చిన్నారులవి పూర్తి చేశారు. ఆధార్ చేయాల్సిన చిన్నారులు 305 మంది ఉండగా, వలస వెళ్లిన వారు 109మంది, రెండు సార్లు నమోదైన చిన్నారులు 20 మంది ఉన్నారు. ఏదేమైనా బాల ఆధార్‌పై ఐసీడీఎస్, రెవెన్యూ, మున్సిపాలిటీ శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే ప్రభుత్వాల ఉద్దేశం నేరవేరేటట్లు కనబడుతోంది. సంబంధిత అధికార యంత్రాంగం ఆ దిశగా పనిచేసి బాల ఆధార్‌ను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వీలైనంత త్వరగా పూర్తి చేస్తాం

నియోజకవర్గంలో బాల ఆధార్ నమోదు వీలైనంత త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటాం. సచివాలయాల్లో సర్వర్లు మొరాయిస్తుంటడంతో నమోదు ఆలస్యమవుతోంది. పోస్టాఫీసు, సీఎస్‌సీ సెంటర్లలో త్వరగా బాల ఆధార్ నమోదు అవుతోంది. గ్రామాల్లో చిన్నారుల తల్లిదండ్రులు కొంతమంది ఎందుకు మమ్మల్ని ఒత్తిడి చేస్తారు.. అవసరమైతే మేమే చేయించకుంటామని చెబుతున్నారు. కానీ వారికి బాల ఆధార్ నమోదు చేయించుకోవాలని, దానివల్ల కలిగే ప్రయోజనాలను అంగన్‌వాడీ సిబ్బంది ద్వారా కౌన్సెలింగ్ ఇప్పిస్తున్నాం. బాల ఆధార్‌ను వేగంతం చేస్తాం.

-ఇవాంజిలిన్, సీడీపీవో





బాల ఆధార్ నమూనా

రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

సింగరాయకొండ, మే 23 (ఆంధ్రజ్యోతి) : రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన స్థానిక దేవీ సీఫుడ్స్ కంపెనీ సమీపంలోని ట్రాక్‌పై శుక్రవారం చోటుచేసుకుంది. మృతుడికి సుమారు 45-50 ఏళ్ల ఉంటాయని జీఆర్పీ పోలీసులు భావిస్తున్నారు. ఒంటిపై ముదురు ఎరుపురంగు (మెరూన్) చొక్కా ధరించి ఉన్నాడు. అతనిని గుర్తించడానికి ఎటువంటి ఆధారాలూ పోలీసులకు లభించలేదు. మృతుడి వివరాలు తెలిసిన వారు సమాచారం ఇవ్వాలని జీఆర్పీ ఎస్సై కె.మధుసూదన్‌రావు కోరారు.

నేడు కలెక్టర్‌ను కలవనున్న వీఆర్వోల సంఘం

ఒంగోలు కలెక్టరేట్, మే 23 (ఆంధ్రజ్యోతి): గ్రామ రెవెన్యూ అధికారుల సమస్యలపై శనివారం ఒంగోలులో కలెక్టర్ తమీమ్ అన్సారియా, అమరావతి జేఏసీ అధ్యక్షుడు పి.మధుసూదనరావును కలవనున్నట్లు వీఆర్వోల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రంగయ్య, ఆదిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది సర్దుబాటు విధివిధానాలతో పాటు పలు అంశాలపై చర్చిస్తామన్నారు. జిల్లాలోని వీఆర్వోలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

కేంద్ర మంత్రులను కలిసిన మాగుంట



రాజ్‌నాథ్‌సింగ్‌ను సత్కరిస్తున్న సీఎం చంద్రబాబు, పక్కన ఎంపీ మాగుంట

ఒంగోలు కలెక్టరేట్, మే 23 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌లతో కలిసి ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి శుక్రవారం డిల్లీలో కేంద్రమంత్రులను కలిశారు. కేంద్రజలశక్తి మంత్రి సీఆర్.పాటిల్, రక్షణశాఖమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషిలను కలిశారు. సీఎం చంద్రబాబు రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను కేంద్రమంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం మంత్రులను ఘనంగా సన్మానించారు.

మంచినీటి సమస్యను పరిష్కరించాలి

ఒంగోలు కలెక్టరేట్, మే 23 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు నగరంలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా ప్రక్రియ లోపాలను సరిచేసి మూడు రోజులకు ఒకసారి తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సీపీఎం నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నగరంలో సుమారు 50 కాలనీల్లో తాగునీటి సరఫరా లేనందున ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. కాలనీల్లో ప్రజలు గుక్కెడు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని, అందువల్ల నీటి సమస్యను పరిష్కరించేలా నగర పాలక సంస్థ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియాది కీలక పాత్ర

● మంత్రి డాక్టర్ స్వామి

ఒంగోలు కలెక్టరేట్, మే 23 (ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియాది కీలక పాత్ర అని మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ. స్వామి అన్నారు. ఒంగోలులోని ఎంఎస్ ఫంక్షన్‌హాలులో శుక్రవారం జరిగిన వర్కింగ్ జర్నలిస్ట్‌ఫెడరేషన్ జిల్లా మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుల అశోక్‌రెడ్డి, ఎంఎంకొండయ్య, దర్శి ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి, వైపాలెం ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు, మేయర్ గంగాడ సుజాత, టీడీపీ జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ, లైవ్‌స్టాక్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ రియాజ్, కంది రవిశంకర్, ఫెడరేషన్ నాయకులు పాల్గొన్నారు.

కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ జవహర్, కమిషనర్ రామకృష్ణయ్య

చీమకుర్తి, మే23 (ఆంధ్రజ్యోతి): చీమకుర్తిలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. విరాట్ స్టూడియో ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరాన్ని డాక్టర్ బి.జవహర్, కమిషనర్ వై.రామకృష్ణయ్య ప్రారంభించారు. నిర్వాహకులను అభినందించారు. ప్రముఖ నేత్రవైద్యనిపుణులు ఆదిమూలం రాఘవాచార్యులు,వి జయసుధాకర్‌లు శిబిరానికి హాజరైన వారికి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకుడు గోనుగుంట సుబ్బారావు, గుండా శ్రీనివాసరావు, పుత్తూరి ఆంజనేయులు, ఆలపాటి పూర్ణచంద్రరావు, రామకృష్ణ, నాగేశ్వరరావు, కార్తికేయ, అనిల్, అఖిల్, నవీన్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

'కార్యకర్తలకు అండగా ఉండటం పాపమా..'

ఒంగోలు కలెక్టరేట్, మే 23 (ఆంధ్రజ్యోతి): జనసేన పార్టీ నాయకుడు, మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి కార్యకర్తలకు అండగా ఉండటమే పాపమా అని ఆ పార్టీ ప్రచార కార్యదర్శి జడా బాలనాగేంద్ర అన్నారు. స్థానిక లాయర్ పేటలోని బాలినేని నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మహానాడులో బాలినేనిపై చేసిన విమర్శలను ఖండించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు, కార్పొరేటర్లు రమేష్, జడా వెంకటేష్, కృష్ణలత, ఈదర సురేష్‌బాబు, బోయిన సురేష్, శ్రావణి కిషోర్, తన్నీరు నాగేశ్వరరావు, పోగుల మురళీ, ఎండేటి రంగారావు, ప్రభాకరరావు పాల్గొన్నారు.

వాహనం ఢీకొని వృద్ధురాలికి గాయాలు

మద్దిపాడు, మే 23(ఆంధ్రజ్యోతి): వెల్లంపల్లి జాతీయ రహదారిపై శుక్రవారం సాయంత్రం వాహనం ఢీకొని వృద్ధురాలికి గాయాలయ్యాయి. వడ్లమూడి సరోజనమ్మ మేదరమెట్ల నుంచి వస్తూ వెల్లంపల్లి గ్రామంలోకి వెళ్లటానికి జాతీయ రహదారి దాటుతుండగా ఒంగోలు నుంచి గుంటూరు వెళ్లే వాహనం ఢీకొట్టింది. దీంతో ఆమె తలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని 108 వాహనంలో ఒంగోలు కిమ్స్ వైద్యశాలకు తరలించారు. ఇందుకు సంబంధించిన వివరాలను సేకరించారు.

పరిశుభ్రతలో భాగస్వాములు కావాలి

మద్దిపాడు, మే 23(ఆంధ్రజ్యోతి): పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సీతారామపురం సర్పంచ్ మండవ శివానందరావు కోరారు. శుక్రవారం గ్రామ కార్యదర్శి సురేష్ ఆధ్వర్యంలో చేపట్టిన పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు పీహెచ్‌సీ వైద్యాధికారి టి.ఆనంద్‌మోహన్ అన్నారు. మండలంలోని అన్నంగి, పెద్దకొత్తపల్లి గ్రామాల్లో శుక్రవారం ఫాగింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమకాటు ద్వారా ప్రాణాంతక జ్వరాలు ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆగి సాగిన పొగాకు వేలం



వేలంలో పాల్గొన్న రైతులు, వ్యాపారులు

మద్దిపాడు, మే 23(ఆంధ్రజ్యోతి): వెల్లంపల్లి పొగాకు వేలం కేంద్రంలో గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆగ్రహం వ్యక్తం చేయటంతో శుక్రవారం వేలం నిలిపివేశారు. వ్యాపారులతో చర్చలు నిర్వహించి వేలాన్ని మళ్లీ కొనసాగించారు. వ్యాపారులు సిండికేట్ అయ్యి నోబిడ్లు, సీఆర్ అంటూ బేళ్ల కొనుగోలు చేయకుండా వెనక్కి పంపిస్తే వాటి రవాణా ఖర్చులు పెరుగుతున్నాయని రైతులు మండిపడ్డారు. అధికారులు పట్టించుకోవటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రపాడు క్లస్టర్ రైతులు 631 బేళ్ల తీసుకురాగా ఎక్కువశాతం నోబిడ్, సీఆర్ అవడంతో వేలం ఆపివేసి రైతు సంఘ నాయకులు వేలం కేంద్ర కార్యనిర్వహణాధికారి రామకృష్ణతో వ్యాపారులు, రైతులు చర్చించారు. అనంతరం వేలం కొనసాగింది. కాగా గరిష్ఠ ధర రూ.280, కనిష్ఠ ధర రూ.230 పలికింది.

ఎమ్మెల్యే బీఎన్‌కు సమస్యల వినతి



వినతులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

సంతనూతలపాడు, మే 23(ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రజలు తమ సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌ను కలిసి పలువురు అర్జీలు అందజేయగా వాటిని స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆయా సమస్యలపై అధికారులతో మాట్లాడి త్వరలో పరిష్కారం చూపుతానని అర్జీదారులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాలుగు మండలాల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు పారదర్శకంగా చేపట్టాలి

మద్దిపాడు, మే 23(ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకం సిబ్బంది విధులు పట్ల అప్రమత్తంగా ఉండి పారదర్శకంగా పనులు నిర్వహించాలని ఏపీవో ధనుంజయ్‌వర్మ కోరారు. శుక్రవారం మద్దిపాడులోని ఉపాధి హామీ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ విధుల్లో చేరిన ఉద్యోగులు ఉపాధి హామీ పనుల్లో కొలతలు ప్రకారం కూలి చెల్లించాలన్నారు. అవకతవకలు లేకుండా చూడాల్సిన బాధ్యత ఫీల్డ్ అసిస్టెంట్లదేనని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసన



స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

జరుగుమల్లి, మే 23 (ఆంధ్రజ్యోతి) : కొండపి నియోజకవర్గంలో గతంలో బుద్ధుడు, అంబేడ్కర్ జయంతుల సందర్భంగా నిర్వహించిన ఊరేగింపులను అడ్డుకున్న వారిపై కేసులు నమోదు చేయాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం జరుగుమల్లి పోలీస్ స్టేషన్ ఎదుట వారు నిరసనకు దిగారు. వెంటనే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు నీలం నాగేంద్రరావు, అంబటి కొండలరావు, కేవీపీఎస్ జిల్లా నాయకుడు రఘురాం, మోజెస్, కె.రవి, కంకణాల ఆంజనేయులు, మద్దిరాల జగదీష్ పాల్గొన్నారు.

రీసర్వేలో అవకతవకలకు తావివ్వొద్దు

● జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ



రీసర్వే ప్రక్రియను పరిశీలిస్తున్న జేసీ గోపాలకృష్ణ

పామూరు, మే 23 (ఆంధ్రజ్యోతి): రీసర్వేలో ఎలాంటి వివాదాలకు అవకాశం లేకుండా పకడ్బందీగా చేయాలని జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ సూచించారు. శుక్రవారం పామూరు మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు. ముందుగా నుచ్చుపొద గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది హాజరు రికార్డులను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ సేవలను అందించాలన్నారు. రైస్ కార్డులో సభ్యుల నమోదు ప్రక్రియకు చివరితేది అంటూ ఏమిలేదన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులొస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పామూరు పట్టణంలోని విరువూరు రోడ్డులో పర్యటించారు. 1995లో విరువూరు రోడ్డు నిర్మాణంలో 40 సెంట్ల వ్యవసాయ భూమి కోల్పోయామని, నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని కోరుతూ షేక్ హజీగౌస్ అనే వ్యక్తి హైకోర్టును ఆశ్రయించాడు. కోర్టు ఆదేశాల మేరకు జేసీ పర్యటించి రికార్డులను పరిశీలించి బాధితుడితో మాట్లాడారు. ప్రస్తుతం మార్కెట్ విలువ ప్రకారం నెల రోజుల్లో నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని జేసీ హామీ ఇచ్చారు. తదనంతరం బుక్కాపురం గ్రామ పంచాయతిలో జరుగుతున్న భూముల రీసర్వేను పరిశీలించి తగు సూచనలు చేశారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ బీవీ.రమణారావు, మండల సర్వేయర్ స్వప్న, వీఆర్వోలు సరస్వతి, కేసీ వెంకటస్వామి, మండ్ల శ్రీను, విలేజ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

పలు రైళ్లకు అదనపు బోగీలు ఏర్పాటు

మార్కాపురం, మే 23 (ఆంధ్రజ్యోతి) : గుంటూరు నుంచి మార్కాపురం మీదుగా వెళ్లే పలు రైళ్లకు రైల్వేశాఖ అదనపు బోగీలు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేస్తున్నట్లు డీఆర్‌యూసీసీ సభ్యులు ఆర్.కె.జె.నరసింహం తెలిపారు. ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో ఆయా రైళ్లకు అదనపు బోగీలు రైల్వే అధికారులు కేటాయించారని పేర్కొన్నారు. ఈ నెల 29 నుంచి నరసాపురం నుంచి హుబ్లీ వెళ్లే 17225/17226 నెంబర్ల అమరావతి ఎక్స్‌ప్రెస్‌కు 2 ఏసీ టూ టైర్, ఒక స్లీపర్ బోగీలు, ఈ నెల 23 నుంచి యశ్వంత్‌పూర్ నుంచి మచిలీపట్నం మధ్య నడిచే 17211/17212 నెంబర్లుగల కొండవీడు ఎక్స్‌ప్రెస్ రైలుకు ఒక అదనపు ఏసీ త్రీ టైర్ బోగీ, ఈ నెల 27 నుంచి గుంటూరు నుంచి తిరుపతి మధ్య నడిచే 17261/17262 నెంబర్లుగల ఎక్స్‌ప్రెస్ రైలుకు ఒక్కొక్కటి చొప్పున స్లీపర్, జనరల్ బోగీలు, ఈ నెల 25 నుంచి గుంటూరు నుంచి ఔరంగాబాద్ మధ్య నడిచే 17253/17254 నెంబర్లుగల ఎక్స్‌ప్రెస్ రైలుకు ఒక స్లీపర్ బోగీని కేటాయించినట్లు ఆయన తెలిపారు.

గ్రామీణ రోడ్లకు మహర్దశ

● రూ.3కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం
● మరో రూ.9 కోట్లు మంజూరు

పొన్నలూరు, మే 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలో గ్రామీణ రోడ్ల రూపురేఖలు మారుతున్నాయి. ఐదేళ్లుగా మురికికూపాలుగా మారి నడిచేందుకు కూడా వీలు లేకుండా ఉన్న అంతర్గత రహదారులకు ప్రస్తుత ప్రభుత్వంలో మహర్దశ పట్టింది. మండలంలోని అన్ని గ్రామాల్లో ఇప్పటికే దాదాపు రూ.3కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయ్యింది. మాలెపాడు, పొన్నలూరు, విప్పగుంట, చౌటపాలెం, చెరుకూరు, నాగిరెడ్డిపాలెం, రావులకొల్లు, బోగనంపాడు, బాలిరెడ్డిపాలెం, వెంకుపాలెం గ్రామాల ప్రజలకు రహదారి కష్టాలు తీరాయి. మరో రూ.9 కోట్లతో సీసీరోడ్లు, సైడు డ్రైన్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. గడచిన వైసీపీ పాలనలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోపుగానే మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యల సమష్టి కృషితో మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు ఊపందుకున్నాయి. దీంతో గ్రామాల్లోని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

గతంలో నిధులు మంజూరైనా జరగని పనులు

మండలంలోని పలు గ్రామాల్లో అంతర్గత రోడ్ల అభివృద్ధికి గతంలో టీడీపీ ప్రభుత్వం దాదాపు రూ.14 కోట్లు మంజూరు చేసింది. తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ నిధులను రద్దు చేసింది. దీంతో రోడ్ల పరిస్థితి దయనీయంగా మారింది. ప్రస్తుత ప్రభుత్వం అంతర్గత, లింక్ రోడ్లకు నిధుల మంజూరుతోపాటు వేగంగా పనులు చేస్తుండటంతో రోడ్లన్నీ అభివృద్ధి అవుతాయన్న ఆశాభావంతో ప్రజలు ఉన్నారు.



నాగిరెడ్డిపాలెం నుంచి ఎస్టీ కాలనీ వరకు రూ.20 లక్షలతో నిర్మించిన సీసీరోడ్డు

కొప్పోలులో 28 నుంచి నాటిక పోటీలు

● బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే దామచర్ల



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జనార్దన్, లైవ్‌స్టాక్ కార్పొరేషన్ చైర్మన్ రియాజ్

ఒంగోలు కల్చరల్, మే 23(ఆంధ్రజ్యోతి): కొప్పోలులో ఈ నెల 28వ తేదీ నుంచి కొప్పోలు కల్చరల్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాటిక పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు కాట్రగడ్డ రఘుపతి తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని ఒంగోలులో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రఘుపతి మాట్లాడుతూ కొప్పోలు కళాపరిషత్ 7వ వార్షికోత్సవం, నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా ఈనెల 28 నుంచి వచ్చే 1వ తేదీ వరకు ప్రతిరోజు రాత్రి 8 నుంచి 12 గంటల వరకు నాటిక పోటీలు నిర్వహించటానికి ఏర్పాట్లు చేశామన్నారు. ఈ పోటీలను వీక్షించటానికి వచ్చే మహిళలకు చీరలు బహుమతిగా ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రముఖ రంగస్థల నటి సురభి ప్రభావతిని సన్మానించనున్నట్లు చెప్పారు. అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పారా రమేష్ మాట్లాడుతూ పోటీలలో పాల్గొనటానికి వచ్చే కళాకారులకు అన్ని వసతి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో లైవ్‌స్టాక్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ రియాజ్, అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ సాదినేని సురేష్ బాబు, ప్రధానకార్యదర్శి ఈదర బలరామయ్య, కోశాధికారి తాటిపర్తి పుల్లారెడ్డి, కార్యదర్శి దాసరి జయరావు, ఉన్నం నరసింహారావు, దివి రమేష్, గద్దల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

సీహెచ్‌వోల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలి

● కొనసాగుతున్న నిరసన



యోగాసనాలతో నిరసన తెలుపుతున్న సీహెచ్‌వోలు

ఒంగోలు కలెక్టరేట్. మే 23 (ఆంధ్రజ్యోతి): ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక కలెక్టరేట్ ఎదుట చేపట్టిన దీక్షలు శుక్రవారానికి 25వరోజుకు చేరాయి. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించి చర్చిసెంటర్‌లో యోగాసనాలతో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల న్యాయమైన సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ముఖ హాజరును రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. వేతనాలు పెంచడంతో పాటు 23శాతం ఇంక్రిమెంట్‌మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మందగిరి రాజేష్, జిల్లా కార్యదర్శి గంటా ప్రసన్న, జిల్లా ఉపాధ్యక్షురాలు జీవనజ్యోతి, రమేష్, కామేష్, దీప్తి, లక్ష్మీకాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

అహల్యాబాయి విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

● కలెక్టర్‌కు బీజేపీ నాయకుల విజ్ఞప్తి



కలెక్టర్ అన్సారియాకు బొకే అందజేస్తున్న నాయకురాలు

ఒంగోలు కలెక్టరేట్, మే 23 (ఆంధ్రజ్యోతి): రాజమాత అహల్యాబాయిహోల్కర్ విగ్రహాన్ని ఒంగోలులో ఏర్పాటు చేసేందుకు స్థలం కేటాయించాలని అమ్మా ఫౌండేషన్, మహిళా మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి బి.విజయరావు కోరారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ తమీమ్ అన్సారియాను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ మహిళా మూర్తులకు స్ఫూర్తిదాయకమైన నాయకురాలు రాజమాత అహల్యాబాయిహోల్కర్ అని, ఆమె చేసిన సేవలను భావితరాలకు తెలిసే విధంగా విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మీడియా కన్వీనర్ ధనిశెట్టి రాము, జిల్లా కార్యదర్శి తీగల సత్యవతి, దేవరపల్లి శ్రీలక్ష్మి, బీజేపీ ధార్మికసెల్ కన్వీనర్ సీతారామయ్య, విశ్వహిందూ పరిషత్ ప్రముఖులు సోమా సుబ్బారావు, ఈమని బలరాం తదితరులు పాల్గొన్నారు.

కొప్పోలు రోడ్డులో ప్రమాదకరంగా గుంత

● ఇబ్బందిపడుతున్న వాహనదారులు
● పట్టించుకోని అధికారులు



రోడ్డు మధ్యలో ఏర్పడిన భారీ గుంత

ఒంగోలు(రూరల్), మే23(ఆంధ్రజ్యోతి): ఒంగోలు నగరం కొప్పోలురోడ్డులోని ఇందిరకాలనీ సమీపం వద్ద భారీ గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ మార్గంలో కొత్తగా ప్రయాణించే వారు గుంతలు ఉన్న విషయం తెలియక వాహనాలు ఎగిరి పడుతున్నాయి. ఒక్కోసారి సడన్‌గా బ్రేక్ వేయటంతో వాహనదారులు కింద పడి గాయపడుతున్నారు. ఇక కార్లు అయితే ముందు భాగం తగిలి దెబ్బతింటున్నాయి. ఇటీవల కాలంలో తాగునీటి పైపులైన్ కోసం గుంత తీశారు. అనంతరం పూడ్చి వేశారు. అయితే ఆ ప్రాంతం వరకు కుంగిపోయింది. మరలా తూతూమంత్రంగా మరమ్మతులు చేయడంతో సమస్యల పునరావృతం అయ్యింది. కాలువ తవ్విన భాగం అంతా కుంగి ఇబ్బందిగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

పలు రైళ్లకు అదనపు బోగీలు ఏర్పాటు

మార్కాపురం, మే 23 (ఆంధ్రజ్యోతి) : గుంటూరు నుంచి మార్కాపురం మీదుగా వెళ్లే పలు రైళ్లకు రైల్వేశాఖ అదనపు బోగీలు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేస్తున్నట్లు డీఆర్‌యూసీసీ సభ్యులు ఆర్‌కె.కె.జె.నరసింహం తెలిపారు. ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో ఆయా రైళ్లకు అదనపు బోగీలు రైల్వే అధికారులు కేటాయించారన్నారు. ఈ నెల 29 నుంచి నరసాపురం నుంచి హుబ్లీ వెళ్లే 17225/17226 నెంబర్ల అమరావతి ఎక్స్‌ప్రెస్‌కు 2 ఏసీ టూ టైర్, ఒక స్లీపర్ బోగీలు, ఈ నెల 23 నుంచి యశ్వంత్‌పూర్ నుంచి మచిలీపట్నం మధ్య నడిచే 17211/17212 నెంబర్లు గల కొండవీడు ఎక్స్‌ప్రెస్ రైలుకు ఒక అదనపు ఏసీ త్రీ టైర్ బోగీ, ఈ నెల 27 నుంచి గుంటూరు నుంచి తిరుపతి మధ్య నడిచే 17261/17262 నెంబర్లుగల ఎక్స్‌ప్రెస్ రైలుకు ఒక్కొక్కటి చొప్పున స్లీపర్, జనరల్ బోగీలు, ఈ నెల 25 నుంచి గుంటూరు నుంచి ఔరంగాబాద్ మధ్య నడిచే 17253/17254 నెంబర్లుగల ఎక్స్‌ప్రెస్ రైలుకు ఒక స్లీపర్ బోగీనీ కేటాయించినట్లు ఆయన తెలిపారు.

వేసవి శిక్షణ శిబిరం

గిద్దలూరు, మే 23 (ఆంధ్రజ్యోతి) : స్థానిక శాఖా గ్రంథాలయం ఆవరణలో వేసవి శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీషుపై శిక్షణ ఇచ్చారు. డ్రాయింగ్ నేర్పించారు. నీతికథలు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు ప్రసన్నకుమారి, రిటైర్డ్ హెచ్‌ఎం రామిరెడ్డి పాల్గొన్నారు.

తరలి రావాలి

గిద్దలూరు, మే 23 (ఆంధ్రజ్యోతి): సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్‌ను, అమరావతి జేఏసీ అధ్యక్షులను ఈనెల 24వ తేదీన కలిసి వినతిపత్రాలు సమర్పించాల్సిన ఉన్నందున జిల్లాలోని రెవెన్యూ అధికారుల, గ్రామసర్వేయర్ల సంఘాల ప్రతినిధులందరూ హాజరుకావాలని గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు వై.పి.రంగయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 24వ తేదీ ఉదయం 10గంటలకు ఒంగోలులోని గ్రామ రెవెన్యూ అధికారుల సంఘ కార్యాలయం వద్దకు రావాలని, గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది సర్దుబాటు, మిగులు సిబ్బంది సర్దుబాటు, ఇతర సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్, జేఏసీ అధ్యక్షులును కలవాల్సి ఉందని పేర్కొన్నారు.

వినాయకస్వామి గుడికి భూమి పూజ

పెద్ద దోర్నాల, మే 23(ఆంధ్రజ్యోతి):మండలంలోని మోట్ల మల్లికార్జునపురంలో వినాయకస్వామి దేవాలయం, కాశీ నాయన అన్నదాన సత్రం భవన నిర్మాణాలకు శ్రీశైలం రెడ్ల సత్రం గౌరవాధ్యక్షులు తాతిరెడ్డి, అధ్యక్షులు వేమారెడ్డి కార్యదర్శి నరసింహారెడ్డి, కోశాధికారి విజయభాస్కర్ రెడ్డి, వైసీపీ నాయకులు యక్కంటి వెంకటేశ్వరరెడ్డి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో నలుగురికి జరిమానా

మార్కాపురం, మే 23 (ఆంధ్రజ్యోతి) : మార్కాపురం పట్టణ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో నలుగురికి మార్కాపురం జూనియర్ సివిల్ న్యాయాధికారి ఎం బాలాజీ శుక్రవారం జరిమానా విధించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన నలుగురిని టౌన్ పోలీసులు కోర్టులో హాజరుపర్చగా ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున జరిమానా వేశారు. జరిమానా కట్టని పక్షంలో జైలుశిక్ష అమలు చేయనున్నట్లు తీర్పులో పేర్కొన్నారు.

వర్షాకాలం.. విద్యుత్‌తో జాగ్రత్తగా ఉండాలి

పొదిలి, మే 23 (ఆంధ్రజ్యోతి) : వర్షాకాలంలో ప్రజలు విద్యుత్ వినియోగదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏడీఏ హరిబాబు చెప్పారు. శుక్రవారమిక్కడ ఆయన విలేకరులతో మాట్లాడుతూ వర్షం కురుస్తున్నప్పుడు సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభాలను, ముట్టుకోకూడదని సూచించారు. విద్యుత్ లైన్‌కు తగులుతున్న చెట్లను ముట్టకోకుండా సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. అదే విధంగా ఇంట్లో ప్రమాదకరంగా ఉన్న స్విచ్ బోర్డులను తడిచేతులతో వేయకూడదని చెప్పారు. బయట ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన బల్బు, సంబంధిత తడి వస్తువులను ముట్టుకోవడం ప్రమాదమన్నారు. అంతేకాకుండా చిన్నపిల్లలను, వృద్ధులను విద్యుత్ వస్తువుల దగ్గరకు రాకుండా చూసుకోవాలని తెలిపారు. గాలిదుమారం వలన ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగినట్లు, స్తంభాలు విరిగినట్లు గుర్తిస్తే అధికారులకు తెలియజేయాలన్నారు. ముఖ్యంగా ఇంట్లో ఉండే వాటర్ హీటర్, డిష్‌తీగలు ఇంట్లో వారికి అందకుండా అమర్చుకోవాలన్నారు.

బావురుమంటున్న బొప్పాయి రైతులు

ధర లేక, నీరు అందక నష్టాలు

ఎండిపోతున్న తోటలు

ఈ ఖరీఫ్‌కు ఆసక్తి చూపని రైతులు

పుల్లలచెరువు, 23 (ఆంధ్రజ్యోతి) : బొప్పాయి తోటల సాగు తీవ్ర ఒడిదొడుకుల్లో ఉంది. ఓ వైపు ధరలు లేక మరో వైపు సాగు నీరు అందక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ ఏడాది బొప్పాయి సాగు చేసిన రైతులకు తొలి దశలో మంచి ధర పలికింది. మరో రెండు నెలల తరువాత కొనేవారు లేరు. దీంతో రైతులు లబోదిబోమంటున్నారు.

పుల్లలచెరువు మండలంతోపాటు పొరుగు మండలమైన ఎర్రగొండపాలెం కేంద్రంగా రైతులు 30 ఏళ్ల నుంచి బొప్పాయి సాగు చేస్తున్నారు. పుల్లలచెరువు మండలంలో పదేళ్ల నుంచి కనీస వర్షపాతం నమోదు కాకపోవడంతో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోయాయి. 800 అడుగుల లోతు బోర్లు వేసినా నీరు రావడం లేదు. దీంతో సాగులో ఉన్న తోటలు ఎండిపోతుండడం మొదలుపెట్టాయి. మండలంలో ఏటా 1000 హెక్టార్లకు పైగా బొప్పాయి సాగు చేస్తుంటారు. గత పదేళ్ల నుంచి ప్రతికూల పరిస్థితులు నెలకొని ఉండటంతో తోటల పెంపకం ఏటేటా కనుమరుగవుతోంది.



చెన్నంపల్లి సాగులో ఉన్న బొప్పాయి తోట

మండలంలోని మల్లాపాలెం, చెన్నంపల్లి, పుల్లలచెరువు గ్రామాల్లో బొప్పాయిని అధికంగా సాగు చేస్తారు. విటమిను ఏ అధికంగా ఉండే ఈ పండును ప్రతి ఒక్కరూ అమితంగా ఇష్టపడతారు. బొప్పాయి తోటల వద్దనే రైతుల నుంచి పచ్చికాయలను వ్యాపారులు ఢిల్లీ, రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రలకు ఇక్కడ నుంచి పండ్లను ఎగుమతి చేస్తారు. ప్రస్తుతం టన్ను ధర 3 వేల రూపాయలకు మించకపోవడంతో ఈ ఏడాది సూమారు మండలంలో 500 ఎకరాలు సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. వచ్చే ఖరీఫ్‌లో బొప్పాయిని సాగు చేసేందుకు రైతులు ముందుకు రావడం లేదు.

ఎడ్ల యజమానులకు బహుమతుల పంపిణీ

తర్లుపాడు, మే 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సీతానాగులవరంలో వీరాంజనేయ స్వామి జయంతి మహోత్సవం సందర్భంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి న్యూ కేటగిరీ విభాగం ఎడ్ల పోటీల్లో గుంటూరు జిల్లా ఎడ్లు సత్తాచాటాయి. గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం పెద్దగొట్టిపాడు గ్రామానికి చెందిన గరికపాటి లక్ష్మీదేవి ఎడ్లు 4000 అడుగుల దూరాన్ని లాగి ప్రథమ బహుమతి రూ.50 వేలు కైవసం చేసుకున్నాయి. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగరానికి చెందిన జక్కుల సుప్రజయాదవ్ ఎడ్లు 3840 అడుగుల దూరాన్ని లాగి ద్వితీయ బహుమతి రూ.40 వేలు గెలుపొందాయి. పల్నాడు జిల్లా మాచవరం మండలం కొత్తపాలేనికి చెందిన గ్రామని మోహనశ్రీ(సర్పంచి) ఎడ్లు 3756 అడుగుల దూరాన్ని లాగి తృతీయ బహుమతి రూ.30వేలు దక్కించుకున్నాయి. కంభం మండలం ఎర్రబాలేనికి చెందిన వెంకటగిరి మెమలతానాయుడు ఎడ్లు 3255 అడుగుల దూరాన్ని లాగి నాలుగో బహుమతి రూ.20 వేలు గెలుపొందాయి. పుల్లలచెరువు మండలం మర్రివేముల గ్రామానికి చెందిన సిద్ధి మల్లేశ్వరి ఎడ్లు 3250 అడుగుల దూరాన్ని లాగి ఐదో బహుమతి రూ.10 వేలు కైవసం చేసుకున్నాయి.



ప్రథమ బహుమతి సాధించిన గుంటూరు జిల్లా ఎడ్లు

గెలుపొందిన ఎడ్ల యజమానులకు కమిటీ సభ్యులు బహుమతులు అందజేశారు. పోటీలను తిలకించేందుకు చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

మాజీ సైనికులను అన్ని విధాలా ఆదుకుంటున్న ప్రభుత్వం

రిటైర్డ్ బ్రిగేడియన్ వి.వెంకటరెడ్డి

కంభం, మే 23 (ఆంధ్రజ్యోతి): పదవీ విరమణ చేసిన మాజీ సైనికుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల సంక్షేమ పథకాలు ఇచ్చి ఆదుకుంటుందని మాజీ బ్రిగేడియన్ సైనిక వెల్ఫేర్ ఆఫీసర్ వి.వెంకటరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన కంభంకు వచ్చిన సందర్భంగా మాజీ సైనికుల కుటుంబాలలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన గొట్టమిల్లు గ్రామానికి చెందిన గొట్టం బాబూరావు కుటుంబానికి సైనిక సంక్షేమ పతాక నిధి నుంచి లక్ష రూపాయల చెక్కును అందచేశారు. అనంతరం వారి పిల్లల చదువులకు అవసరమైన స్కాలర్‌షిప్‌లను అందచేస్తామని హామీ ఇచ్చారు.



లక్ష రూపాయల చెక్కును అందజేస్తున్న సైనిక వెల్ఫేర్ డైరెక్టర్ వెంకటరెడ్డి

కంభం మాజీ సైనికుల అధ్యక్షులు శెట్లం వేణుగోపాల్ మాట్లాడుతూ మాజీ సైనికులకు ఇంటి పన్ను ఎలాంటి శరతులు లేకుండా మినహాయింపు ఇవ్వాలని, రేషన్‌కార్డులతో సంబంధం లేకుండా రాష్ట్ర సంక్షేమ పథకాలు అందచేయాలన్నారు. దీనిపై స్పందించిన వెంకటరెడ్డి సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తామన్నారు. కంభం మాజీ సైనికుల సొంత విరాళాలతో ఏర్పాటు చేసుకున్న కంటైనర్ ఆఫీసును పరిశీలించి ప్రభుత్వం అందచేస్తున్న పథకాల గురించి అవగాహన కల్పించారు.

ఈకార్యక్రమంలో సంఘం కార్యదర్శి పుల్లయ్య, పోలయ్య, పరశురాం, శ్రీనివాసులు, చాంద్‌భాషా తదితరులు పాల్గొన్నారు.

సీహెచ్‌వోలు వినూత్న రీతిలో నిరసన

ఒంగోలు కలెక్టరేట్. మే 23 (ఆంధ్రజ్యోతి): ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక కలెక్టరేట్ ఎదుట చేపట్టిన దీక్షలు శుక్రవారానికి 25వరోజుకు చేరాయి. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించి చర్చిసెంటర్‌లో యోగాసనాలతో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల న్యాయమైన సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ముఖ హాజరును రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. వేతనాలు పెంచడంతో పాటు 23శాతం ఇంక్రిమెంట్‌మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మందగిరి రాజేష్, జిల్లా కార్యదర్శి గంటా ప్రసన్న, జిల్లా ఉపాధ్యక్షురాలు జీవనజ్యోతి, రమేష్, కామేష్, దీప్తి, లక్ష్మీకాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.



యోగాసనాలతో నిరసన తెలుపుతున్న సీహెచ్‌వోలు

28 నుంచి నాటిక పోటీలు

ఒంగోలు కల్చరల్, మే 23(ఆంధ్రజ్యోతి):ఈ నెల 28వ తేదీ నుంచి కొప్పోలు కల్చరల్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొప్పోలు కళాపరిషత్ 7వ వార్షికోత్సవం, నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా నాటిక పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు కాట్రగడ్డ రఘుపతి తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం రఘుపతి మాట్లాడుతూ 28వ తేదీ నుంచి 1వ తేదీ వరకు ప్రతిరోజు రాత్రి 8 గంటల నుంచి 12 గంటల వరకు నాటక పోటీలు నిర్వహించటానికి ఏర్పాట్లు చేశామన్నారు. పోటీలను వీక్షించటానికి వచ్చే మహిళలకు చీరలు బహుమతిగా ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రముఖ రంగస్థల నటి సురభి ప్రభావతిని సన్మానించనున్నట్లు రఘుపతి తెలిపారు. అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పారా రమేష్ మాట్లాడుతూ పోటీలలో పాల్గొనటానికి వచ్చే కళాకారులకు అన్ని వసతి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్, అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ సాదినేని సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శి ఈదర బలరామయ్య, కోశాధికారి తాటిపర్తి పుల్లారెడ్డి, కార్యదర్శి దాసరి జయరావు, ఉన్నం నరసింహారావు, దివి రమేష్, గద్దల శ్రావణ్ పాల్గొన్నారు.



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల

గ్రామీణ రోడ్లకు మహర్దశ

రూ.3కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం

మరో రూ.9 కోట్లు మంజూరు

పొన్నలూరు, మే 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలో గ్రామీణ రోడ్ల రూపురేఖలు మారుతున్నాయి. ఐదేళ్లుగా మురికికూపాలుగా మారి నడిచేందుకు కూడా వీలు లేకుండా ఉన్న అంతర్గత రహదారులకు ప్రస్తుత ప్రభుత్వంలో మహర్దశ పట్టింది. మండలంలోని అన్ని గ్రామాల్లో ఇప్పటికే దాదాపు రూ.3కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయ్యింది. మాలెపాడు, పొన్నలూరు, విప్పగుంట, చౌటపాలెం, చెరుకూరు, నాగిరెడ్డిపాలెం, రావులకొల్లు, బోగనంపాడు, బాలిరెడ్డిపాలెం, వెంకుపాలెం గ్రామాల ప్రజలకు రహదారి కష్టాలు తీరాయి. మరో రూ.9 కోట్లతో సీసీరోడ్లు, సైడు డ్రైన్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. గడచిన వైసీపీ పాలనలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోపుగానే మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యల సమష్టి కృషితో మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు ఊపందుకున్నాయి. దీంతో గ్రామాల్లోని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



నాగిరెడ్డిపాలెం నుంచి ఎస్టీ కాలనీ వరకు రూ.20 లక్షలతో ఇటీవల నిర్మించిన సీసీ రోడ్డు

గతంలో నిధులు మంజూరైనా జరగని పనులు

పలు గ్రామాల్లో అంతర్గత రోడ్ల అభివృద్ధికి గతంలో టీడీపీ ప్రభుత్వం దాదాపు రూ.14 కోట్లు మంజూరు చేసింది. తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ నిధులను రద్దు చేసింది. దీంతో రోడ్ల పరిస్థితి దయనీయంగా మారింది. ప్రస్తుత ప్రభుత్వం అంతర్గత, లింక్ రోడ్లకు నిధుల మంజూరుతో పాటు వేగవంతంగా పనులు చేస్తుండటంతో రోడ్లన్నీ అభివృద్ధి చెందుతాయన్న ఆశాభావంతో ప్రజలు ఉన్నారు.

వాహనం ఢీకొని వృద్ధురాలికి గాయాలు

మద్దిపాడు, మే 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని వెల్లంపల్లి జాతీయ రహదారిపై శుక్రవారం సాయంత్రం వాహనం ఢీకొని వృద్ధురాలికి గాయాలయ్యాయి. వడ్లమూడి సరోజనమ్మ మేదరమెట్ల నుంచి వస్తూ వెల్లంపల్లి గ్రామంలోకి వెళ్లటానికి జాతీయ రహదారి దాటుతుండగా ఒంగోలు నుంచి గుంటూరు వైపు వెళ్లే వాహనం ఢీకొట్టింది. దీంతో ఆమె తలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో మద్దిపాడు పోలీసులు సంఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకున్నారు. 108 వాహనంలో ఆమెను ఒంగోలు కిమ్స్ వైద్యశాలకు తరలించారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు సేకరించారు.

అవీఇవీ

గేదెలను నష్టపోయిన రైతులకు అండగా ఉంటా

ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందుల

మార్కాపురం రూరల్, మే 23 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ షాక్‌కు గురై గేదెలను నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుంచి పరిహారం ఇప్పిస్తానని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చెప్పారు. మండలంలోని చింతగుంట్ల గ్రామ పంచాయతీ రామిరెడ్డినగర్‌కు చెందిన రైతులకు చెందిన 18 గేదెలు మృతి చెందిన ప్రదేశాన్ని శుక్రవారం అధికారులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంబంధిత అధికారులతో విచారణ జరిపి గేదెలను నష్టపోయిన తెలుకుట్ల వెంకటరెడ్డి, దారివేముల గురవయ్య, మూల బసవరంగారెడ్డి, మందటి వెంకటరెడ్డి, మందటి చిన్నఅనంతరెడ్డి, గంగపోగు సావిత్రి, సింగెపోగు మార్తమ్మ, దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డిలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. విద్యుత్ శాఖ, పశుసంవర్ధక శాఖ అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా వీరాంజనేయస్వామి జయంతి

తర్లుపాడు, మే 23 ఆంధ్రజ్యోతి : మండలంలోని సీతానాగులవరంలో వెలసిఉన్న శ్రీవీరాంజనేయ స్వామి జయంతి మహోత్సవం సందర్భంగా శుక్రవారం స్వామికి ఆలయ అర్చకులు పి.వెంకటాచార్యులు, రాఘవాచార్యుల ఆధ్వర్యంలో అభిషేకాలు, ఆకుపూజ, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామిని సాయంత్రం నోట్లతో ప్రత్యేకంగా అలంకరించారు. స్వామిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్మీ ఉద్యోగులు భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



నోట్లతో అలంకరించిన వీరాంజనేయ స్వామి

రోడ్డుప్రమాదంపై ఎమ్మెల్యే ముత్తుముల దిగ్భ్రాంతి



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న క్రిష్ణకిశోర్‌రెడ్డి

కొమరోలు, మే 23(ఆంధ్రజ్యోతి) : మండలంలోని తాటిచర్ల మోటులోని అమరావతి-అనంతపురం రహదారిపై శుక్రవారం జరిగిన ఘోర ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే మృతిచెందడంపై గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. వెంటనే పోలీసుల నుంచి ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకుని నాయకులు ముత్తుముల క్రిష్ణకిషోర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లును సంఘటనా స్థలానికి పంపి సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాల వెలికితీసి, క్షతగాత్రులైన చిన్నారులను గిద్దలూరు వైద్యశాలకు తరలించి చికిత్స అందించేలా చర్యలు చేపట్టారు.

పలుచోట్ల ఎక్సైజ్ శాఖాధికారుల దాడులు

10 మద్యం బాటిళ్లు స్వాధీనం



పెద్ద మంతనాలలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

పెద్ద దోర్నాల, మే 23(ఆంధ్రజ్యోతి):ఎక్సైజ్ శాఖాధికారులు నవోదయం-2లో భాగంగా శుక్రవారం విస్తృత దాడులు నిర్వహించారు.మార్కాపురం ఎక్సైజ్ శాఖ ఎస్సై వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది మండలంలోని నల్లగుంట్ల, పెద్దమంతనాల, పనుకుమడుగు, దోర్నాలలో నిర్వహించారు. దోర్నాలలో అక్రమంగా ఐనేని వెంకట నారాయణ 10 మద్యం సీసాలు విక్రయిస్తుండగా అధికారులు అదుపులోకి తీసుకుని మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితునిపై కేసు నమోదు చేశారు. దాడుల్లో భాగంగా పెద్దమంతనాలలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

సింగరాయకొండ, మే 23 (ఆంధ్రజ్యోతి) : రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన స్థానిక దేవీ సీ ఫుడ్స్ కంపెనీ సమీపంలోని ట్రాక్‌పై శుక్రవారం చోటుచేసుకుంది. మృతుడికి సుమారు 45-50 ఏళ్లు ఉంటాయని జీఆర్పీ పోలీసులు భావిస్తున్నారు. ఒంటిపై ముదురు ఎరుపురంగు (మెరూన్) చొక్కా ధరించి ఉన్నాడు. అతనిని గుర్తించడానికి ఎటువంటి ఆధారాలూ పోలీసులకు లభించలేదు. మృతుడి వివరాలు తెలిసిన వారు సమాచారం ఇవ్వాలని జీఆర్పీ ఎస్సై కె.మధుసూదన్‌రావు కోరారు.

రీసర్వేలో అవకతవకలకు తావివ్వొద్దు

● జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ

పామూరు, మే 23 (ఆంధ్రజ్యోతి): రీసర్వేలో ఎలాంటి వివాదాలకు అవకాశం లేకుండా పకడ్బందీగా చేయాలని జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ సూచించారు. శుక్రవారం పామూరు మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు. ముందుగా నుచ్చుపొద గ్రామ సచివాలయాలన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది హాజరు రికార్డులను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ సేవలను అందించాలన్నారు. రైస్ కార్డులో సభ్యుల నమోదు పక్రియకు చివరితేది అంటూ ఏమిలేదన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులొస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పామూరు పట్టణంలోని విరువూరు రోడ్డులో పర్యటించారు. 1995లో విరువూరు రోడ్డు నిర్మాణంలో 40 సెంట్ల వ్యవసాయ భూమి కోల్పోయామని, నష్టపరిహా రం ఇప్పించి ఆదుకోవాలని కోరుతూ షేక్ హుజీగౌస్ అనే వ్యక్తి హైకోర్టు ను ఆశ్రయించాడు. కోర్టు ఆదేశాల మేరకు జేసీ పర్యటించి రికార్డులను పరిశీలించి బాధితుడితో మాట్లాడారు. ప్రస్తుతం మార్కెట్ విలువ ప్రకారం నెల రోజుల్లో నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని జేసీ హామీ ఇచ్చారు. తదనంతరం బుక్కాపురం గ్రామ పంచాయతిలో జరుగుతున్న భూముల రీసర్వేను పరిశీలించి తగు సూచనలు చేశారు.

ముఖాముఖి

సబ్సిడీపై రైతులకు విత్తనాలు

ఎన్.లక్ష్మీనారాయణ, ఏవో, దొనకొండ



ప్రశ్న: సబ్సిడీపై రైతులకు విత్తనాలు ఎప్పుడు పంపిణీ చేస్తారు ?
జవాబు: మండలంలోని రైతులకు కందులు, వడ్లు మంజూరుకు అలాట్‌మెంట్ ఇచ్చాం. 33 శాతం సబ్సిడీపై కందులు ఎకరాకు నాలుగు కేజీలు, కేజీకి రూ.5 సబ్సిడీపై వడ్లు ఎకరాకు 25 కేజీలు చొప్పున ఈ నెలాఖరు నుంచి పంపిణీ చేస్తాం.
ప్ర: సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు అందిస్తున్నారా ?
జ: జీలుగు, జనుములు 50 శాతం సబ్సిడీపై రైతులకు త్వరలో పంపిణీ చేస్తాం.
ప్ర: మండలంలో వ్యవసాయ పనిముట్లు ఎంతమందికి మంజూరయ్యాయి?
జ: 42 మంది రైతులకు వ్యవసాయ పనిముట్లు అందజేస్తాం.
ప్ర: మండలంలో రైతు రిజిస్ట్రేషన్ ఎంతవరకు జరిగింది?
జ: 9243 మంది రైతులకుగాను ఇప్పటికీ ఎనిమిది వేల మంది నమోదు చేసుకున్నారు. మిగిలిన రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకునేలా తగిన చర్యలు చేపడుతున్నాం.

ప్రమాదాల నివారణకు వాహనాల తనిఖీలు

ముండ్లమూరు, మే 23 (ఆంధ్రజ్యోతి): ప్రమాదాల నివారణకు ప్రతిరోజు వాహనాలను తనిఖీ చేస్తున్నట్టు ఎస్‌ఐ కె.కమలాకర్ అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక పోలీసు స్టేషన్ వద్ద వాహనాలను తనిఖీ చేశారు. హెల్మెట్ లేకుండా వాహనం నడుపుతున్నవారికి జరిమానా విధించారు. ఈసందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ వాహనపత్రాలు కలిగి ఉండాలన్నారు. లేకుంటే ఇటీవల ప్రభుత్వం నిర్దేశించిన అపరాధ రుసుంను వసూలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ హనుమంతరావు, సిబ్బంది పాల్గొన్నారు.

శాకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

పామూరు, మే 23 (ఆంధ్రజ్యోతి): భక్తికి, ముక్తికి శాకాహారమే ముఖ్యమని పిరమిడ్ ధ్యాన కేంద్ర సభ్యుడు పి.తిరుపతిరెడ్డి అన్నారు. శాకాహారం ప్రచారంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని అమ్మవారిశాల, దర్వాజగల్లీ, కనిగిరి రోడ్డు, పొట్టిశ్రీరాముల వీధిలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ శాఖాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని చెప్పారు. దాంతో ప్రశాంతత ఏర్పడి విజయాలు, శక్తి సామర్థ్యాలు పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో అధ్యాపకుడు గుత్తి రమణయ్య, పి.సౌభాగ్యమ్మ, లసనూయ, వాణి, దుర్గ, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రులను కలిసిన మాగుంట

ఒంగోలు కలెక్టరేట్, మే 23 (ఆంధ్రజ్యోతి): ముఖ్య మంత్రి చంద్రబాబు నాయు డు, కేంద్రమంత్రులు కింజ రాపు రామ్మోహన్ నాయు డు, పెమ్మసాని చంద్రశేఖర్ లతో కలిసి ఎంపీ మాగుం ట శ్రీనివాసులురెడ్డి శుక్రవా రం ఢిల్లీలో కేంద్రమంత్రుల ను కలిశారు. కేంద్రజలశక్తి మంత్రి సీఆర్.పాటిల్, రక్షణశాఖమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషిలను కలిశారు. సీఎం చంద్రబాబు రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను కేంద్రమంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం మంత్రులను ఘనంగా సన్మానించారు.

నేడు కలెక్టర్‌ను కలవనున్న వీఆర్వోల సంఘం

ఒంగోలు కలెక్టరేట్, మే 23 (ఆంధ్రజ్యోతి): గ్రామ రెవెన్యూ అధికారుల సమస్యలపై శనివారం ఒంగోలులో కలెక్టర్ తమీమ్ అన్సారియా, అమరావతి జేఏసీ అధ్యక్షుడు పి.మధుసూదనరావును కలవనున్నట్లు వీఆర్వోల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రంగయ్య, ఆదిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది సర్దుబాటు విధివిధానాలతో పాటు పలు అంశాలపై చర్చిస్తామన్నారు. జిల్లాలోని వీఆర్వోలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

సీహెచ్‌వోల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలి

ఒంగోలు కలెక్టరేట్, మే 23 (ఆంధ్రజ్యోతి): ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక కలెక్టరేట్ ఎదుట చేపట్టిన దీక్షలు శుక్రవారానికి 25వరోజుకు చేరాయి. ఈ సందర్భంగా యోగాసనాలతో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల న్యాయమైన సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు మందగిరి రాజేష్, గంటా ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

రీసర్వేలో అవకతవకలకు తావివ్వొద్దు!

» జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ



రీసర్వే ప్రక్రియను పరిశీలిస్తున్న జేసీ గోపాలకృష్ణ

పామూరు, మే 23 (ఆంధ్రజ్యోతి): రీసర్వేలో ఎలాంటి వివాదాలకు అవకాశం లేకుండా పకడ్బందీగా చేయాలని జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ సూచించారు. శుక్రవారం పామూరు మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యాటించారు. ముందుగా నుచ్చుపొద గ్రామ సచివాలయాలన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది హాజరు రికార్డులను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ సేవలను అందించాలన్నారు. రైస్ కార్డులో సభ్యుల నమోదు ప్రక్రియకు చివరితేది అంటూ ఏమిలేదన్నారు. ప్రజల నుంచి పిర్యాదులొస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

అనంతరం పామూరు పట్టణంలోని విరువూరు రోడ్డులో పర్యటించారు. 1995లో విరువూరు రోడ్డు నిర్మాణంలో 40 సెంట్ల వ్యవసాయ భూమి కోల్పోయామని, నష్ట పరిహారం ఇప్పించి ఆదుకోవాలని కోరుతూ షేక్ హాజీగౌస్ అనే వ్యక్తి హైకోర్టును ఆశ్రయించాడు. కోర్టు ఆదేశాల మేరకు జేసీ పర్యటించి రికార్డులను పరిశీలించి బాధితుడితో మాట్లాడారు. ప్రస్తుతం మార్కెట్ విలువ ప్రకారం నెల రోజుల్లో నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని జేసీ హామీ ఇచ్చారు.

తదనంతరం బుక్కాపురం గ్రామ పంచాయతిలో జరుగుతున్న భూముల రీసర్వేను పరిశీలించి తగు సూచనలు చేశారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ బీవీ రమణారావు, మండల సర్వేయర్ స్వప్న, వీఆర్వోలు సరస్వతి, కేసీ వెంకటస్వామి, మండ్ల శ్రీను, విలేజ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

రేషన్‌కార్డుల దరఖాస్తులకు సర్వర్ కష్టాలు

» ఇబ్బందులు పడుతున్న ప్రజలు



దొనకొండ సచివాలయం వద్ద ఎదురుచూస్తున్న దరఖాస్తుదారులు

దొనకొండ, మే 23(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో ప్రజలు రేషన్‌కార్డు పొందేందుకు ఎదురుచూస్తున్న తరుణంలో ఎట్టకేలకు కూటమి ప్రభుత్వం రేషన్‌కార్డుల మంజూరుకు అవకాశం కల్పించింది. అయితే, సర్వర్, కరెంట్ సమస్యలతో దరఖాస్తుదారులు ఇబ్బందులు పడుతున్నారు. రేషన్‌కార్డుకు దరఖాస్తు చేసుకునేందుకు సాంకేతిక సమస్యల కారణంగా సచివాలయాల చుట్టూ తిరుగుతున్నారు. కొంతమంది కరెంట్, సర్వర్ సమస్య కారణంగా గంటల తరబడి సచివాలయాల వద్ద పిల్లలతో పడిగాపులు కాస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో కొత్తకార్డులు మంజూరు చేయలేదు. దీంతో కొత్తవి కావాల్సిన వారు, కార్డుల్లో తప్పులు, సవరణలు, చేర్పులు, తొలగింపులు చేసుకునే వారు ప్రభుత్వ ఆమోదం కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. కూటమి ప్రభుత్వం రేషన్‌కార్డుల దరఖాస్తుల ప్రక్రియకు ఈనెల 7నుంచి శ్రీకారం పలికింది. స్థానికంగా కొన్ని సచివాలయాల్లో ఆన్‌లైన్ సేవలు సక్రమంగా లేకపోవటంతో మొబైల్ ద్వారా ఆన్‌లైన్ కనెక్టు చేసుకొని సచివాలయ సిబ్బంది సేవలందిస్తున్నారు. దరఖాస్తుదారులకు హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ ఆధారంగా కొత్త కార్డుల దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. అయితే, వైసీపీ పాలనలో కొందరు వలంటీర్లు మ్యాపింగ్ ప్రక్రియ సక్రమంగా చేయకపోవటంతో దరఖాస్తు చేసేందుకు కొందరికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇటువంటి ఆటంకాలతో తమకు రేషన్‌కార్డు రాదేమోనని పలువురు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సాంకేతిక, సర్వర్ సమస్య లేకుండా దరఖాస్తులు వేగంగా ఆన్‌లైన్‌లో నమోదు జరిగేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

అధ్వానంగా రహదారి

» ఐదేళ్లుగా మరమ్మతులకు నోచుకోని వైనం
» వాహన చోదకులకు తప్పని పాట్లు



గోతులుపడిన ముండ్లమూరు - తమ్మలూరు రహదారి

ముండ్లమూరు, మే 23 (ఆంధ్రజ్యోతి): ముండ్లమూరు నుంచి తమ్మలూరు వెళ్ళే ప్రధాన రహదారి అధ్వాన స్థితికి చేరింది. రహదారి అంతా గోతులమయమైంది. 2014లో టీడీపీ ప్రభుత్వంలో అధ్వానంగా ఉన్న ఈ రహదారిని మెటల్ రోడ్డుగా మార్చారు. ప్రస్తుతం మూడు కిలో మీటర్లు పొడవు గల ఈ రహదారి అడుగడుగునా గోతులమయమైంది. రహదారికి వాడిన కంకరు లేచిపోవటంతో నిత్యం వాహన చోదకులు అవస్థలు పడుతున్నారు. టైర్లు పంచర్లు కావటం, పగిలిపోవటం పరిపాటైంది. అనేక మంది వాహన చోదకులు రహదారి గోతుల్లో పడి ప్రమాదాలకు గురైన సందర్భాలు ఉన్నాయి. రాత్రుల సమయాల్లో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఈరహదారిపై నిత్యం 15 గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ఈదర, బొప్పుడివారిపాలెం, భీమవరం, పూరిమెట్ల, ఉమామహేశ్వర అగ్రహారం, తమ్మలూరు, ముండ్లమూరు గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ప్రధానంగా ముండ్లమూరు గ్రామానికి చెందినవారు ఈమార్గంలోనే పొలాలకు వెళతుంటారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదు సంవత్సరాల్లో కనీసం ఈ రహదారి గురించి పట్టించుకోకపోవటంతో గోతులమయమైంది. అనేక సార్లు ఆయా గ్రామాల ప్రజలే స్వచ్ఛందంగా మరమ్మతులు చేయించిన సందర్భాలు ఉన్నాయి.

రూ.1.20 కోట్లతో ప్రతి పాదనలు పంపాం

ముండ్లమూరు నుంచి తమ్మలూరు వెళ్ళే ప్రధాన రహదారి మరమ్మతులతో పాటు రహదారిని తారు రోడ్డుగా మార్చేందుకు రూ 1.20 కోట్లు అవసరమని ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపినట్టు పంచాయతీరాజ్ ఏఈ ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు. నిధులు మంజూరుకాగానే రహదారిని అభివృద్ధి చేస్తామని చెప్పారు.

నామమాత్రంగా ఆర్టీసీ సర్వీసులు

» పలుమార్గాల్లో రద్దు
» ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
» పట్టించుకోని అధికారులు



తాళ్లూరు, మే 23 (ఆంధ్రజ్యోతి): గతంలో రోడ్లు దుస్థితికి చెంది ప్రయాణానికి అనువుగా లేకున్నా ఆర్టీసీ బస్సులు అధిక సంఖ్యలో తిరిగి ప్రజలకు మెరుగైన సేవలు అందించేవి. అయితే, రోడ్లు అభివృద్ధి చెంది వాహనరాకపోకలకు ఇబ్బందులు తొలగినా ఆర్టీసీ అధికారులు కొత్త బస్సులు వేసి ప్రజల కష్టాలను తొలగించాల్సిందిపోయి ఉన్న బస్సులను రద్దుచేసి ప్రయాణికులను కష్టాలపాలుచేశారు. తాళ్లూరు-ముండ్లమూరు, తాళ్లూరు-వెల్లంపల్లి, దర్శి-చీమకుర్తి రహదారులు డబుల్ లైన్లుగా విస్తరించాయి. ఆర్టీసీ బస్సులు తిరగకపోవడంతో ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి రాకపోకలు సాగిస్తున్నారు.

కొన్ని సంవత్సరాలుగా పొదిలి ఆర్టీసీ డిపో బస్సులను తూర్పుగంగవరంకు మాత్రమే నడుపుతూ ప్రయాణికులను తీవ్ర అవస్థలపాలు చేస్తున్నారు. తూర్పుగంగవరం నుంచి తాళ్లూరు కేవలం ఐదు కిలో మీటర్ల దూరంలో ఉన్నా, మండలకేంద్రానికి ప్రాధాన్యత ఇవ్వకపోవటంలోని అంతర్యమేమిటని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. తూర్పుగంగవరం ఆవలివైపు గ్రామాలకు చెందిన ప్రజలు నిత్యం కార్యాలయ వ్యవహారాల నిమిత్తం దర్శికి రాకపోకలు సాగిస్తుంటారు. బస్సులు తూర్పుగంగవరంకు తిరిగి వెళుతున్నందున ప్రయాణికులు గత్యంతరం లేక ప్రైవేట్ వాహనాలపై ఆధారపడాల్సి వస్తుంది.

తాళ్లూరు నుంచి నియోజకవర్గ కేంద్రమైన దర్శికి నేరుగా బస్సులు లేకపోవటం వల్ల వ్యయ ప్రయాసల కోర్చి పలు ప్రైవేటు వాహనాలు మారి గమ్యాలకు చేరుకుంటూ ప్రయాణికులు పడుతున్న బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. గతంలో అద్దంకి ఆర్టీసీ డిపోవారు నాలుగు ఆర్టీసీ సర్వీసులు నడిపేవారు. గత నాలుగేళ్ల ఆమార్గంలో కూడా బస్సులు రద్దు చేశారు. రెండు సర్వీస్‌లను మాత్రం నడుస్తున్నాయి. ఒక సర్వీస్ ఉదయం 6 గంటల సమయంలో తాళ్లూరు మీదుగా బొద్దికూరపాడువెళ్లి 8.30 గంటల సమయంలో తాళ్లూరు మీదుగా అద్దంకి వెళుతుంది. ఆతరువాత అద్దంకి వెళ్లేందుకు ముండ్లమూరుకు బస్సు సౌకర్యం లేదు. రెండో సర్వీస్ ముండ్లమూరు మార్గంకాకుండా మోదేపల్లి మార్గంలో వెళతుంది. దీంతో ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలపై ఆధారపడి రాకపోకలు సాగిస్తున్నారు. ప్రజల విన్నపం మేరకు ఆర్టీసీ అధికారులు రెండు,మూడు పర్యాయాలు తాళ్లూరు వరకు పొదిలి బస్సులను తిప్పారు. అయితే, ఆర్టీసీకి నష్టం వస్తుందంటూ సర్వీసులను రద్దు చేయటం పరిపాటిగా మారింది. జిల్లా ఆర్టీసీ అధికారులు, పొదిలి డిపో మేనేజర్ స్పందించి తూర్పుగంగవరం నడిచే దర్శి-తూర్పుగంగవరం షటిల్‌బస్సులను తాళ్లూరు వరకు పొడగించాలని, అద్దంకికి బస్ సర్వీస్‌లను పెంచి రవాణా సౌకర్యాన్ని మెరుగు పరచాలని మండల ప్రజలు కోరుతున్నారు.

కష్టపడే కార్యకర్తలకు టీడీపీలో గుర్తింపు

» పార్టీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు



టీడీపీ పట్టణ కమిటీ సభ్యులను అభినందిస్తున్న పువ్వాడి, తదితరులు

పామూరు, మే 23 (ఆంధ్రజ్యోతి): టీడీపీలో కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని ఆపార్టీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో అడుసుమల్లి ప్రభాకర్‌చౌదరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పువ్వాడి మాట్లాడారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా ఉన్నవారికి గుర్తింపు ఉంటుందన్నారు.

టీడీపీ పామూరు పట్టణ అధ్యక్షుడిగా సయ్యద్ అమీర్‌బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ పదవికి ఎస్.సాంబయ్య, బి.సత్యం, పందిటి హరీష్, అమీర్‌బాబులు ఉంటామని పేర్లు ఇచ్చారు. చర్చల అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర సూచన మేరకు సయ్యద్ అమీర్ బాబును అధ్యక్షుడిగా ప్రకటించారు. ఉపాధ్యక్షుడిగా ఇర్రి కోటిరెడ్డి, ప్రధానకార్యదర్శిగా నొస్సం నాగేంద్రచారి, తెలుగు యువత అధ్యక్షుడిగా మెంటా నరసింహారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పువ్వాడి ప్రకటించారు. సమావేశంలో ఏ.ప్రభాకర్‌చౌదరి బొల్లా నరసింహారావు, ఆకుపాటి వెంకటేష్, వై.ప్రసాద్‌రెడ్డి, పాలపర్తి వెంకటేశ్వర్లు, ఎస్.సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాల క్లస్టర్ విధానాన్ని పునఃపరిశీలించాలి



జేసీ గోపాలకృష్ణకు వినతి పత్రం అందజేస్తున్న పువ్వాడి

పామూరు, మే 23 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఉన్న 19 గ్రామ సచివాలయాలను కుదిస్తూ 9 క్లస్టర్‌లుగా చేయడంతో మండల ప్రజలు ఇబ్బందులు పడతారని టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈవిధానాన్ని పునఃసమీక్షించాలని జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణకు ఆయన కోరారు. శుక్రవారం పామూరు పర్యటనలో ఉన్న జేసీని పువ్వాడి కలిసి ఈమేరకు వినతిపత్రం అందజేశారు. గతంలో మండలంలో 19 సచివాలయాలకు 19 మంది వీఆర్వోలు ఉండేవారు. ప్రస్తుతం 9 క్లస్టర్లుగా విభజించి 9 మంది వీఆర్వోలను మాత్రమే ఉంచారని తెలిపారు. వాటిల్లో కూడా జనాభా, రెవెన్యూ భూమి ఎక్కువగా ఉన్న సచివాలయాలకు వీఆర్వో పోస్టును ఇవ్వకుండా తక్కువ జనాభా భూమి తక్కువగా ఉన్న సచివాలయాలకు వీఆర్వోను కేటాయించారన్నారు. మండల ప్రజల సౌకర్యార్థం 9గా ఉన్న క్లస్టర్లను 12కు పెంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జేసీని కలిసిన వారిలో టీడీపీ నాయకులు అడుసుమల్లి ప్రభాకర్‌చౌదరి, యారవ ప్రసాద్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

మహానాడుకు తరలివెళ్లిన టీడీపీ శ్రేణులు

తాళ్లూరు, మే23 (ఆంధ్రజ్యోతి): ఒంగోలులో శుక్రవారం జరిగిన జిల్లా మహానాడు కార్యక్రమానికి టీడీపీ తాళ్లూరు మండల అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వరెడ్డి ఆధ్వర్యంలో అన్నిగ్రామాల నుంచి అధిక సంఖ్యలో శ్రేణులు తరలివెళ్లారు. మహానాడుకు తరలివెళ్లిన వారిలో ఎంపీపీ తాటికొండ శ్రీను, బి.ఓబుల్‌రెడ్డి, మానం రమేష్‌బాబు, శాగం కొండారెడ్డి, వల్లభనేని సుబ్బయ్య, జి.వేణుబాబు,షేక్ కాలేషావలి, ఐ.శ్రీనివాసరెడ్డి, శివనాగిరెడ్డి, మన్నేపల్లి సమర, కె.రామకోటిరెడ్డి, వీరనాగిరెడ్డి, జి.లక్ష్మీనారాయణ, కె.రామయ్య, ఏ.సుబ్బారావు, పి.రమేష్‌బాబు, ఆర్.వెంకట్రావు, సత్యం, ఖాసీం సైదా, హనుమారెడ్డి, పి.రాజు, నాగార్జునరెడ్డి, తదితరులు ఉన్నారు.

పామూరు: ఒంగోలులో శుక్రవారం జరిగిన జిల్లా మహానాడు కార్యక్రమానికి పామూరు నుంచి టీడీపీ నాయకులు తరలివెళ్లారు. ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రను కలుసుకొని ముఖ్యాంశాలపై చర్చించారు. మండలంలోని 25 గ్రామ పంచాయతీల సంస్థాగత ఎన్నికలు విజయవంతంగా పూర్తిచేయడంపట్ల టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లును ఉగ్ర అభినందించారు. మహానాడుకు తరలివెళ్లిన వారిలో యారవ శ్రీనువాసులు, అడుసుమల్లి ప్రభాకర్‌చౌదరి, ప్రసాదరెడ్డి, సయ్యద్ అమీర్‌బాబు, జి.శ్రీనివాసులు ఉన్నారు.

మాజీ సీఎం జగన్ పర్యటనను విజయవంతం చేయాలి

దర్శి/కురిచేడు, మే 23(ఆంధ్రజ్యోతి): మాజీ సీఎం జగన్ పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కోరారు. శుక్రవారం దర్శి, కురిచేడులో జరిగిన కార్యకర్తల సమావేశాల్లో ఆయన మాట్లాడారు. రైతుల కష్టాలు తెలుసుకొని ఓదార్చేందుకు ఈనెల 28 న జిల్లాకు వస్తున్నారని చెప్పారు. కార్యకర్తలకు అండగా ఉంటానని బూచేపల్లి పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, జడ్పీటీసీ నాగిరెడ్డి, ఉషామురళి, యన్నబత్తుల సుబ్బయ్య, కాకర్ల కృష్ణారెడ్డి, గొంగటి శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలంలో విద్యుత్‌తో జాగ్రత్తగా ఉండాలి

పొదిలి, మే 23 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో ప్రజలు విద్యుత్ వినియోగదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏడీఏ హరిబాబు చెప్పారు. శుక్రవారమిక్కడ ఆయన విలేకరులతో మాట్లాడుతూ వర్షం కురుస్తున్నప్పుడు సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభాలను, ముట్టుకోకూడదని సూచించారు. విద్యుత్ లైన్‌కు తగులుతున్న చెట్లను ముట్టకోకుండా సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. అదే విధంగా ఇంట్లో ప్రమాదకరంగా ఉన్న స్విచ్ బోర్డులను తడిచేతులతో వేయకూడదని చెప్పారు. బయట ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన బల్బు, సంబంధిత తడి వస్తువులను ముట్టుకోవడం ప్రమాదమన్నారు. అంతేకాకుండా చిన్నపిల్లలను, వృద్ధులను విద్యుత్ వస్తువుల దగ్గరకు రాకుండా చూసుకోవాలని తెలిపారు. గాలిదుమారం వలన ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగినట్లు, స్తంభాలు విరిగినట్లు గుర్తిస్తే అధికారులకు తెలియజేయాలన్నారు. ముఖ్యంగా ఇంట్లో ఉండే వాటర్ హీటర్, డిష్‌తీగలు ఇంట్లో వారికి అందకుండా అమర్చుకోవాలన్నారు.

పలు రైళ్లకు అదనపు బోగీలు ఏర్పాటు

మార్కాపురం, మే 23 (ఆంధ్రజ్యోతి) : గుంటూరు నుంచి మార్కాపురం మీదుగా వెళ్లే పలు రైళ్లకు రైల్వేశాఖ అదనపు బోగీలు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేస్తున్నట్లు డీఆర్‌యూసీసీ సభ్యులు ఆర్‌కె.కె.జె. నరసింహం తెలిపారు. ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో ఆయా రైళ్లకు అదనపు బోగీలు రైల్వే అధికారులు కేటాయించారన్నారు. ఈ నెల 29 నుంచి నరసాపురం నుంచి హుబ్లీ వెళ్లే 17225/17226 నెంబర్ల అమరావతి ఎక్స్‌ప్రెస్‌కు 2 ఏసీ టూ టైర్, ఒక స్లీపర్ బోగీలు, ఈ నెల 23 నుంచి యశ్వంత్‌పూర్ నుంచి మచిలీపట్నం మధ్య నడిచే 17211/17212 నెంబర్లుగల కొండవీడు ఎక్స్‌ప్రెస్ రైలుకు ఒక అదనపు ఏసీ త్రీ టైర్ బోగీ, ఈ నెల 27 నుంచి గుంటూరు నుంచి తిరుపతి మధ్య నడిచే 17261/17262 నెంబర్లుగల ఎక్స్‌ప్రెస్ రైలుకు ఒక్కొక్కటి చొప్పున స్లీపర్, జనరల్ బోగీలు, ఈ నెల 25 నుంచి గుంటూరు నుంచి ఔరంగాబాద్ మధ్య నడిచే 17253/17254 నెంబర్లుగల ఎక్స్‌ప్రెస్ రైలుకు ఒక స్లీపర్ బోగీని కేటాయించినట్లు ఆయన తెలిపారు.

బావురుమంటున్న బొప్పాయి రైతులు

పుల్లలచెరువు, 23 (ఆంధ్రజ్యోతి) : బొప్పాయి తోటల సాగు తీవ్ర ఒడిదొడుకుల్లో ఉంది. ఓ వైపు ధరలు లేక మరో వైపు సాగు నీరు అందక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ ఏడాది బొప్పాయి సాగు చేసిన రైతులకు తొలి దశలో మంచి ధర పలికింది. మరో రెండు నెలల తరువాత కొనేవారు లేరు. దీంతో రైతులు లబోదిబోమంటున్నారు.

పుల్లలచెరువు మండలంతోపాటు పొరుగు మండలమైన ఎర్రగొండపాలెం కేంద్రంగా రైతులు 30 ఏళ్ల నుంచి బొప్పాయి సాగు చేస్తున్నారు. పుల్లలచెరువు మండలంలో పదేళ్ల నుంచి కనీస వర్షపాతం నమోదు కాకపోవడంతో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోయాయి. 800 అడుగుల లోతు బోర్లు వేసినా నీరు రావడం లేదు. దీంతో సాగులో ఉన్న తోటలు ఎండిపోతుండడం మొదలుపెట్టాయి. మండలంలో ఏటా 1000 హెక్టార్లకు పైగా బొప్పాయి సాగు చేస్తుంటారు. గత పదేళ్ల నుంచి ప్రతికూల పరిస్థితులు నెలకొని ఉండటంతో తోటల పెంపకం ఏటేటా కనుమరుగవుతోంది.

మండలంలోని మల్లాపాలెం, చెన్నంపల్లి, పుల్లలచెరువు గ్రామాల్లో బొప్పాయిని అధికంగా సాగు చేస్తారు. విటమిను ఏ అధికంగా ఉండే ఈ పండును ప్రతి ఒక్కరూ అమితంగా ఇష్టపడతారు. బొప్పాయి తోటల వద్దనే రైతుల నుంచి పచ్చికాయలను వ్యాపారులు ఢిల్లీ, రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రలకు ఇక్కడ నుంచి పండ్లను ఎగుమతి చేస్తారు. ప్రస్తుతం టన్ను ధర 3 వేల రూపాయలకు మించకపోవడంతో ఈ ఏడాది సుమారు మండలంలో 500 ఎకరాలు సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. వచ్చే ఖరీఫ్‌లో బొప్పాయిని సాగు చేసేందుకు రైతులు ముందుకు రావడం లేదు.

మాజీ సైనికులను ఆదుకుంటున్న ప్రభుత్వం

కంభం, మే 23 (ఆంధ్రజ్యోతి): పదవీ విరమణ చేసిన మాజీ సైనికుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల సంక్షేమ పథకాలు ఇచ్చి ఆదుకుంటుందని మాజీ బ్రిగేడియన్ సైనిక వెల్ఫేర్ ఆఫీసర్ వి.వెంకటరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన కంభంకు వచ్చిన సందర్భంగా మాజీ సైనికుల కుటుంబాలలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన గొట్టమిల్లు గ్రామానికి చెందిన గొట్టం బాబూరావు కుటుంబానికి సైనిక సంక్షేమ పతాక నిధి నుంచి లక్ష రూపాయల చెక్కును అందచేశారు. అనంతరం వారి పిల్లల చదువులకు అవసరమైన స్కాలర్‌షిప్‌లను అందచేస్తామని హామీ ఇచ్చారు. కంభం మాజీ సైనికుల అధ్యక్షులు శెట్లం వేణుగోపాల్ మాట్లాడుతూ మాజీ సైనికులకు ఇంటి పన్ను ఎలాంటి శరతులు లేకుండా మినహాయింపు ఇవ్వాలని, రేషన్‌కార్డులతో సంబంధం లేకుండా రాష్ట్ర సంక్షేమ పథకాలు అందచేయాలన్నారు. దీనిపై స్పందించిన వెంకటరెడ్డి సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తామన్నారు. కంభం మాజీ సైనికుల సొంత విరాళాలతో ఏర్పాటు చేసుకున్న కంటైనర్ ఆఫీసును పరిశీలించి ప్రభుత్వం అందచేస్తున్న పథకాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి పుల్లయ్య, పోలయ్య, పరశురాం, శ్రీనివాసులు, చాంద్‌భాషా తదితరులు పాల్గొన్నారు.

పొగాకు రైతుల వివరాల నమోదు

ముండ్లమూరు, మే 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలుగ్రామాల్లో రైతులు సాగుచేసిన నల్లబర్లి పొగాకు రైతుల వివరాలను మండల వ్యవసాయ అధికారి ఎండీ ఫరూక్ శుక్రవారం సేకరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులు పండించిన పొగాకు కొనుగోలు చేసేందుకు వారివివరాలు నమోదు చేశారు. రైతు సేవా కేంద్రం సిబ్బందికి రైతులు తమ వివరాలు ఇచ్చి నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఆంజనేయులు, ప్రదీప్, నరేంద్రం తదితరులు పాల్గొన్నారు.



ఉష్ణోగ్రత (అంచనా)

24-5-2025	గరిష్ఠం	కనిష్ఠం
గుంటూరు	35	27
తెనాలి	35	28
నరసరావుపేట	37	27
బాపట్ల	34	28
రెంటచింతల	35	27
చీరాల	34	28

ఉద్యోగాలంటూ.. వసూళ్లు

- ఏ శాఖలో కావాలన్నా ఇప్పిస్తామంటూ వల
- గుంటూరు కేంద్రంగా ఓ ముఠా ఘరానా మోసం
- నకిలీ అపాయింట్‌మెంట్ లెటర్లు.. ఐడీ కార్డులతో సిద్ధం
- విద్యార్హత లేకున్నా సర్టిఫికెట్లు ఇస్తామని అదనంగా దోపిడీ
- తెనాలి మండలంలో బాధితుల వ్యవహారంతో మోసం వెలుగులోకి
- గుంటూరు, బాపట్ల, పల్నాడు, కృష్ణా జిల్లాల్లో పెద్దఎత్తున వసూళ్లు



రెవెన్యూలో కావాలా? రిజిస్ట్రార్ ఆఫీస్‌లో కావాలా? పౌరసరఫరాల శాఖలో కావాలా? యూనివర్సిటీలో కావాలా? లేక సెక్రటరియేట్‌లో కావాలా? మీకు ఏ డిపార్ట్‌మెంటులో కావాలంటే ఆ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం ఇప్పిస్తాం. అంతే కాదు.. మీకు సరైన విద్యార్హత లేకపోయినా పర్వాలేదు.. పెద్దగా చదువు కోకున్నా ఇబ్బంది లేదు. మీ ఉద్యోగానికి కావాల్సిన అన్ని సర్టిఫికెట్లూ మేమే ఇస్తాం. కాకపోతే రేటు కొంచెం ఎక్కువవుతుందంతే.

- ఈ మాటలు వింటుంటే వెంకీ సినిమాలో కృష్ణభగవాన్ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ రవితేజా బృందాన్ని మోసం చేసేందుకు చెప్పిన సినిమా డైలాగులు గుర్తొస్తున్నాయి కదూ! ఇదే తరహాలో గుంటూరు కేంద్రంగా ఓ ముఠా ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ రూ.లక్షల్లో వసూలు చేస్తోంది. ఉద్యోగాన్ని బట్టి రూ.6 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఇప్పటి వరకు రూ.కోట్లలో వసూలు చేసిందని సమాచారం. నకిలీ సర్టిఫికెట్లు కావాల్సి వస్తే వారి దగ్గర రూ.లక్ష నుంచి రూ.3 లక్షల వరకు అదనంగా దోచేసింది. తెనాలికి చెందిన ఓ వ్యాపారి తమ ఇద్దరు పిల్లల ఉద్యోగాల కోసం డబ్బు ఇచ్చి, మోసపోయానని గుర్తించి పోలీసులను ఆశ్రయించడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.

భజనలకు వచ్చి వల

ఈ ముఠాలోని ఓ వ్యక్తి తెనాలి మండలం అంగలకుదురులో అయ్యప్ప భజనలకు వచ్చి, స్థానికులతో పరిచయం పెంచుకుని ఒకరిద్దరికి వలవేసి, వారిని నమ్మించాడు. మొదట్లో వారికి ఉద్యోగం వచ్చిందంటూ, విశాఖ జిల్లాలో వీఆర్వో ట్రైనింగ్ అనిచెప్పి కొన్ని రోజులు అక్కడకు పంపాడు. తర్వాత ఉద్యోగం కావాల్సిన ప్రాంతంలో వేసేలా చూస్తామని నమ్మించాడు. రెండు, మూడు నెలలు జీతం కూడా వారి ఖాతాలకు వేశారు. దీంతో మిగిలిన వారు నమ్మేశారు. దీంతో అంగలకుదురులోనే 9 మంది వారి వలకు చిక్కితే, తెనాలిలో నలుగురు, కృష్ణా జిల్లాలో ముగ్గురు, బాపట్ల జిల్లాలో ఇద్దరు, ప్రకాశం, మరికొన్ని జిల్లాలకు చెందిన వీరి బంధువులు కలిపి మొత్తం 19 మంది ఇప్పటి వరకు ఈ ముఠా బాధితులని సమాచారం. ఇంకా బయటకు తెలియకుండా మోసపోయినవారు ఎందరున్నారనేది తెలియాల్సి ఉంది.


ACHARYA NAGARJUNA UNIVERSITY
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం
Accredited by NAAC with 'A' Grade
NH16, Nagarjuna Nagar Guntur, Andhra Pradesh - 522510
APPOINTMENT ORDER
Date : 12/05/2025

నాగార్జున యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ సంతకంతో హిందూ కళాశాలలో ఉద్యోగం ఇస్తున్నట్టు బాధితునికి అందించిన నకిలీ అపాయింట్‌మెంట్ లెటర్

తెనాలి, మే 23 (ఆంధ్రజ్యోతి): ఓ క్రషర్ ఉద్యోగి, జిమ్ ట్రైనర్, మెడికల్ రిప్రజంటేటివ్, ఓ డెయిరీలో ఉద్యోగి, న్యాయవాదినని చెప్పుకునే ఓ మహిళతోపాటు మరికొందరు ఒక ముఠాగా ఏర్పడి ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగులను ముంచేస్తున్నారు. గుంటూరు కేంద్రంగా ఈ ముఠా గుంటూరు, బాపట్ల, పల్నాడు, కృష్ణా జిల్లాల్లో పలువుర్ని మోసం చేసింది. చదువు పూర్తిచేసుకుని, ఉద్యోగాల వేటలో ఉన్న యువతే లక్ష్యంగా ఈ ముఠా చెలరేగిపోయింది. యువకులను, వారి తల్లిదండ్రులను నమ్మించి రూ.కోట్లలో దోచేసింది. పిల్లలు ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడతారనే ఆశతో మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారు అప్పులు తెచ్చిమరీ వీరికి చెల్లించారు. వారి నుంచి రూ.50వేల నుంచి రూ.లక్ష వరకు మాత్రమే అకౌంట్ ద్వారా వేయించుకుని, మిగిలిన మొత్తాలను నగదు రూపంలోనే తీసుకోవడం వీరి ప్రత్యేకత. భవిష్యత్‌లో వీరి బండారం బయటపడితే, తీసుకున్నది తక్కువ మొత్తాలేనని చెప్పి, తప్పుకునేందుకు ఇలా చేశారని తెలుస్తోంది. ఈ ముఠాలోని వారు పది, ఇంటర్, డిగ్రీ, ఒకేషనల్ కోర్సులు, చివరకు ఇంజనీరింగ్ సర్టిఫికెట్లు కూడా ఇప్పిస్తామంటూ నగదు దోచుకున్నారని బాధితులు చెబుతున్నారు. నిరుద్యోగులను దోచేసిన ఈ ముఠాలోని వ్యక్తులపై తెనాలి పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసి రోజులు కూడా గడవకుండానే మరో ఘరానా మోసం వెలుగుచూసింది. అయితే కూటమి నాయకుడు ఒకరు వారిని పట్టుకుని మోసాల (మిగతా 6వ పేజీలో)



తీరని శోకం



- రహదారులపై రక్తపుటేర్లు
- విషాదాలు నింపిన రోడ్డు ప్రమాదాలు
- ప్రకాశం జిల్లాలో స్టూవర్టుపురం వాసులు ఆరుగురి మృతి
- ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు.. వెంటవెళ్లిన స్నేహితులూ..
- చిలకలూరిపేటలో ఓ ఫొటోగ్రాఫర్.. తుళ్లూరులో ఓ బాలుడు దుర్మరణం
- పెదనందిపాడు సమీపంలో హెడ్‌కానిస్టేబుల్.. అంగలకుదురులో యువకుడు..

వేర్వేరు ప్రమాదాల్లో పది మంది దుర్మరణం

రోడ్డెక్కిన వారు ఇళ్లకు చేరలేదు. శుక్రవారం వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో పది మంది మృతి చెందారు. దీంతో ఆయా కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయాయి. అతివేగం.. నిద్రమత్తు... అజాగ్రత్తలు.. పది మందిని రోడ్లు మింగేశాయి. వ్యక్తిగత పనులకు వెళ్తూ ముగ్గురు.. స్నేహితులు రమ్మన్నారని తోడు వెళ్లి ముగ్గురు.. రైల్లో వస్తున్న స్నేహితుడ్ని తీసుకు వచ్చేందుకని వెళ్తూ.. బతుకుతెరువు వేటలో ఓ ఫొటోగ్రాఫర్.. విధుల నిమిత్తం వెళ్లూ ఓ హెడ్‌కానిస్టేబుల్.. గ్రావెల్ లారీ వేగానికి ఓ బాలుడు అశువులు బాశారు. ప్రకాశం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో స్టూవర్టుపురానికి చెందిన ఆరుగురు మృతి చెందగా వారిలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఉండటంతో బంధువులతో పాటు గ్రామస్తులు విషాదంలో మునిగిపోయారు. తుళ్లూరులో గ్రావెల్ టిప్పర్ బలితీసుకున్న ఘటనలో తమకు చేదుడుగా ఉంటున్న ఒకేఒక కుమారుడు మృతితో తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమవుతున్నారు.

బాపట్ల, చీరాల, పెదనందిపాడు, తెనాలిరూరల్, చిలకలూరిపేట, తుళ్లూరు, మే 23 (ఆంధ్రజ్యోతి): నిర్లక్ష్యపు డ్రైవింగ్ ఆరుగురిని బలితీసుకోగా బాపట్ల మండలంలోని స్టూవర్టుపురాన్ని విషాదంలో నింపింది. ప్రకాశం జిల్లా కొమరోలు మండలం తాటిచెర్లమోటు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో స్టూవర్టుపురానికి చెందిన ఓ కుటుంబంలో తల్లి, కొడుకు, కూతురితో పాటు వారి వెంట వెళ్లిన ముగ్గురు స్నేహితులూ మృతి చెందారు. కుమారుడికి అన్నప్రాశన చేసిన మరుసటి రోజే తండ్రి మృత్యువాత పడడం ఓ విషాదమైతే ప్రమాదంలో తల్లిని కోల్పోయి గాయాలతో ఇద్దరు పిల్లలు రోధించడం చూపరులను కలచివేసింది. స్టూవర్టుపురానికి చెందిన ఏడుగురు శుక్రవారం సాయంత్రం నంద్యాల జిల్లా డోన్‌కు వ్యక్తిగత పనుల నిమిత్తం కారులో వెళ్లారు. అక్కడ పని ముగించుకుని శనివారం ఉదయం స్టూవర్టుపురానికి అదే కారులో వారంతా తిరిగి వస్తుండగా మార్గమధ్యలో స్టూవర్టుపురానికి చెందిన భవాని తోడైంది. దీంతో మొత్తం ఎనిమిది మందితో వేగంగా వెళ్తున్న కారు తాటిచెర్లమోటు వద్ద ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టింది. దీంతో సగంభాగం లారీ కిందకు వెళ్లిపోవడంతో కారును బయటకు తీయడానికే దాదాపు గంట పాటు శ్రమించాల్సి వచ్చింది. కారులోని ఒకే కుటుంబానికి చెందిన గజ్జెల అంకాలు(45), నరసింహ(23), మొగిలి భవాని(22), స్నేహితులైన గజ్జెల జోసఫ్(25), బచ్చుల సన్నీ(27), కారు నడుపుతున్న కర్రెద్దుల దివాకర్(24) అక్కడికక్కడే మృతి చెందారు. భవాని పిల్లలు శిరీష, సిద్ధులు గాయాలతో బయటపడ్డారు. అతి వేగానికి తోడు నిద్రమత్తు వల్లే ఘోరం జరిగినట్లు పోలీసులు చెబుతున్నారు.

అన్నప్రాసన తర్వాత రోజే తండ్రి..

మృతి చెందిన గజ్జెల నరసింహకు వివాహమైన (మిగతా 6వ పేజీలో)

బహిరంగ మద్యపానంపై ఉక్కుపాదం



51 మందిపై కేసులు : ఎస్పీ తుషార్‌డూడి

బాపట్ల, మే 23 (ఆంధ్రజ్యోతి): బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగే వారిపై ఉక్కుపాదం మోపుతామని ఎస్పీ తుషార్‌డూడి హెచ్చరించారు. నేరాల నియంత్రణ, చట్టవ్యతిరేక అసాంఘిక కార్యకలాపాల కట్టడే లక్ష్యంగా తీసుకుంటున్న చర్యల్లో భాగంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న 51మందిని పట్టుకుని కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. మద్యం మత్తులో ఉన్న వారి వల్ల అసాంఘిక ఘటనలు, నేరాలు చోటు చేసుకునే అవకాశం ఉందన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపటం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అసాంఘిక చట్టవ్యతిరేక కార్యకలాపాలు కట్టడి లక్ష్యంతో నిఘా కోసం డ్రోన్‌లను వినియోగిస్తున్నామన్నారు. అసాంఘిక కార్యకలాపాల సమాచారంపై ప్రజలు టోల్‌ఫ్రీ నెంబరు 100, 112కు కాల్ చేసి చెప్పాలన్నారు.

జూనియర్ లెక్చరర్లకూ.. స్థానచలనం

- బదిలీల షెడ్యూల్ జారీ చేసిన ప్రభుత్వం
- ఇంటర్ కళాశాలల్లోని నాన్ టీచింగ్ స్టాఫ్‌కూ..

గుంటూరు(విద్య), మే 23 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పని చేసే అధ్యాపకులు, నాన్‌టీచింగ్ ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు షెడ్యూల్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. శుక్రవారం నుంచి బదిలీల ప్రక్రియను ఇంటర్ బోర్డు అధికారులు ప్రారంభించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. దీంతో ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధి లోని 23 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో బదిలీల కోలాహలం నెలకొంది. ఆయా కళాశాలల్లో దాదాపు 500 మందికిపైగా పని చేస్తుండగా వారందరూ నిర్దేశించిన నిబంధనల ప్రకారం బదిలీల కోసం దరఖాస్తు చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. నిర్దేశించిన సమాచారం మాత్రమే అధ్యాపకులు, ప్రిన్సిపాల్, నాన్ టీచింగ్ సిబ్బంది అప్‌లోడ్ చేయాలని అందుకు విరుద్ధంగా బదిలీలకు దరఖాస్తు చేసుకుంటే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తు ప్రక్రియలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలు పరిష్కరించేందుకు గుంటూరు లోని ఆర్జేడీ కార్యాలయంలో ఏర్పాట్లు చేశారు. ఈ నెల 27 నుంచి 29 వరకు వెబ్ ఆప్షన్స్ ద్వారా బదిలీలు కోరుకోవచ్చని, 31న అర్హులైన వారికి నియామక పత్రాలు అందజేస్తామని బోర్డు అధికారులు తెలిపారు. ఎంతమందికి స్థానచలనం అయ్యేది ఈ నెల 31 తేదీ తర్వాత తెలుస్తుందని ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల సంఘ నాయకులు తెలిపారు.



బర్లీకి పరిష్కారం దొరికేనా..?



- ప్రభుత్వం కొంతైనా సేకరిస్తేనే లబ్ధి
- నేడు రైతులతో మార్టూరులో కీలక సమావేశం
- హాజరు కానున్న మంత్రి అచ్చెన్నాయుడు, క్యాబినెట్ సబ్ కమిటీ
- కంపెనీలకు ఆదేశాలతో సరిపెడతారా.. ప్రత్యామ్నాయం చూపెడతారా
- నాలుగు జిల్లాల పరిధిలోని రైతుల వద్దే 5.06 లక్షల క్వింటాళ్ల పొగాకు

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

సరైన ధర లేక.. కంపెనీల సహాయ నిరాకరణ.. అమలు కాని ప్రభుత్వ ఆదేశాలు.. దళారుల దోపిడీతో.. బర్లీ పొగాకు రైతులు అల్లాడిపోతున్నారు. బాపట్ల, గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల పరిధిలో ఇప్పటికే దిగుబడి వచ్చి ఉన్న 5.06 లక్షల క్వింటాళ్ల బర్లీ పొగాకు రైతుల వద్ద నిల్వ ఉంది. దీనిని ఎలా అమ్ముకోవాలో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారు. పలు ప్రాంతాల్లో బర్లీ రైతులు రోడ్డెక్కి ధర్నాలు కూడా చేస్తున్నారు. రైతులకు మేలు చేసేందుకు 40 రోజులుగా ప్రభుత్వం నుంచి ప్రయత్నాలు జరుగుతున్నా క్షేత్రస్థాయిలో ఆశించిన ఫలితాలు మచ్చుకైనా కనబడడం లేదు. తాజాగా జరిగిన క్యాబినెట్ సమావేశంలో బర్లీ పొగాకును క్వింటాల్‌కు రూ.12,500 కొనుగోలు చేయాలని కంపెనీలను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈ నేపథ్యంలో శనివారం బాపట్ల జిల్లా మార్టూరులోని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుతో పాటు మంత్రులు గొట్టిపాటి రవికుమార్, నిమ్మల రామానాయుడు, డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి ఆధ్వర్యంలో రైతులతో సమావేశం కానున్నారు. ఈ సమావేశం ద్వారా అయినా తమ బాధలు తీరాలని బర్లీ రైతులు ఆశిస్తున్నారు. ఈ సమావేశంలో పొగాకు కంపెనీల ప్రతినిధులు కూడా పాల్గొంటారు. ఈ క్రమంలో కంపెనీలు నికరంగా తీసుకునే పరిమాణం ఎంతన్నదానిపై ప్రభుత్వం స్పష్టత తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఇప్పటికే క్రాప్ హాలిడే ప్రకటించడంతో వచ్చే ఏడాది డిమాండ్‌కు అనుగుణంగా కంపెనీలు కొనుగోళ్లు జరపాలంటున్నారు. కంపెనీల కొనుగోళ్లను నమ్ముకుంటే రైతులకు న్యాయం జరిగే అవకాశాలు కనబడం లేదు. అరకొరగా కంపెనీలు కొంటున్నా నాణ్యత ఉన్నవాటి వైపే మొగ్గుచూపుతున్నారు. ఈ పరిస్థితుల్లో రైతులకు న్యాయం జరగాలంటే ప్రభుత్వం కూడా రంగంలోకి దిగి మార్క్‌ఫెడ్ లాంటి సంస్థల ద్వారా సేకరణ జరిపితేనే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందనేది రైతు సంఘాల అభిప్రాయం.

కంపెనీల సహాయ నిరాకరణ..

బర్లీ పొగాకును కొనాలని ప్రభుత్వం గడచిన నాలుగు వారాలుగా కంపెనీలను ఆదేశిస్తున్నా క్షేత్రస్థాయిలో అవి అమలు కావడంలేదు. పైగా నాణ్యత ఉన్న రకాలను మూడు, నాలుగు వలుపులుగా పరిగణించి మొదటి రెండు రకాలకు చెందిన 60 శాతం మాత్రమే కొనుగోళ్లకు ఆసక్తి చూపుతున్నాయి. పది క్వింటాళ్ల పరిమాణానికి దాదాపు మూడు క్వింటాళ్లు ఎలిమినేషన్ చేయడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు ప్రైవేటు ట్రేడర్స్‌ను రంగంలోకి దించి కంపెనీలు వద్దనుకున్న పొగాకును క్వింటాల్‌కు మూడు నుంచి నాలుగు వేలు చెల్లించి కొంటున్నారు. ధర దక్కడంపై ఓపిక నశించిన రైతులు అయినకాడికి తెగనమ్ముకుంటున్నారు. ఈ పొగాకును వారు తిరిగి కంపెనీలకే మరో వెయ్యి లాభాన్ని చూసుకుని అమ్ముకుంటున్నారు.

రిజర్వాయర్‌లో చేపల చెరువుల గుర్తింపు

- ఆంధ్రజ్యోతి వార్తతో స్పందించిన అధికారులు
- పరిశీలించిన ఒంగోలు ఆర్డీవో, మున్సిపల్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు

అద్దంకి, మే 23 (ఆంధ్రజ్యోతి): గుండ్లకమ్మ రిజర్వాయర్‌లో ఉన్న చేపల చెరువులను ప్రకాశం జిల్లా అధికారుల బృందం పరిశీలించింది. ఆంధ్రజ్యోతి శుక్రవారం సంచికలో 'గుండ్లకమ్మలో.. చేపల చెరువులు.. రిజర్వాయర్ లోకి కలుషిత నీరు' అని ప్రచురితమైన కథనంపై అధికారులు స్పందించారు. ఈ క్రమంలో శుక్రవారం ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్న, కార్పొరేషన్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఈఈ సంజయ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ బాలశంకర్, గుండ్లకమ్మ ప్రాజెక్టు ఈఈ చంద్రయ్యలతో పాటు పలువురు అధికారులు శుక్రవారం చేపల చెరువులను పరిశీలించారు. ఈ చెరువుల్లో చేపల పెంపకానికి చికెన్ వ్యర్థాలు వినియోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. చెరువుల్లో రంగు మారి దుర్వాసన వెదజల్లుతున్న కలుషిత నీటిని రిజర్వాయర్‌లోకి వదులుతున్నట్లు నిర్ధారించారు. చేపల చెరువులపై నివేదికను ప్రకాశం, బాపట్ల జిల్లాల కలెక్టర్లకు పంపుతామని ఆర్డీవో లక్ష్మీప్రసన్న తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రామ్మోహన్, మద్దిపాడు, కొరిశపాడు ఏఈలు బాబు, కాలేషా, తదితరులు ఉన్నారు.


చెరువులను పరిశీలిస్తున్న ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్న, కార్పొరేషన్ అధికారులు

అవీ.. ఇవీ..

కుటుంబ కలహాలతో భార్య ఆత్మహత్య

ఈపూరుపాలెం(చీరాల), మే 23 (ఆంధ్రజ్యోతి) : కుటుంబ కలహాలతో భార్య ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని ఈపూరుపాలెం స్టేషన్ పరిధిలో చోటుచేసుకొంది. ఈపురుపాలేనికి చెందిన జెన్ని నవ్యజ్యోతి(32) ప్రస్తుతం బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తోంది. భర్తది బాపట్ల కాగా, వీరికి యేడాది పాప ఉంది. ప్రస్తుతం వీరు ఈపురుపాలెంలో ఉంటున్నారు. వీరి ఇద్దరి మధ్య సఖ్యత లేక కొంతకాలంగా వివాదాలు జరుగుతున్నాయి. ఈక్రమంలో పుట్టింటిలో శుక్రవారం మధ్యాహ్నం నవ్యజ్యోతి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్రవాహనదారునికి గాయాలు

కారు ఢీకొనడంతో ఘటన

మార్టూరు,మే23(ఆంధ్రజ్యోతి): కారుఢీకొని ద్విచక్రవాహనదారుడిని గాయాలైన ఘటన మండలంలోని కోనంకి వద్ద జాతీయ రహదారిపై పెట్రోలు బంకు సమీపంలో గుంటూరువైపు చోటుచేసుకొంది. ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ద్విచక్రవాహనంపై వెళుతున్న షేక్ నజీర్ అనే యువకుడ్ని శుక్రవారం వెనుక నుండి కారు ఢీకొట్టింది. దీంతో నజీరుకు తీవ్రగాయాలు కాగా, 108 వాహనంలో చిలకలూరిపేటలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పల్నాడు జిల్లా బొప్పూడి గ్రామానికి చెందిన నజీర్ వ్యక్తిగత పనులు నిమిత్తం ఒంగోలు వెళ్లి వస్తున్నాడు. పులివెందుల నుండి రాజమండ్రి వెళుతున్న కారు ఢీ కొంది. మొబైల్ పోలీసులు ఘటనా స్థలానికి వచ్చిరోడ్డు పైన ఉన్న కారును తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

ట్రాక్టర్ ను వెనుక నుండి ఢీ కొని మోటార్‌సైకిలిస్టు మృతి

అద్దంకి, మే23(ఆంధ్రజ్యోతి): ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీ కొని మోటార్‌సైకిలిస్టు మృతిచెందిన ఘటన మండలంలోని తిమ్మాయపాలెం ఇటుకబట్టీల వద్ద శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు ముండ్లమూరు మండలం తూర్పు కంభంపాడుకు చెందిన కాట్రగడ్డ వెంకటేశ్వర్లు(57) అద్దంకి పట్టణంలోని పాలడెయిరీలో పనిచేస్తున్నాడు. శు క్రవారం రాత్రి మోటార్‌సైకిల్‌పై అద్దంకి వైపు వస్తూ శంకరాపురం- తిమ్మాయపాలెం మధ్య ఇటుక బట్టీల వద్ద ముందు వెళ్తున్న పొగాకు చెక్కుల ట్రాక్టర్‌ను వెనుక నుండి ఢీ కొన్నాడు. ఈ ప్రమాదంలో వెంకటేశ్వర్లు అక్కడి కక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలాన్ని సీఐ సుబ్బరాజు పరిశీలించారు.

అహల్యాబాయి విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

● కలెక్టర్‌కు బీజేపీ నాయకుల విజ్ఞప్తి



కలెక్టర్ అన్సారియాకు బొకే అందజేస్తున్న నాయకురాలు

ఒంగోలు కలెక్టరేట్, మే 23 (ఆంధ్రజ్యోతి): రాజమాత అహల్యాబాయిహోల్కర్ విగ్రహాన్ని ఒంగోలులో ఏర్పాటు చేసేందుకు స్థలం కేటా యించాలని అమ్మా ఫౌండేషన్, మహిళా మో ర్చా జిల్లా ప్రధానకార్యదర్శి బి.విజయరావు కో రారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ తమీమ్ అన్సారియాను కలిసి ఈ మేరకు విన తిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ మహిళా మూర్తులకు స్ఫూర్తిదాయకమైన నాయకురాలు రాజమాత అహల్యాబాయిహోల్కర్ అని, ఆమె చేసిన సేవ లను భావితరాలకు తెలిసే విధంగా విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు అవకాశం కల్పించాలని కో రారు. కార్యక్రమంలో బీజేపీ మీడియా కన్వీనర్ ధనిశెట్టి రాము, జిల్లా కార్యదర్శి తీగల సత్యవతి, దేవరపల్లి శ్రీలక్ష్మి, బీజేపీ ధార్మికసెల్ కన్వీ నర్ సీతారామయ్య, విశ్వహిందూ పరిషత్ ప్ర ముఖులు సోమా సుబ్బారావు, ఈమని బలరాం తదితరులు పాల్గొన్నారు.

రీసర్వేలో అవకతవకలకు తావివ్వొద్దు

● జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ



రీసర్వే పక్రియను పరిశీలిస్తున్న జేసీ గోపాలకృష్ణ

పామూరు, మే 23 (ఆంధ్రజ్యోతి): రీసర్వేలో ఎలాంటి వివాదాలకు అవకాశం లేకుండా పకడ్బందీగా చేయాలని జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ సూచించారు. శుక్రవారం పామూరు మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యాటించారు. ముందుగా నుచ్చుపొద గ్రామ సచివాలయాలన్ని ఆ కస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది హాజరు రికార్డులను పరి శీలించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ ప్రజలకు అందుబాటు లో ఉండి ప్రభుత్వ సేవలను అందించాలన్నారు. రైస్ కార్డులో సభ్యుల న మోదు పక్రియకు చివరితేది అంటూ ఏమిలేదన్నారు. ప్రజల నుంచి ఫి ర్యాదులొస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పామూరు ప ట్టణంలోని విరువూరు రోడ్డులో పర్యటించారు. 1995లో విరువూరు రోడ్డు ని ర్మాణంలో 40 సెంట్ల వ్యవసాయ భూమి కోల్పోయామని, నష్టపరిహా రం ఇప్పించి ఆదుకోవాలని కోరుతూ షేక్ హజీగౌస్ అనే వ్యక్తి హైకోర్టు ను ఆశ్రయించాడు. కోర్టు ఆదేశాల మేరకు జేసీ పర్యటించి రికార్డులను పరిశీలించి బాధితుడితో మాట్లాడారు. ప్రస్తుతం మార్కెట్ విలువ ప్రకారం నెల రోజుల్లో నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని జేసీ హామీ ఇచ్చారు. తదనంతరం బుక్కాపురం గ్రామ పంచాయతిలో జరుగుతు న్న భూముల రీసర్వేను పరిశీలించి తగు సూచనలు చేశారు. కార్యక్రమాల్లో త హసీల్దార్ బీవీ.రమణారావు, మండల సర్వేయర్ స్వప్న, వీఆర్వోలు సరస్వ తి, కేసీ వెంకటస్వామి, మండ్ల శ్రీను, విలేజ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

మంచినీటి సమస్యను పరిష్కరించాలి

ఒంగోలు కలెక్టరేట్, మే 23 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు నగరంలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా ప్రక్రియ లోపాలను సరిచేసి మూడు రోజులకు ఒకసారి తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సీపీఎం నగర కార్యదర్శి చీకటి శ్రీని వాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నగరంలో సుమారు 50 కాలనీల్లో తాగునీటి సరఫరా లేనందున ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తు న్నట్లు తెలిపారు. కాలనీల్లో ప్రజలు గుక్కెడు నీటి కోసం ఇబ్బందులు పడుతు న్నారని, అందువల్ల నీటి సమస్యను పరిష్కరించేలా నగర పాలక సంస్థ అధికా రులు చర్యలు తీసుకోవాలని కోరారు.

కార్డుల కేటాయింపులో హేతుబద్ధత ఏదీ..?

జూన్ నుంచి దుకాణంలో బియ్యం పంపిణీ



అద్దంకి పట్టణం వ్యూ

అద్దంకి, మే 23 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వంలో రేషన్ సరుకులు పొందేందుకు వచ్చే వాహనాల కోసం కళ్లుకాయలు కాసేలా ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉండేది. ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి ఉండేది. ఈ నేపథ్యంలో అస్తవ్యస్థంగా ఉన్న రేషన్ పంపిణీని గాడిన పెట్టేందుకు టీడీపీ ప్రభుత్వం పాత విధానాన్నే అమల్లో పెట్టింది. దీంతో కార్డుదారులు తమకు వీలు ఉన్న సమయంలో రేషన్ సరుకులు తెచ్చుకునే వెసులుబాటు కలగనుంది. అయితే ప్రస్తుతం కొత్తకార్డులు ఇస్తున్న నేపథ్యంలో హేతుబద్ధంగా కార్డులు కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు.

నియోజకవర్గంలో మొత్తం 219 రేషన్ షాపులు ఉండగా సుమారు 91 వేల రేషన్ కార్డులున్నాయి. మండలాల వారీగా పరిశీలిస్తే అద్దంకి పట్టణంలో 18, మండలంలో 40 షాపులలో కలిపి 25,774 కార్డులు, బల్లికురవ మండలంలో 41 షాపులలో 17,154 కార్డులు పంగులూరు మండలంలో 34 షాపులలో 14,896 కార్డులు, కొరిశపాడు మండలంలో 43 దుకాణాలలో 14,637, సంతమాగులూరు మండలంలో 43 దుకాణాలలో 18,730 రేషన్‌కార్డుదారులకు రేషన్ సరుకులు పంపిణీ చేయాల్సి ఉంది. గ్రామీణ ప్రాంతాలలో ఒక్కో గ్రామానికి ఒకటి నుంచి మూడు దుకాణాల ఏర్పాటుకు మాత్రమే అవకాశం ఉంది. పట్టణ ప్రాంతాల్లో పరిస్థితి వేరుగా ఉంది. అద్దంకి పట్టణంలో 18 రేషన్‌షాపులు ఉండగా, సుమారు 10,500 రేషన్ కార్డులు ఉన్నాయి. అద్దంకి పట్టణంలో ఇప్పటి వరకు ఉన్న రేషన్ షాపులను పరిశీలిస్తే నాలుగైదు షాపులు దగ్గర దగ్గరగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో కొన్ని ప్రాంతాలలో అందుబాటులో అసలు రేషన్ దుకాణాలు లేక కార్డుదారులు దూరం వెళ్లి తీసుకోవాల్సిన పరిస్థితి. ప్రధానంగా అత్యధిక శాతం పేద ప్రజలు ఉన్న మౌలానగర్, గరటయ్య కాలనీ, రాజీవ్‌కాలనీ, శ్రీరామ్‌నగర్ కాలనీ, రామకృష్ణాపురం తదితర ప్రాంతాలలో అందుబాటులో రేషన్ దుకాణాలు లేవు. గాంధీబొమ్మ సెంటర్ పరిసర ప్రాంతాలలోనే ఎక్కువ రేషన్ దుకాణాలు కేంద్రీకృతమై ఉన్నాయి. ఈ నేపథ్యంలో దూర ప్రాంతాల నుంచి ఆయా దుకాణాలకు వచ్చి తీసుకు వెళ్ళాల్సిన పరిస్థితి. గతంలో కార్డుల కేటాయింపు కూడా హేతు బద్ధంగా లేకుండా కేటాయించారు. దీంతో సమస్య ఉత్పన్నమైంది.

వచ్చే నెల నుంచి రేషన్‌దుకాణాల నుంచే సరుకులు పంపిణీ చేయనున్న నేపథ్యంలో రేషన్‌దుకాణాలు అన్ని ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అదేసమయంలో సమీపంలో ఉన్న షాపుకు మాత్రమే ఆయా ప్రాంతాలలో ఉన్న కార్డులు కేటాయిస్తే కార్డుదారులకు మరింత ప్రయోజనంగా ఉంటుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ప్రారంభంలోనే రేషన్‌షాపులు ఏర్పాటు, ఆయాదుకాణాలకు కార్డుల కేటాయింపులో హేతుబద్ధత పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కొప్పోలులో 28 నుంచి నాటిక పోటీలు

● బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే దామచర్ల



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జనార్దన్, లైవ్‌స్టాక్ కార్పొరేషన్ చైర్మన్ రియాజ్

ఒంగోలు కల్చరల్, మే 23(ఆంధ్రజ్యోతి): కొప్పోలులో ఈ నెల 28వ తేదీ నుంచి కొప్పోలు కల్చరల్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాటిక పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు కాట్రగడ్డ రఘుపతి తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని ఒంగోలులో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రఘుపతి మాట్లాడుతూ కొప్పోలు కళాపరిషత్ 7వ వార్షికోత్సవం, నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా ఈనెల 28 నుంచి వచ్చే 1వ తేదీ వరకు ప్రతిరోజు రాత్రి 8 నుంచి 12 గంటల వరకు నాటిక పోటీలు నిర్వహించటానికి ఏర్పాట్లు చేశామన్నారు. ఈ పోటీలను వీక్షించటానికి వచ్చే మహిళలకు చీరలు బహుమతిగా ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రముఖ రంగస్థల నటి సురభి ప్రభావతిని సన్మానించనున్నట్లు చెప్పారు. అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పారా రమేష్ మాట్లాడుతూ పోటీలలో పాల్గొనటానికి వచ్చే కళాకారులకు అన్ని వసతి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో లైవ్‌స్టాక్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ రియాజ్, అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ సాదినేని సురేష్ బాబు, ప్రధానకార్యదర్శి ఈదర బలరామయ్య, కోశాధికారి తాటిపర్తి పుల్లారెడ్డి, కార్యదర్శి దాసరి జయరావు, ఉన్నం నరసింహారావు, దివి రమేష్, గద్దల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియాది కీలక పాత్ర

● మంత్రి డాక్టర్ స్వామి

ఒంగోలు కలెక్టరేట్, మే 23 (ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడి యాది కీలక పాత్ర అని మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ. స్వామి అన్నారు. ఒంగోలు లోని ఎంఎస్ ఫంక్షన్‌హాలులో శుక్రవారం జరిగిన వర్కింగ్ జర్నలిస్ట్‌ఫెడరేషన్ జిల్లా మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుల అ శోక్‌రెడ్డి, ఎంఎంకొండయ్య, దర్శి ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి, వైపాలెం ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు, మేయర్ గంగాడ సుజాత, టీడీపీ జిల్లా అధ్యక్షుడు నూకసాని బా లాజీ, లైవ్‌స్టాక్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ రియాజ్, కంది రవిశంకర్, ఫెడరేషన్ నాయకులు పాల్గొన్నారు.

తీరని శోకం

(5వ పేజీ తరువాయి)

చాలా ఏళ్ల తర్వాత ఆరు నెలల క్రితమే సంంతానం కలిగింది. బంధువులను అందర్నీ పిలుచుకుని చీరాల మండల పరిధిలోని ఓ దేవాలయంలో శుక్రవారమే వేడుకగా అన్నప్రాసన కూడా జరిపించారు. మరుసటి రోజే ఈ ఘోరం జరగడంతో స్వాపర్తుపురంలోనే ఉన్న ఆయన భార్యతో పాటు బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. నరసింహ భార్యను ఓదార్చడం ఎవరివల్లా కావడం లేదు.

స్నేహితుల బలవంతంపై వెళ్లి..

నరసింహ డోన్ వెళ్లే క్రమంలో స్నేహితులు ముగ్గుర్ని రమ్మని పిలిచాడు. వీరిలో సన్నీ అనే యువకుడు వెళ్లడానికి తొలుత అయిష్టత చూపగా మిత్రుల బలవంతం మీద వెళ్లినట్లు తెలుస్తోంది. అవివాహితులైన జోసఫ్, సన్నీ, దివాకర్‌లను మృత్యువు కాటేయడంతో వారి కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. ఎబొనైజర్ దంపతులకు జోసఫ్ ఒక్కడే కుమారుడు. గ్రామంలో చిన్నపాటి ఫైనాన్స్ వ్యాపారం చేసుకుంటూ తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా నిలిచాడు. ఉన్న ఒక్క కుమారుడు మృతి చెందడంతో తల్లిదండ్రుల బాధ అంతాఇంతా కాదు. సన్ని తండ్రి మృతిచెందగా తల్లి వ్యవసాయ కూలీగా చిన్న పనులు చేసుకుంటూ ముగ్గురు పిల్లలను పెంచి పోషిస్తున్నది. పెద్దకుమారుడైన సన్ని రోడ్డు ప్రమాదంలో మృతితో ఆ తల్లి గుండెలవిసేలా రోదిస్తుంది. సన్నికి పెళ్లి చేద్దామనుకుంటుండగా ఈ సంఘటన జరగడం ఆ కుటుంబాన్ని కలిచివేసింది. గ్రామంలో ఏ కార్యక్రమం అయినా నలుగురు స్నేహితులు కలిసే ఉండేవారని మృత్యువులోనూ ఒకరికొకరు తోడుగా ఉండడం తలచుకుని గ్రామస్థులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

చెట్టును ఢీకొన్న కారు..

పెదనందిపాడు: గుంటూరు పర్చూరు మార్గంలో పెదనందిపాడు సమీపంలో గార్లపాడు డొంక వద్ద శుక్రవారం వేకువజామున చెట్టును కారు ఢీకొని బాపట్ల జిల్లా చీరాల పేరాల గొల్లపాలేనికి చెందిన కీర్తి వెంకటరాజు(52) మృతి చెందాడు. బాపట్లలో ఇంటిలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించే వెంకటరాజు చీరాలకు చెందిన స్నేహితుడైన దివ్వెల వెంకటసుబ్రహ్మణ్యంగుప్తాతో కలిసి కారులో వెలగపూడి సెక్రటరియేట్‌కు వెళ్లి తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో గార్లపాడు డొంక వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి చెట్టును ఢీకొట్టారు. దీంతో వెంకటరాజు అక్కడికక్కడే మృతిచెందాడు. గాయపడిన వెంకటసుబ్రహ్మణ్యంగుప్తాను ఏఎస్ఐ బాలశౌరి 108లో చీరాల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కుమార్తె స్వర్ణసింహాయాదవ్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ మధుపవన్ కేసు నమోదుచేశారు.

స్నేహితుడి కోసం వెళ్తూ..

తెనాలిరూరల్: రైలులో వస్తున్న తెనాలికి వస్తున్న స్నేహితుడ్ని తీసుకువచ్చేందుకు బైక్‌పై వెళ్తూ అంగలకుదురు గ్రామానికి చెందిన షేక్ సుభాని(24) అంగలకుదురు శివారులో రోడ్డుపై ఆగి ఉన్న లారీని ఢీకొన్ని మృతి చెందాడు. గురువారం అర్ధరాత్రి తర్వాత జరిగిన ప్రమాదంలో స్నేహితుడి కోసం వెళ్లి కానరానిలోకాలకు వెళ్లడంతో సుభాని కుటుంబ సభ్యులు, స్నేహితులు కన్నీటిపర్యంతమయ్యారు. అందరితో కలివిడిగా ఉండే సుభాని అనుకోని ప్రమాదంలో మృతి చెందడంతో గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి.

పెళ్లి ఫొటోలు తీసి వస్తూ..

చిలకలూరిపేట: పట్టణంలోని జాతీయ రహదారిపై గురువారం అర్ధరాత్రి జరిగిన ప్రమాదంలో నాదెండ్ల మండలం గణపవరానికి చెందిన జగ్గవరపు సంజయ్(22) అనే ఫొటోగ్రాఫర్ మృతి చెందాడు. పట్టణంలోని ఓ కల్యాణ మండపంలో పెళ్లి ఫొటోలు తీసి స్టూడియోకు వెళుతుండగా బైకు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని మృతి చెందాడు.

తల్లిదండ్రులకు చేదోడుగా ఉంటూ..

తుళ్లూరు(రాయపూడి): రాయపూడి నుంచి తుళ్లూరుకు గ్రావెల్ లోడుతో వస్తున్న టిప్పర్ ఢీకొని తుళ్లూరుకి చెందిన అంకం అభిషేక్(13) అనే బాలుడు మృతి చెందాడు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఏడో తరగతి పూర్తి చేసిన అభిషేక్ గేదెలు మేపుకుంటూ జీవనం సాగించే తల్లిదండ్రులకు చేదోడుగా ఉంటున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం రాయపూడి బంకులో మంచినీరు పట్టుకుని తిరిగి గేదెల వద్దకు వస్తుండగా టిప్పర్ ఢీకొట్టి బాలుడ్ని పది మీటర్ల మేర ఈడ్చుకుపోయింది. తల పొట్ట ఛిద్రం కావడంతో బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు, ఒక్కగానొక్క కుమారుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు బోరున విలపించారు.

ఉద్యోగాలంటూ.. వసూళ్లు

(5వ పేజీ తరువాయి)

గుట్టురట్టు చేశారు. వారి నుంచి నకిలీ సర్టిఫికెట్లు, అపాయింట్‌మెంట్ లెటర్లు, స్టాంపులు, నకిలీ ఐడీ కార్డులు పట్టుకోగలిగారు. అయితే ఈ వ్యవహారంలో ఎవరి పాత్ర ఎంతవరకు ఉందనేది తేలాల్సిఉంది.

వెలుగుచూసిన మోసాలు..

- అంగలకుదురుకు చెందిన ఓ యువకుడికి నాగార్జున విశ్వవిద్యాలయం ముద్రలున్న లెటర్ పేపర్‌పై కంప్యూటర్ డివిజన్‌లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగమని అపాయింట్‌మెంట్ లెటర్‌ను కూడా పంపారు. నిజంగా యూనివర్సిటీలో ఉద్యోగం అయితే నమ్మేవారే. కానీ గుంటూరులోని హిందూ కళాశాలలో ఉద్యోగం కల్పిస్తున్నట్లు చూపడంతో అనుమానం కలిగింది. అదేమని నిలదీస్తే యూనివర్సిటీ పరిధిలోని అన్ని కళాశాలల్లో ఉద్యోగాలు యూనివర్సిటీనే ఇస్తుందని బుకాయించి నమ్మకం లేకంటే డబ్బు ఇచ్చేస్తామని జారుకున్నారని బాధితుడు వాపోయారు. తర్వాత గుంటూరు వెళ్లి డబ్బు ఇవ్వమని అడిగితే రూపాయి కూడా ఇవ్వమని, గట్టిగా అడిగితే పోలీసులు, లాయర్లు ఉన్నారు.. కేసులుపెట్టి లోపల వేయిస్తామంటూ బెదిరించారని వాపోయాడు.
- తెనాలి చెంచుపేటకు చెందిన ఓ వ్యాపారి తన ఇద్దరు పిల్లలకు సెక్రటిరియేట్‌లో ఉద్యోగం వచ్చిందని, రెండు రోజుల్లో అపాయింట్‌మెంట్ లెటర్ వస్తుందని, వెంటనే ఉద్యోగంలో చేరిపోవడమేనంటూ ఈ ముఠాలోని వారు నమ్మించారు. ఐడీ కార్డులు, అపాయింట్‌మెంట్ లెటర్ కూడా చూపారు. అయితే ఔట్‌సోర్సింగ్ కాకుండా ఏకంగా ప్రభుత్వ ఉద్యోగమేనంటూ చెప్పుకు రావడంతో అనుమానం వచ్చిన వ్యాపారి గుంటూరు రేంజ్ ఐజీని కలవగా ఫిర్యాదు చేయాలని వ్యాపారికి సూచించారు.
- ఉద్యోగం కోసం డబ్బు చెల్లించిన అంగలకుదురుకు చెందిన ఓ యువకుడు ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించడంతో అతడి బంధువులు వెళ్లి తామిచ్చిన డబ్బు తిరిగి ఇవ్వాలని ప్రాధే యపడ్డారు. అయితే ముఠాలోని వారు కనికరం చూపకుండా మీ అబ్బాయికి ఉద్యోగం వచ్చిందని, చేరకపోతే దానికి తాము బాధ్యులమెలా అవుతామని, అధికారులకు లంచాలివ్వడానికే డబ్బు సరిపోయిందని, ఒక్క పైసా కూడా ఇవ్వమంటూ గెంటేశారని బంధువులు వాపోయారు.

పలు రైళ్లకు అదనపు బోగీలు ఏర్పాటు

మార్కాపురం, మే 23 (ఆంధ్రజ్యోతి) : గుంటూరు నుంచి మార్కాపురం మీదుగా వెళ్లే పలు రైళ్లకు రైల్వేశాఖ అదనపు బోగీలు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేస్తున్నట్లు డీఆర్‌యూసీసీ సభ్యులు ఆర్‌కె.కె.జె.నరసింహం తెలిపారు. ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో ఆయా రైళ్లకు అదనపు బోగీలు రైల్వే అధికారులు కేటాయించారని పేర్కొన్నారు. ఈ నెల 29 నుంచి నరసాపురం నుంచి హుబ్లీ వెళ్లే 17225/17226 నెంబర్ల అమరావతి ఎక్స్‌ప్రెస్‌కు 2 ఏసీ టూ టైర్, ఒక స్లీపర్ బోగీలు, ఈ నెల 23 నుంచి యశ్వంత్‌పూర్ నుంచి మచిలీపట్నం మధ్య నడిచే 17211/17212 నెంబర్లుగల కొండవీడు ఎక్స్‌ప్రెస్ రైలుకు ఒక అదనపు ఏసీ త్రీ టైర్ బోగీ, ఈ నెల 27 నుంచి గుంటూరు నుంచి తిరుపతి మధ్య నడిచే 17261/17262 నెంబర్లుగల ఎక్స్‌ప్రెస్ రైలుకు ఒక్కొక్కటి చొప్పున స్లీపర్, జనరల్ బోగీలు, ఈ నెల 25 నుంచి గుంటూరు నుంచి ఔరంగాబాద్ మధ్య నడిచే 17253/17254 నెంబర్లుగల ఎక్స్‌ప్రెస్ రైలుకు ఒక స్లీపర్ బోగీని కేటాయించినట్లు ఆయన తెలిపారు.

ఆగి సాగిన పొగాకు వేలం



వేలంలో పాల్గొన్న రైతులు, వ్యాపారులు

మద్దిపాడు, మే 23(ఆంధ్రజ్యోతి): వెల్లంపల్లి పొగాకు వేలం కేంద్రంలో గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆగ్రహం వ్యక్తం చేయటంతో శుక్రవారం వేలం నిలిపివేశారు. వ్యాపారులతో చర్చలు నిర్వహించి వేలాన్ని మళ్లీ కొనసాగించారు. వ్యాపారులు సిండికేట్ అయ్యి నోబిడ్లు, సీఆర్ అంటూ బేళ్లు కొనుగోలు చేయకుండా వెనక్కి పంపిస్తే వాటి రవాణా ఖర్చులు పెరుగుతున్నాయని రైతులు మండిపడ్డారు. అధికారులు పట్టించుకోవటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రపాడు క్లస్టర్ రైతులు 631 బేళ్లు తీసుకురాగా ఎక్కువశాతం నోబిడ్, సీఆర్ అవడంతో వేలం ఆపివేసి రైతు సంఘ నాయకులు వేలం కేంద్ర కార్యనిర్వహణాధికారి రామకృష్ణతో వ్యాపారులు, రైతులు చర్చించారు. అనంతరం వే లం కొనసాగింది. కాగా గరిష్ఠ ధర రూ.280, కనిష్ఠ ధర రూ.230 పలికింది.

సీహెచ్‌వోల డిమాండ్లు పరిష్కరించాలి

● కొనసాగుతున్న నిరసన



యోగాసనాలతో నిరసన తెలుపుతున్న సీహెచ్‌వోలు

ఒంగోలు కలెక్టరేట్. మే 23 (ఆంధ్రజ్యోతి): ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న క మ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలను పరిష్క రించాలని డిమాండ్ చేస్తూ స్థానిక కలెక్టరేట్ ఎదుట చేపట్టిన దీక్షలు శుక్రవారానికి 25వరోజుకు చేరాయి. ఈ సందర్భంగా భారీ ర్యాలీ ని ర్వహించి చర్చిసెంటర్‌లో యోగాసనాలతో మా నవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ కమ్యూ నిటీ హెల్త్ ఆఫీసర్ల న్యాయమైన సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ము ఖ హాజరును రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పిం చాలని కోరారు. వేతనాలు పెంచడంతో పాటు 23శాతం ఇంక్రిమెంట్‌మంజూరు చేయాలని డి మాండ్ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మందగిరి రాజేష్, జిల్లా కా ర్యదర్శి గంటా ప్రసన్న, జిల్లా ఉపాధ్యక్షురాలు జీవనజ్యోతి, రమేష్, కామేష్, దీప్తి, లక్ష్మీకాంత మ్మ తదితరులు పాల్గొన్నారు.

పడకేసిన బాల ఆధార్..!

● అంగన్‌వాడీ కేంద్రాల్లో 50 శాతమే పూర్తి

● శాఖల మధ్య సమన్వయలోపం



బాల ఆధార్ నమూనా

సంతనూతలపాడు, మే 23(ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రతి చిన్నారికి ఆధార్ ఉండాల్సిందేనన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్దేశాన్ని అధికార యంత్రాంగం నీరు కారుస్తోంది. బాలఆధార్‌పై ఆశించిన మేర శ్రద్ధ చూపడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. గత ఏడు నెలలుగా ఈప్రకియ కొనసాగుతోంది. గతేడాది నవంబరు నుంచి ఇప్పటివరకు నియోజకవర్గంలో 50 శాతం పిల్లలకే ఆధార్ నమోదు పూర్తి చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల ఆవరణల్లోనే ఆధార్‌ను జారీ చేయాలన్న ప్రభుత్వ మార్గదర్శకాలను అమలు చేయడం లేదు సరికదా.. గ్రామ, వార్డు సచివాలయాల్లోను చిత్తశుద్ధి కొరవడింది. ఇక్కడ సిబ్బంది ఆధార్ జారీపై నిర్లక్ష్యం వహిస్తున్నారన్న ఆరోపణలు వినపడుతున్నాయి. ఐసీడీఎస్, రెవెన్యూ, ఎంపీడీవో, మున్సిపాలిటీ శాఖల మధ్యన సమన్వయం లోపంతోనే కొంత సమస్యలు ఏర్పడుతున్నాయనే ఆరోపణలు వినపడుతున్నాయి. ప్రత్యేక శిబిరాలు నిర్వహించిన తూతూ మంత్రంగా నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారు. మరోవైపు తగిన సంఖ్యలో ఆధార్ కిట్లు లేవు.

జనన ధృవీకరణపై సందిగ్ధం..

అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదైన ఆరు సంవత్సరాలలోపు వారికి జనన ధృవీకరణ తప్పనిసరి. అది లేకుండానే అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల పేర్లను నమోదు చేసుకున్నారు. నూతనంగా బాల ఆధార్ జారీ కోసం జనన ధృవీకరణ దాఖలు చేయడంలేదు. నియోజకవర్గంలో పలువురు చిన్నారులకు ధృవీకరణ పత్రాలు లేవని సమాచారం. తల్లిదండ్రుల వద్ద, మున్సిపల్, ఆసుపత్రుల్లో లేనట్లు తెలుస్తోంది. క్షేత్రస్థాయిలో సమస్యలు ఎదురవుతున్నా పరిష్కారం దిశగా చర్యలు శూన్యం.

మద్దిపాడు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో..

మద్దిపాడు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఆధార్‌లేని పిల్లలు 1,658 మంది ఉండగా 810మంది చిన్నారులవి పూర్తి చేశారు. ఆధార్ చేయాల్సిన చిన్నారులు 305 మంది ఉండగా, వలస వెళ్లిన వారు 109మంది, రెండు సార్లు నమోదైన చిన్నారులు 20 మంది ఉన్నారు. ఏదేమైనా బాల ఆధార్‌పై ఐసీడీఎస్, రెవెన్యూ, మున్సిపాలిటీ శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే ప్రభుత్వాల ఉద్దేశం నెరవేరేటట్లు కనబడుతోంది. సంబంధిత అధికార యంత్రాంగం ఆ దిశగా పనిచేసి బాల ఆధార్‌ను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వీలైనంత త్వరగా పూర్తి చేస్తాం

నియోజకవర్గంలో బాల ఆధార్ నమోదు వీలైనంత త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటాం. సచివాలయాల్లో సర్వర్లు మొరాయిస్తుంటడంతో నమోదు ఆలస్యమవుతోంది. పోస్టాఫీసు, సీఎస్‌సీ సెంటర్లలో త్వరగా బాల ఆధార్ నమోదు అవుతోంది. గ్రామాల్లో చిన్నారుల తల్లిదండ్రులు కొంతమంది ఎందుకు మమ్మల్ని ఒత్తిడి చేస్తారు.. అవసరమైతే మేమే చేయించకుంటామని చెబుతున్నారు. కానీ వారికి బాల ఆధార్ నమోదు చేయించుకోవాలని, దానివల్ల కలిగే ప్రయోజనాలను అంగన్‌వాడీ సిబ్బంది ద్వారా కౌన్సెలింగ్ ఇప్పిస్తున్నాం. బాల ఆధార్‌ను వేగంతం చేస్తాం.

-ఇవాంజిలిన్, సీడీపీవో

చీరాలలో మెరుగైన విద్యుత్ సేవలు

- ఎమ్మెల్యే కొండయ్య హామీ
- రూ.2.50 కోట్లు నిధులతో రెండు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు



ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, మే 23 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో ఇకపై విద్యుత్ అంతరాయానికి చెక్ పడనుంది. అందుకు సంబంధించి ఎమ్మెల్యే కొండయ్య రూ.2.50 కోట్లు నిధులతో రెండు శక్తిమంతమైన ట్రాన్స్‌ఫార్మర్లను శుక్రవారం ప్రారంభించారు. అందులో ఒకటి దండు బాట రోడ్డులోని సబ్‌స్టేషన్‌లో, మరొకటి గంజిపాలెం సబ్‌స్టేషన్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా అమర్చిన రెండు ట్రాన్స్‌ఫార్మర్లతో విద్యుత్ సేవలు మెరుగ్గా ఉంటాయన్నారు. నియోజక వర్గంలో మొత్తం నాలుగు శక్తిమంతమైన ట్రాన్స్‌ఫార్మర్‌లకు ప్రతిపాదనలు పంపించామన్నారు. విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ కృషితో ప్రస్తుతం రెండు మంజూరయినట్లు వివరించారు. త్వరలోనే మిగిలిన రెండు మంజూరవుతాయన్నారు. అలాగే మండలపరిధిలోని గవినివారి పాలెం పంచాయతీ పరిధిలో ప్రజల సమస్యలను తెలుసుకుని దాదాపుగా 200 విద్యుత్ స్తంభాలు అమర్చిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే సోలార్ అమరిక వలన కలుగు ప్రయోజనాలు, అందుకు ప్రభుత్వం నుండి అందుతున్న రాయితీపై మాట్లాడారు. సంబంధిత కరపత్రాలు ఆవిష్కరించారు. గురువారం కూడా పందిళ్లపల్లిలో రూ.11 లక్షల నిధులతో ఫీడర్ బ్రేకర్ నిర్మించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆ శాఖ అధికారులు జాన్‌థామస్, హరిప్రసాదరావు, తదితర సిబ్బంది, టీడీపీ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

వైద్య సేవలు పొంది ఇబ్బందుల్లో ఉన్న పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సిఎం రిలీఫ్ ఫండ్‌తో నిరుపేదలకు ఉపయోగకరమని ఎమ్మెల్యే కొండయ్య పేర్కొన్నారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో 37 మందికి రూ. 25.40 లక్షలు చెక్కులు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య విధానంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అద్దంకి మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచుగరటయ్య ఏఎంసీ ఛైర్మన్ కొతవరపు జనార్ధనరావు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

అవీ..ఇవీ..

జాబ్‌మేళాలతో యువతకు మేలు

- వివిధ ఉద్యోగాలకు 191 మంది ఎంపిక



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ లాజరస్‌బాబు

అద్దంకిటౌన్, మే 23 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం జాబ్ మేళాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణ విస్తృతగా నిర్వహిస్తోందని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ లాజారస్ బాబు అన్నారు. శుక్రవారం అద్దంకిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళ నిర్వహించారు. ఈ జాబ్‌మేళ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ లాజారస్‌బాబు పాల్గొన్నారు. మొత్తం 11 కంపెనీలు ఈ జాబ్ మేళాలలో పాల్గొన్నాయి. సూమారు 347 మంది నిరుద్యోగ యువత పాల్గొనగా 191 మంది వివిధ కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కార్యక్రమంలో జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి శ్రీనివాస్, హారిక, ఏపీఎస్ఎస్‌డీసీ, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగుల వివరాల కోసం ఇంటింటి సర్వే



వివరాలు సేకరిస్తున్న ఐఆర్‌పీ బాలకృష్ణ

చినగంజాం, మే 23(ఆంధ్రజ్యోతి) : మండలంలోని చినగంజాం, కడవకుదురు, సంతరావూరు గ్రామాల్లో సీడబ్ల్యుఎస్ఎన్ దివ్యాంగుల ఇంటింటి సర్వే శుక్రవారం నిర్వహించినట్లు ఐఆర్‌పీలు టి.బాలకృష్ణ, డి.నాగార్జునలు తెలిపారు. ఈ నెల 13వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో 3 సంవత్సరాల నుంచి 19 సంవత్సరాల వరకు ఉన్న విభిన్న ప్రతిభావంతులను గుర్తించేందుకు సర్వే చేస్తున్నట్లు తెలిపారు. సమగ్ర శిక్ష రాష్ట్ర కార్యాలయం ఆదేశాల మేరకు సర్వే చేసి వారికి మెరుగైన విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. గత ఏడాది మండల పరిధిలో 146 మంది విభిన్న ప్రతిభావంతులను గుర్తించామన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సర్వేలో నలుగురు విద్యార్థులను గుర్తించినట్లు తెలిపారు. వారికి ప్రభుత్వం తరుపున ట్రాన్స్‌పోర్టు అలవెన్స్, ఎస్కార్ట్ అలవెన్స్, హోమ్ బేబీ అలవెన్స్, బాలికలకు స్టైపండ్ అలవెన్స్, వినికిడి యంత్రాలు, ట్రై సైకిల్స్‌లను మంజూరు చేయడమే ఈ సర్వే ముఖ్యోద్దేశమన్నారు. గ్రామాల్లో ఎవరైనా విభిన్న ప్రతిభావంతులు ఉంటే భవితకేంద్రం సిబ్బందికి సమాచారం అందజేయాలన్నారు.

విద్యార్థులకు స్టడీచైర్ల పంపిణీ



కుర్చీలను పంపిణీ చేస్తున్న వాసవీక్లబ్ గవర్నర్ గాయత్రి

మార్టూరు,మే23(ఆంధ్రజ్యోతి): యద్దనపూడి మండలంలో 10 వతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ఆరుగురు విద్యార్థులకు శుక్రవారం వాసవిక్లబ్ సభ్యులు స్టడీ చైర్స్‌ను, పుస్తకాలను పంపిణీ చేశారు. యద్దనపూడి మండలంలోని యనమదల గ్రామంలోని వీరాంజనేయస్వామి దేవస్థానంలో శుక్రవారం వాసవి క్లబ్ యద్దనపూడి వారి ఆధ్వర్యంలో స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. తరువాత 70 మంది విద్యార్థులకు రాత పుస్తకాలను పంపిణీ చేశారు. అంతేగాకుండా యనమదల గ్రామానికి చెందిన ఇద్దరు దంపతులకు షష్టిపూర్తి మహోత్సవం నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో క్లబ్ వీ-205ఏ జిల్లా గవర్నర్ చుండూరి గాయత్రి, కార్యదర్శి రాఘవేంద్రరావు, క్లబ్ అధ్యక్షులు కొత్తూరి వెంకటరాంబాబు, పోలిశెట్టి హనుమంతరావు, పోలిశెట్టి బసవయ్య, పోలిశెట్టి వెంకట నరసింహారావు, కేవీ రమణయ్య, పోలిశెట్టి సుబ్బారావు, బొంతల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

సామాజికసేవే లక్ష్యంగా రోటరీ క్లబ్ కృషి

- ప్రభుత్వ అదనపు న్యాయవాది నరేంద్ర కుమార్



మజ్జిగ పంపిణీ చేస్తున్న ఏజీపీ కొల్లా నరేంద్రకుమార్

పర్చూరు, మే 23 (ఆంధ్రజ్యోతి) : సామాజిక సేవా కార్యక్రమాలే లక్ష్యంగా రోటరీ చేస్తున్న కృషి అభినందనీయ మని అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్(ఏజీపీ) కొల్లా నరేంద్ర కుమార్ అన్నారు. వేసవి నేపథ్యంలో ప్రయాణీకులు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో శుక్రవారం ఆయన పాల్గొని మజ్జిగ పంపిణీ చేశారు. ఈసందర్భంగా నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ఏటా వేసవి నేపథ్యంలో దాతల సహకారంతో నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే బొమ్మల కూడలిలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని రోటరీ ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షులు తోకల కృష్ణమోహన్, గడ్డిపాటి శ్రీనివాసరావు, కోమట్ల ఆంజనేయులు, కోటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వేటపాలెం తహసీల్దార్‌కు చార్జీమెమో

- అధికారులను ఆదేశించిన కలెక్టర్ వెంకటమురళీ

బాపట్ల, మే 23 (ఆంధ్రజ్యోతి) : విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వేటపాలెం తహసీల్దార్ పార్వతిపై ఆప్రాంత గిరిజనులు శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రత్యేక ప్రజాసమస్యల పరిష్కారవేదికలో కలెక్టర్ జె.వెంకటమురళికి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుల విషయమై మాట్లాడేందుకు కలెక్టర్ వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్ని మండలాల అధికారులు కాన్ఫరెన్స్‌కు హాజరు కాగా వేటపాలెం తహసీల్దార్ మాత్రం 11 గంటలు దాటినప్పటికి కాన్ఫరెన్స్‌లో అటెండ్‌కాలేదు. దీంతో కలెక్టర్ తహసీల్దార్‌కు చార్జ్‌మెమో ఇవ్వాలని ఆదేశాలు జారీచేశారు. సదరు తహసీల్దార్‌ను ఫోన్‌లో సంప్రదించగా కలెక్టర్‌కు నెట్ సరిగ్గాలేదని సాకులు చెప్పారు. దీనిపై కలెక్టర్ ఆగ్రహించారు.

నేడు నల్లబర్లీ రైతులతో మంత్రులు ముఖాముఖి

- ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయం వద్ద వేదిక
- హాజరుకానున్న మంత్రులు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి
- పొగాకు రైతుల సమస్యపై ఏలూరి కృషి

పర్చూరు, మే 23 (ఆంధ్రజ్యోతి) నల్లబర్లీ రైతుల సమస్యల పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. స్థానిక ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషితో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రులు కింజరావు అచ్చెన్నాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌లు పర్యటించనున్నారు. ఎమ్మెల్యే ఏలూరి రైతు సమస్యలను వివిధ మార్గాల ద్వారా ప్రభుత్వం దుష్టికి తీసుకుపోయారు. అందులో భాగంగా పొగాకు రైతుల సమస్య కోసం గుంటూరులో వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో కంపెనీలు, వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మానిటరింగ్ సెల్‌ను కూడా ఏర్పాటు చేశారు. క్షేత్రస్థాయిలో ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్, కమిషనర్ ఢిల్లీరావు పొగాకు పంటను పరిశీలించారు. తదుపరి జరిగిన జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో పొగాకు సమస్య తీవ్రతను ఎమ్మెల్యే ఏలూరి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయారు. దీనిపై స్పందించిన ప్రభుత్వం పొగాకు సమస్య పరిష్కారం కోసం చర్యలు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో మంత్రుల బృందం పర్యటించనుంది.

షెడ్యూలు ఇలా...

మంత్రి అచ్చెన్నాయుడు ఉదయం 9 గంటలకు విజయవాడలో బయలుదేరి 10 గంటలకు పర్చూరు నియోజకవర్గంలోని సురవరపల్లి సమీపంలోని కోయ కోల్డ్ స్టోరేజ్(హైవే వద్ద) పొగాకు పొలాల వద్దకు చేరుకుంటారు. అనంతరం నల్లబర్లీ పొగాకు మండెలను పరిశీలిస్తారు. 11గంటలకు మార్టూరు పట్టణ పరిధిలోని నాగరాజుపల్లి రోడ్డులో ఎంఎల్‌ఏపీ వద్దకు చేరుకుంటారు. అక్కడ ఉన్న పొగాకు పరిశ్రమను సందర్శిస్తారు. 11.30 గంటలకు ఎంఎల్‌ఏపీ నుండి ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయానికి బయలు దేరుతారు. 11.40 గంటలకు రైతులు, పొగాకు కంపెనీల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో ముఖాముఖి నిర్వహిస్తారు. అనంతరం నల్లబర్లీ కొనుగోలు కార్యాచరణపై ప్రకటనచేస్తారు.

ఓవర్‌హెడ్ ట్యాంకు తొలగింపు పనులు ప్రారంభం

- పరిసర ప్రాంతాలకు వెళ్లవద్దని హెచ్చరిక
- ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచన



ఓవర్‌హెడ్ ట్యాంకును తొలగిస్తున్న కార్మికులు

అద్దంకి,మే23(ఆంధ్రజ్యోతి): అద్దంకి పట్టణంలో ఐదు దశాబ్దాల క్రితం నిర్మించి శిథిలావస్థకు చేరిన ఓవర్‌హెడ్ ట్యాంక్ తొలగింపు పనులు మున్సిపల్ అధికారులు ప్రారంభించారు. 1978 సంవత్సరంలో అద్దంకి పట్టణ ప్రజలకు మంచినీటి సరఫరాకు బొడ్డపాటి పెదహనుమయ్య సర్పంచ్‌గా ఉన్న సమయంలో ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మించారు. ప్రస్తుతం అది పూర్తిగా శిథిలావస్థకు చేరింది. దీంతో దశాబ్ద కాలంగా ఓవర్‌హెడ్ ట్యాంక్‌కు నీటి పంపింగ్ నిలిపివేశారు. ప్రస్తుతం నేరుగా సంపు నుంచే నీటిని సరఫరా చేస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల వీచిన గాలులకు ట్యాంక్ పెచ్చులు ఊడాయి. దీంతో కొద్దిమేర ట్యాంకు ఒరిగింది. ఈ విషయం విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకుపోవడంతో ప్రమాదం జరగక ముందే తొలగించాల్సిందిగా ఆదేశించినట్లు కమిషనర్ రవీంద్ర తెలిపారు. దీంతో గురువారం నుంచి తొలగింపు పనులు ప్రారంభించారు. మరో పదిరోజులు తొలగింపు పూర్తవుతుందన్నారు. ఈ సమయంలో మున్సిపల్ కార్యాలయం పరిసర ప్రాంతాలలో ఉన్న నివాస గృహాల ప్రజలు ఇటువైపు రావద్దన్నారు. తగు ముందస్తు జా గ్రత్తలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ కాంప్లెక్స్ లోని దుకాణాలను కూడా మూసివేస్తున్నట్లు తెలిపారు. అదే సమయంలో మున్సిపల్ కార్యాలయానికి రెండు వైపులా ఉన్న రోడ్లలో వాహనచోదకులు, పాదచారుల రాకపోకలు నిలిపివేసినట్లు తెలిపారు.

రక్షణ లేని వంతెనపైనే రాకపోకలు

- ఇబ్బంది పడుతున్న వాహనచోదకులు



పమిడిపాడు మేజరుపై ప్రమాదకరంగా ఉన్న వంతెన

పంగులూరు, మే 23(ఆంధ్రజ్యోతి): ఇరువైపుల రక్షణ గోడలు లేని నిడివి తక్కువ వంతెనపై రాకపోకలు సాగించలేక వాహన చోదకులు అవస్థలు పడుతున్నారు. మండలంలోని భగవాన్‌రాజుపాలెం నుండి రామకూరు వెళ్లే మార్గంలో పమిడిపాడు మేజర్‌పై వంతెన పరిస్థితి అధ్వానంగా ఉంది. దశాబ్దాల క్రితం ఆనాటి అవసరాలకు అనుగుణంగా నిడివి తక్కువతో ఈ వంతెన నిర్మించారు. అయితే వంతెన వెంబడి రక్షణ గోడలు లేవు. ఇదే నేపథ్యంలో మండలంలోని రామకూరు గ్రామం నుంచి భగవాన్‌రాజుపాలెం వైపుగా నిత్యం కంకర చేరవేసే టిప్పర్లు, ట్రాక్టర్లు, పొలాల నుండి సుబాబుల్ కర్ర చేరవేసే లారీలు, ట్రాక్టర్లు ఈ వంతెన పైనుంచి ప్రయాణిస్తున్నాయి. దీంతో పాటు ఈ రెండు గ్రామాల మధ్య ప్రజల రాకపోకలు అధికంగానే ఉంటాయి. ఇక రాత్రి పమయంలో ద్విచక్ర వాహనాలపై రాకపోకలు సాగించే వాహనాల లైట్లు కళ్లలో పడి రోడ్డుఅంచులు కనిపించక ప్రమాదాల బారిన పడిన ఘటనలు ఉన్నాయి. దీంతో ఈ వంతెన ఇరువైపులా రక్షణ కోసం ఉన్న అల్యూమినియం స్టాండ్లు కూడా వంగిపోయాయి. ప్రస్తుతం ఆధునిక పద్ధతులతో నిడివి పెంచి తగిన రక్షణ గోడలు నిర్మించాలని వాహనచోదకులు కోరుతున్నారు.

భక్తిశ్రద్ధలతో లక్ష మల్లెపూలార్చన



లక్ష మల్లెపూలార్చనలో పాల్గొన్న మహిళా భక్తులు

పర్చూరు, మే 23 (ఆంధ్రజ్యోతి) :పర్చూరు గ్రామ దేవత అద్దంకి నాంచారమ్మ అమ్మవారి తిరునాళ్ల సందర్భంగా శుక్రవారం అమ్మవారికి లక్ష మల్లెపూలార్చన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి భక్తిని చాటుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది. అమ్మవారి తిరునాళ్ల వేడుకల్లో ముందుగా అమ్మవారికి మల్లెపూలతో అర్చన కార్యక్రమం నిర్వహిస్తే సమస్త దోషాలు వీడి గ్రామం సుభిక్షంగా ఉంటుందని భక్తులు నమ్మకం. కార్యక్రమాన్ని గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త నర్రా వెంకట్, లక్ష్మీ సుధ దంపతుల సహకారంతో ఏటా నిర్వహిస్తూ అమ్మవారిపై ఉన్న భక్తిని చాటుకుంటున్నారు. దేవాదాయశాఖ కార్య నిర్వాహక కార్యదర్శి దామా నాగేశ్వరరావు, వంశంపారంపర్య అర్చకులు, పెద్దకాపు పర్యవేక్షణలో అమ్మవారికి పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం భక్తులకు ప్రసాద వినియోగం చేపట్టారు.



అర్చన చేస్తున్న పూజారులు

కాలువలోకి దూసుకుపోయిన ట్రావెల్‌బస్

- తప్పిన పెను ప్రమాదం
- స్వల్పగాయాలతో బయట పడిన ప్రయాణీకులు
- ఇంకొల్లు రోడ్డులోని ఏఎంసీ వద్ద ఘటన



కాలువలోకి దూసుకుపోయిన ట్రావెల్ బస్సు

పర్చూరు, మే 23 (ఆంధ్రజ్యోతి) : ప్రయాణికులతో ఉన్న ట్రావెల్ బస్సు రోడ్డు పక్కనే ఉన్న కాలువలోకి దూసుకు పోయింది. ఈ ఘటన శుక్రవారం పర్చూరు - ఇంకొల్లు రోడ్డులోని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలో చోటుచేసుకుంది. పర్చూరు నుండి ఇంకొల్లు వెళుతున్న ట్రావెల్ బస్సు ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి అదుపుతప్పి కాలువలోకి దూసుకుపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో పదిమంది ప్రయాణికులు ఉన్నారు. స్వల్పగాయాలతో వీరు బయటపడ్డారు. పెనుప్రమాదం తప్పడంతో ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు.

నవధాన్యాల సాగుపై రైతులకు అవగాహన



రైతులకు పీఎండీఎస్‌పై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

చినగంజాం, మే 23(ఆంధ్రజ్యోతి) : మండలంలోని సంతరావూరు గ్రామంలో నవధాన్యాల సాగుపై రైతులకు శుక్రవారం ప్రకృతి వ్యవసాయశాఖ సిబ్బంది అవగాహన కల్పించారు. నవధాన్యాలైన మినుము, ధనియాలు, తెల్లగోంగూర, సజ్జ, ఆవాలు, శనగలు, పొద్దు తిరుగుడు, ఆముదం, మొక్కజొన్న, పిల్లిపెసర, ఉలవలు, నువ్వులు తదితర 15 రకాల పీఎండీఎస్ కిట్లను తయారు చేసి రైతులకు ఉచితంగా అందజేశారు. పంటమార్పిడి వలన దిగుబడులు ఆశించిన స్థాయిలో కంటే అధికంగా సాధించవచ్చునని సిబ్బంది సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యురాలు మార్లగడ్డ లక్ష్మి, సిబ్బంది డి.లక్ష్మి, వి.రాజశేఖర్, బి.లక్ష్మి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల ద్వారానే ప్రజలకు సరుకులు



మాట్లాడుతున్న తహసీల్దార్ రవినాయక్

బల్లికురవ, మే 23 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం జూన్ ఒకటో తేదీ నుంచి రేషన్ దుకాణాల ద్వారా సరుకులు పంపిణీ చేపడుతుందని తహసీల్దార్ రవి నాయక్ తెలిపారు. శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాల రేషన్‌డీలర్లతో తహసీల్దార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు రేషన్ సరుకులను వాహనాల ద్వారా అందిస్తున్నామన్నారు. ఇక నుంచి గతంలో మాదిరిగానే రేషన్ దుకాణాలకు వెళ్లి ప్రజలు సరుకులు తెచ్చుకొనేలా ఉత్తర్వులు వచ్చాయన్నారు. డీలర్లు కూడా సక్రమంగా రేషన్ పంపిణీ చేయాలన్నారు. ఎక్కడైన అవకతవకలు జరిగితే చర్యలు తప్పవు అన్నారు. అలానే వృద్ధులు, దివ్యాంగులకు ఇంటికే రేషన్ సరుకులను డీలర్లు అందించాలన్నారు. సమావేశంలో ఆర్ఐ పోతురాజు పాల్గొన్నారు.

రోడ్డువెంబడి తుమ్మచెట్ల తొలగింపు



తుమ్మచెట్లను తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్

బల్లికురవ. మే 23 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని ముక్తేశ్వరం -రామాంజనేయపురం గ్రామాల మధ్య ప్రయాణానికి ఇబ్బందిగా మారిన రోడ్డు అంచుల్లోని తుమ్మచెట్లను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం తొలగించారు. ఈ నెల 17న ప్రమాదకంరగా ముక్తేశ్వరం -రామాంజనేయపురం గ్రామాల మధ్య రోడ్డుపై ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైన సంగతి తెలిసిందే. దీంతో గ్రామ పంచాయతీ వెంటనే ఈ రోడ్డులో రెండు వైపులా ప్రమాదకరంగా ఉన్న తుమ్మ చెట్లను ఎక్స్‌కవేటర్‌తో తొలగించే పనులు చేపట్టారు. ఈ రోడ్డులో మేజర్ కాలువపై ప్రమాదకరంగా చప్టా ఉందని వెంటనే మర్మత్తులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. రోడ్డు పక్కన ఉన్న తుమ్మ చెట్లు తొలగించడంతో కొంత ఇబ్బందులు తగ్గుతాయని వాహనదారులు పేర్కొంటున్నారు.

సెల్‌టవర్ వద్ద బ్యాటరీ చోరీకి యత్నం

- ఇద్దరు వ్యక్తుల అరెస్టు

అద్దంకి, మే23 (ఆంధ్రజ్యోతి): సెల్‌టవర్ వద్ద బ్యాటరీ చోరీకి యత్నించి న ఇద్దరు వ్యక్తులను శుక్రవారం అరెస్టు చేసినట్లు సీఐ సుబ్బరాజు తెలి పారు. మండలంలోని చినకొత్తపల్లి సమీపంలోని సెల్‌టవర్ వద్ద ఇటీవల బ్యాటరీలను చోరీ చేసేందుకు మార్కాపురానికి చెందిన షేక్ మీరావలి, పెదకూరపాడుకు చెందిన షేక్ సుభానీలు యత్నించారు. వీరిని శుక్రవారం అరెస్ట్ చేసినట్లు సీఐ సుబ్బరాజు తెలిపారు. ఇద్దరు గతంలో సెల్‌టవర్ల నిర్మాణంలో ఉద్యోగాలు చేసినట్లు తెలిపారు.

120 మందికి ఉచిత వైద్యసేవలు

ఇంకొల్లు, మే 23, (ఆంధ్రజ్యోతి) : ఇంకొల్లు ఎస్ఎస్‌ల్ నూలు మిల్లులో చెరుకూరి హాస్పిటల్ వారి శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు సుమారు 120 మందికి ఉచితంగా వైద్యసేవలందించారు. వైద్యులు టి.వెంకటేష్, శ్రీవిద్య, అమూల్య రోగులకు ఎముకలు, కీళ్లు, షుగర్, బీపీ, కంటికి సంబంధించిన పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ చెరుకూరి హాస్పిటల్స్ వారు గ్రామాలలో నిర్వహించే ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు



దుకాణదారులకు సూచనలిస్తున్న ఎస్ఐ

ఇంకొల్లు, మే 23, (ఆంధ్రజ్యోతి) : ఇంకొల్లు ప్రధాన నగరంలో రోడ్డుకు ఇరువైపు లా వాహనాలు నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే తీసుకుంటామని ఎస్ఐ సురేష్ హెచ్చరించారు. శుక్రవారం ఇంకొల్లులో ఆటోతో ప్రచారం నిర్వహించారు. ఎవరి దుకాణాల ఎదురు వారే వాహనాలను, దుకాణాలకు సంబంధించిన సామగ్రిని ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అతిక్రమించి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని గ్రామంలో సిబ్బందితో ప్రచారం నిర్వహించారు.

ఉష్ణోగ్రత వివరాలు

కేంద్రం	గరిష్ఠం	కనిష్ఠం
నెల్లూరు	39.9	27.9
కావలి	38	28
ఆత్మకూరు	37	26
ఉదయగిరి	37	26
కందుకూరు	37	27

ప్రజాస్వామ్యాన్ని అవమానిస్తున్నారా!?



ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వాన్ని, ప్రజాప్రతినిధులను విద్రోహులుగా మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి చిత్రీకరించడం అంటే ఆయన ప్రజాస్వామ్యాన్ని అవమానిస్తున్నారా? ఇటువంటి వ్యక్తులకు మరో అవకాశం లేకుండా చేయాల్సిన బాధ్యత అందరిపై ఉంది. నియోజకవర్గ, జిల్లాస్థాయిల్లో జరిగిన మహానాడుల్లో చేసిన తీర్మానాలను ప్రభుత్వానికి, పార్టీకి పంపడమే కాకుండా వాటిని సాధించుకోవాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలపై ఉంది. జిల్లాలోని నేతలంతా కలిసి ఇందుకు కృషి చేస్తాం. జిల్లా అభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయి. వాటిని అందిపుచ్చుకోవాలి.

- ఆనం రామనారాయణరెడ్డి, దేవదాయ శాఖ మంత్రి

ఏడాదిలో యూజీడీ, తాగునీటి పథకాలు పూర్తి



2014-19 మధ్య కాలంలో నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో రూ.5200 కోట్లతో అభివృద్ధి పనులు చేశాం. ఇప్పుడు కూడా అదేస్థాయిలో నెల్లూరును అభివృద్ధి చేస్తాం. ఏడాదిలోపు భూగర్భ డ్రైనేజీ, తాగునీటి పథకాలను పూర్తి చేస్తాం. నగరంలోని పార్కులు, స్కూళ్లలో మౌలిక వసతులు మెరుగుపరుస్తాం. కార్యకర్తలకు ఎప్పుడూ అండగా నిలుస్తాం. గత ప్రభుత్వం అనేక మందిని వేధించింది. నాడు బెదిరించారు, లాక్కున్నారు, కూలగొట్టారు, జైల్లో పెట్టారు. ఇటువంటి అరాచక పాలనకే వైసీపీని ప్రజలు తరిమికొట్టారు. నేడు చంద్రబాబు నాయుడు ప్రజా పాలన సాగిస్తున్నారు.

- పొంగూరు నారాయణ, మున్సిపల్ శాఖ మంత్రి

కార్యకర్తలకు తోడుగా ఉంటా



తెలుగువారి ఆత్మగౌరవ నినాదంతో నాడు ఎన్టీ రామారావు టీడీపీని స్థాపిస్తే నేడు చంద్రబాబు ముందుకు తీసుకెళుతున్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారు. అందరం ఆయనకు అండగా నిలవాలి. కష్టకాలంలో టీడీపీ కార్యకర్తలు చాలా ఇబ్బందులు పడ్డారు. నేను ఆ కార్యకర్తలకు తోడుగా ఉంటా. రాజకీయంగా ఇబ్బంది పడ్డ వారు నా దగ్గరకు రావచ్చు. వారికి నా వంతు సహకారం ఉంటుంది. కొత్తగా పార్టీలోకి వచ్చిన వారు కూడా పాత వారితో కలిసి నడవాలి.

- వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీ

2029లో వైసీపీకి అంత్యక్రియలు



నెల్లూరులో సారా ఉద్యమం జరుగుతున్నప్పుడు నేను ఆ ఉద్యమానికి కన్వీనర్‌గా ఉన్నాను. నాడు ఎన్టీఆర్ ఈ ఉద్యమంలో పాల్గొనేందుకు నెల్లూరుకు వచ్చారు. అప్పుడు ఇచ్చిన మాట ప్రకారం సీఎం అవ్వగానే మద్యపాన నిషేధం అమలు చేశారు. ప్రస్తుతం దేశంలో చంద్రబాబు వంటి విజనరీ లీడర్ లేరు. రాష్ట్ర భవిష్యత్ కోసం కష్టపడే నాయకుడు లోకేష్. వీరితో కలిసి పనిచేయడం గొప్ప గౌరవం. 2029లో వైసీపీకి ప్రజలు అంత్యక్రియలు చేయబోతున్నారు.

- సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు



నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ మహానాడులో అభివాదం చేస్తున్న మంత్రులు ఆనం, నారాయణ, ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలు



మహా ఉత్సాహం

ఘనంగా నెల్లూరు పార్లమెంటు టీడీపీ మహానాడు • హాజరైన మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు

నియోజకవర్గ తీర్మానాలు ప్రవేశపెట్టిన ఎమ్మెల్యేలు • జిల్లాస్థాయిలో 11 తీర్మానాలకు ఆమోదం

నెల్లూరు, మే 23 (ఆంధ్రజ్యోతి) : తెలుగు తమ్ముళ్లలో ఉత్సాహం ఉరకలెత్తింది. నెల్లూరు పార్లమెంటు తెలుగు దేశం పార్టీ మహానాడు కార్యక్రమం శుక్రవారం అట్టహాసంగా జరిగింది. జిల్లాలోని అన్ని మండలాల నుంచి తరలివచ్చిన కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులతో వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్ కళకళలాడింది. గొలగమూడి రోడ్డు మొత్తం పసుపుమయమైంది. నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంఉదయం 9 గంటలకు ప్రతినిధుల నమోదు ప్రక్రియతో ప్రారంభమైంది. ఆ తర్వాత ముఖ్య నేతలంతా టీడీపీ జెండాను ఆవిష్కరించారు. తదుపరి స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నియోజకవర్గ స్థాయి మినీ మహానాడు కార్యక్రమాల్లో తీర్మానించిన అంశాలను ఎమ్మెల్యేలు ప్రవేశపెట్టారు. ముందుగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తన నియోజకవర్గ తీర్మానాలను ప్రవేశపెట్టారు. వాటిని నెల్లూరు పార్లమెంటు కార్యదర్శి కనపర్తి గంగాధర్ బలపరిచారు. ఇంటూరి నాగేశ్వరరావు ప్రవేశపెట్టిన



మహానాడులో పాల్గొన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

కందుకూరు తీర్మానాలను టీడీపీ నేత చదలవాడ కొండయ్య బలపరిచారు. దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి ప్రవేశపెట్టిన కావలి తీర్మానాలను పెన్నా డెల్టా వైస్ చైర్మన్ బీద గిరిధర్ బలపరిచారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రవేశపెట్టిన కోవూరు తీర్మానాలను పెన్నా డెల్టా చైర్మన్ గోపిరెడ్డి బలపరిచారు. కాకర్ల సురేష్ ప్రవేశపెట్టిన ఉదయగిరి తీర్మానాలను మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి బలపరిచారు. డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ ప్రవేశపెట్టిన సిటీ నియోజకవర్గ తీర్మానాలను మాజీ మంత్రి తాళ్లపాక రమేష్‌రెడ్డి బలపరిచారు. చివరగా ఆత్మకూరు తీర్మానాలను మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రవేశపెట్టారు. ఇలా ఎమ్మెల్యేలంతా ప్రవేశపెట్టిన తీర్మానాలను ఏకగ్రీవంగా పార్లమెంటు మహానాడులో ఆమోదించారు. అనంతరం జిల్లాస్థాయికి సంబంధించి 11 తీర్మానాలను ఆమోదించారు. వీటన్నిటినీ ఈ నెల 27 నుంచి కడపలో జరగనున్న రాష్ట్ర మహానాడులో ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యురాలు పనబాక లక్ష్మి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కొమ్మి లక్ష్మయ్యనాయుడు, పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, వంటేరు వేణుగోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీదాటి రాధయ్య, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, మాలేపాటి సుబ్బానాయుడు, మెట్టుకూరు ధనుంజయరెడ్డి, పార్టీ నేతలు చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, తాళ్లపాక అనురాధ, వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, చెంచలబాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు

రాక్షస పాలన అంతమైంది



నాడు వైసీపీని ఎదుర్కొనేందుకు కార్యకర్తలతో కలిసి అనేక పోరాటాలు చేశాం. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా పదికి పది స్థానాలు గెలిచాం. నెల్లూరు జిల్లా ప్రజల అభిమానాన్ని సంపాదించాం. సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే నెల్లూరు పార్లమెంటు అగ్రగామిగా నిలిచింది. కష్టకాలంలో పనిచేసిన కార్యకర్తల కష్టాన్ని విస్మరించలేము. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించాలని మంత్రులు, ఎమ్మెల్యేలను కోరుతున్నాను.

- షేక్ అబ్దుల్ అజీజ్, నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు

తీర్మానాలు

1. జిల్లావ్యాప్తంగా తాగునీరు సరఫరా చేసేందుకు జల జీవన్ మిషన్ కింద రూ.8,398 కోట్లతో డీపీఆర్ సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపి ఉన్నారు. దీనిని వెంటనే మంజూరు చేసేలా కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం.
2. డెల్టా, నాన్‌డెల్టా ప్రాంతాల్లో రెండు పంటలకూ నీరిచ్చేలా సోమశిల-తెలుగుగంగ ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరడం.
3. గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపాలి.
4. కొత్త కలెక్టరేట్ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలి.
5. కనుపర్తిపాడు వద్ద 28 ఎకరాల్లో ఏసీఏ క్రికెట్ స్టేడియాన్ని నిర్మించేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం.
6. దగదర్తి ఎయిర్‌పోర్టును త్వరితగతిన పూర్తి చేయాలి.
7. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌కు అవసరమైన నిధులు మంజూరు చేయడం
8. నెల్లూరు రూరల్‌లో పొట్టేపాలెం కలుజుపై బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి.
9. ముత్తుకూరు మండలం నేలటూరులో ఫిషింగ్ జెట్టీని మారిటైమ్ బోర్డు పూర్తి చేసేలా ప్రభుత్వాన్ని కోరడం.
10. టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావుకు భారత రత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరడం
11. పహల్గాం ఉగ్రదాడిలో అసువులు బాసిన అమాయకులకు సంతాపం తెలుపుతూ తీర్మానాలు చేశారు.

పంచాయతీ శాఖలో

బదిలీల సందడి

- **జూన్ 2 వరకు దరఖాస్తులు**
- **సిఫారసు కోసం నేతల చుట్టూ ప్రదక్షిణ**

నెల్లూరు,(జడ్పీ), మే 23 (ఆంధ్రజ్యోతి) : జిల్లా పంచాయతీ శాఖలో బదిలీల ప్రక్రియ మొదలైంది. రాష్ట్ర ప్రభుత్వం బదిలీలకు అవకాశం కల్పిస్తూ నిర్ణయం తీసుకోవటంతో పంచాయతీ శాఖలో అధికారులు, ఉద్యోగుల్లో అలజడి నెలకొంది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అర్హత ఉన్న ఉద్యోగుల జాబితాను అధికారులు సిద్ధం చేస్తున్నారు. ఒకేచోట ఐదేళ్లు పని చేసిన వారందరికి స్థానచలనం కలగనుంది. దీంతో ప్రతి గ్రామ పంచాయతీ, మండలాల పరిధిలో ఐదేళ్లు పని చేసిన వారి జాబితాలను సిద్ధం చేసి పంపాలని ఎంపీడీవోలకు ఇప్పటికే అదేశాలందాయి. దీంతో యుద్ధప్రాదిపతికన అధికారులు జాబితాను సిద్ధం చేస్తున్నారు. అలాగే ఐదేళ్లు పూర్తయిన వారు కూడా తమకు నచ్చిన చోట బదిలీ కోరుతూ దరకాస్తులు చేసుకుంటున్నారు. వీరందరిని జూన్ 2వ తేదీలోపు దరకాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.

• సిఫారసు కోసం పైరవీలు

సాధారణ బదిలీలు అయినా ఎమ్మెల్యేలు, స్థానిక నేతల సిఫారసు లేనిదే బదిలీలు ఉండవని భావిస్తున్న అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఆ లేఖల కోసం పెద్దఎత్తున పైరవీలు చేసుకుంటున్నారు. కాగా, సచివాలయాల ఉద్యోగుల బదిలీలకు ఇంకా ప్రభుత్వం నుంచి విధి విధానాలు రాలేదు. ఐదేళ్లు ఒకేచోట పని చేసిన వారితోపాటు మిగతా వారికి అవకాశం కల్పించడంతో బదిలీలపై వెళ్లాలనుకుం టున్న వారంతా ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారు. పంచాయతీ శాఖలో డీఎల్‌పీవోల నుంచి కార్యదర్శుల వరకు స్థానభ్రంశం కలగనుంది.

కాఫీ, టీ, బిస్కెట్.. అన్నీ ఆన్‌లైనే!

భారీగా పెరిగిన నగదు రహిత చెల్లింపులు

స్మార్ట్ ఫోన్‌తోనే లావాదేవీలు

యూపీఐ, నెట్ బ్యాంకింగ్‌తో కొనుగోళ్లు

పెద్ద నోట్ల రద్దు.. కోవిడ్ ప్రభావం...

సాంకేతిక విప్లవంతో తగ్గిన నగదు చెలామణి

8



కామాక్షితాయికి రావణ సేవ

బుచ్చిరెడ్డిపాళెం, మే 23 (ఆంధ్రజ్యోతి): జొన్నవాడలో జరుగుతున్న శ్రీ మల్లికార్జున స్వామి, కామాక్షితాయి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం ఆదిదంపతులు రావణుడిపై కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చారు. మంగళమేళాలు, వేదమంత్రోచ్ఛరణల నడుమ గ్రామోత్సవం జరిగింది. స్థానిక భక్తులు అడుగడుగునా మామిడితోరణాలు, అరటి పిలకలతో స్వాగత ద్వారాలు ఏర్పాటుతో చలువపందిళ్ళు వేసి స్వామి, అమ్మవార్లను కొలువుదీర్చి పూజలు నిర్వహించి ప్రత్యేక నివేదనలు సమర్పించుకున్నారు. ఇలా శనివారం తెల్లవారుజాము వరకు ఈ గ్రామోత్సవం సాగింది. దాతల సహకారంతో భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఉత్సవ కమిటటీ చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, ఈవో శ్రీనివాసులురెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి నెల్లూరు రీడింగ్ రూము మరియు మెక్లిన్స్ లైబ్రరీ సభ్యులందరికీ తెలియజేయడమేమనగా 01-06-2025 ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు మన సంస్థ సొంత ఆవరణలో సర్వసభ్య సమావేశం జరుగును.

చర్చనీయాంశములుగా

1) సంస్థ సభ్యులు మృతికి సంతాపం తెలియజేయుట
2) ఎన్నికలు నిర్వహించకుండా కమిటీ ఏర్పాటు చేయు విషయమై చర్చించుట
3) జమా ఖర్చుల పరిశీలన మరియు ఆమోదము
4) సభ్యులు గానీ సెక్రటరీ గానీ ప్రతిపాదించి ఇతర విషయములపై చర్చించుట గురించి.

కావున సభ్యులందరూ విధిగా పాల్గొనవలసినదిగా కోరడమైనది.

ఇట్లు: సెక్రటరీ

6 గంటలు.. 43 ప్రశ్నలు

- **పైలాన్ ధ్వంసం కేసు విచారణ**
- **మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌ను ప్రశ్నించిన పోలీసులు**
- **అన్నిటికీ దాటవేత .. తనకు తెలియదంటూ సమాధానం**
- **మరోసారి విచారణకు పిలిచే అవకాశం**
- **స్టేషన్ వద్ద పటిష్ఠ పోలీస్ బందోబస్తు**

కావలి, మే 23 (ఆంధ్రజ్యోతి) : కావలిలోని అమృత్ పథకం పైలాన్ ధ్వంసం కేసులో మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని శుక్రవారం పోలీసులు ఆరుగంటలపాటు ఏకదాటిగా ప్రశ్నించారు. అనధికార సమాచారం ప్రకారం ఉదయం నుంచి సాయంత్రం వరకు 43 ప్రశ్నలు సంధించి, సమాధానాలు రాబట్టినట్టు తెలిసింది. పైలాన్ ధ్వంసం కేసులో నిందితుడిగా ఉన్న ప్రతాప్‌రెడ్డి హైకోర్టు నుంచి కండీషన్ బెయిల్‌ తెచ్చుకుని ఉన్నారు. పోలీసులు ఎప్పుడు పిలిచినా విచారణకు రావాలని నిబంధనలు విధించి ఉన్నారు. దీంతో పోలీసులు పిలవగానే శుక్రవారం ఉదయం రెండో పట్టణ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. లోప సీఐ గిరిబాబు ప్రతాప్‌కుమార్‌రెడ్డిని విచారించారు. కాగా, వైసీపీ నాయకుల హడావుడి ఉంటుందనే ఉద్దేశంతో పోలీసులు ముందస్తుగా స్టేషన్ పరిసరాలలో బందోబస్తు ఏర్పాటు చేశారు. స్టేషన్ రోడ్డుకు ఇరువైపులా బారికేడ్లు కట్టి అటువైపు ఎవరూ రాకుండా కట్టడి చేశారు. అలాగే స్టేషన్ ముందు ఒకటో పట్టణ, రూరల్, సిర్కిల్ సీఐలు ఫిరోజ్, రాజేశ్వరరావు, పాపారావులతో భద్రతా చర్యలు చేపట్టారు. వైసీపీ నాయకులు కొంతమంది ఉదయగిరి రోడ్డులోనే చెట్ల కింద ఆగి తమ నాయకుడు ఎప్పుడు వస్తాడా అని ఎదురు చూస్తూ ఉండిపోయారు. ఉదయం 10.30 గంటలకు స్టేషన్‌కు వెళ్లిన ప్రతాప్‌రెడ్డిని సాయంత్రం 5 గంటల వరకు విచారణ చేపట్టారు. మధ్యలో కొంతసేవు భోజన విరామం ఇచ్చారు. పైలాన్ ధ్వంసానికి సంబంధించి సుమారు 43 ప్రశ్నలను విచారణాధికారి అడిగినా వాటికి సరైన సమాధానం చెప్పకుండా తాను లేనని, తనకు తెలియదని మాత్రమే సమాధానం ఇచ్చినట్లు తెలిసింది. దీంతో పూర్తి సమాచారం రాబట్టేందుకు మరోసారి విచారణకు పిలిచే అవకాశాలు ఉన్నట్లు పోలీస్ వర్గాల ద్వారా తెలుస్తోంది. అయితే విచారణాధికారిగా ఉన్న సీఐ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి కారు రాగానే ఆయన వద్దకు వెళ్లి ఆహ్వానించినట్లుగా స్టేషన్‌లోకి తీసుకువెళ్లడం విమర్శలకు తావిచ్చింది.



మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిని పోలీస్‌స్టేషన్‌లోకి తీసుకెళుతున్న సీఐ గిరిబాబు



పోలీస్‌స్టేషన్ రోడ్డులోకి ఎవరూ రాకుండా ఏర్పాటు చేసిన బారికేడ్లు

• కక్ష పూరితంగానే ఇరికించారు!

పైలాన్ ధ్వంసం కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని, కేవలం టీడీపీ నాయకులు కక్ష పూర్తి ధోరణిలో ఉద్దేశపూర్వకంగా కావాలని తనను ఇరికించారని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. విచారణ అనంతరం స్టేషన్ నుంచి బయటకు వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో ఎప్పుడో కూల్చిన పైలాన్ కేసు మూసివేయగా దానిని రీఓపెన్ చేయించి తనతోపాటు కొందరు వైసీపీ నాయకులను, అప్పట్లో తమకు అనుకూలంగా ఉన్న మీడియా వారిని ఇరికించారన్నారు. ఈ కేసుతో తమకు ఎలాంటి సంబంధంలేదని, తాము నిర్దోషిగా బయటకు వస్తామన్నారు.

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	133
స్కిన్ చికెన్	240
స్కిన్‌లెస్	264

కోడిగుడ్ల ధర (100): 530

ప్రభుత్వ పథకాలు వినియోగించుకోండి

కలిగిరి, మే 23(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఎంపీడీవో ప్రత్యూష పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా సన్న చిన్నకారు రైతులకు పండ్ల, పూల తోటలు, పొలంలో అభివృద్ధి పనులకు సంబంధించి శుక్రవారం అనంతపురం, కావలిముస్తాపురం, వెలగపాడు గ్రామాల్లో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఆసక్తిగల రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. సన్న, చిన్నకారు(స్మాల్ ఫార్మర్) సర్టిఫికేట్, పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు తప్పనిసరిగా దరఖాస్తుతోపాటు తప్పనిసరిగా అందించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కావలిముస్తాపురం, వెలగపాడు సర్పంచులు పోలవరపు సుబ్బనాయుడు, దేవనబోయిన హజరత్తయ్య, ఎంపీటీసీ సభ్యుడు గాలి రమణయ్య, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

ఆదాయం కోసం ఆచారాన్ని మంట కలపొద్దు

కందుకూరు, మే 23(ఆంధ్రజ్యోతి): కందుకూరు గ్రామదేవత అంకమ్మ ఆలయానికి ఆదాయం కోసం ఆలయ ఆచార వ్యవహారాలను తుంగలో తొక్కేలా అధికారపార్టీ ప్రజాప్రతినిధులు ప్రయత్నిస్తుండటం తగదని ఆమ్ ఆద్మీ పార్టీ జోనల్ కన్వీనర్ నేతి మహేశ్వరరావు విమర్శించారు. శుక్రవారం సాయంత్రం ఆయన అంకమ్మ దేవాలయాన్ని సందర్శించి పూజారులు, ఆచారస్తులతో సమావేశమై షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం జరుగుతున్న ప్రయత్నాలపై చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంకమ్మ ఆలయం 29 దేవరలతో చుట్టుపక్కల అన్ని గ్రామాలతో కలుపుకుని వివిధ కులాలు, వర్గాలకు సంబంధించిన మిరాశిదారులతో 45 రోజుల పాటు ఘనంగా తిరుణాళ్ల జరుపుకునే ఆలయమని, అంతటి వైభవం కలిగిన ఈ ఆలయ ప్రాంగణంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తే ఆలయ ఆచారాలన్నీ మరుగున పడిపోతాయన్నారు. అమ్మవారి జాతర జరుపుకునే అవకాశం కూడా లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అంకమ్మగుడి నిర్వహణ ఖర్చులపేరుతో షాపింగ్‌కాంప్లెక్స్ అంటున్నారని, అయితే తిరుణాళ్లకు ఆచారస్తులు సిద్ధపడిన నాడు దుకాణాలన్నీ తొలగించాల్సి వస్తుందన్న విషయం మర్చిపోరాదని ఆయన పేర్కొన్నారు.

నేడు ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి రాక



లింగసముద్రం ఉన్నత పాఠశాలలో ప్రారంభానికి సిద్ధమైన వాటర్ ప్లాంట్

లింగసముద్రం, మే 23(ఆంధ్రజ్యోతి) : నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావులు శనివారం లింగసముద్రం హైస్కూల్‌కు రానున్నట్లు ప్రధానోపాధ్యాయుడు ఉమ్మడిశెట్టి మాధవరావు ఓ ప్రకటనలో తెలిపారు. జనసేన పార్టీ మండల అధ్యక్షుడు అంగుళూరి నరసింహారావు తన సొంత నిధులు 1.50 లక్షలతో నిర్మించిన గదిలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తన వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా సుమారు రూ.5 లక్షలతో మినీ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారని తెలిపారు. వీటిని ఉదయం 9 గంటలకు ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రారంభిస్తారని తెలిపారు.

కోడి పందేల స్థావరంపై పోలీసుల దాడి

కావలిరూరల్, మే 23(ఆంధ్రజ్యోతి): కావలి మండలం మన్నంగిదిన్నె పంచాయతీ మోర్లవారిపాలెం సమీపంలోని పొలాల్లో కోడి పందేల స్థావరంపై శుక్రవారం పోలీసులు దాడులు చేశారు. రూరల్ సీఐ రాజేశ్వరరావుకు అందిన సమాచారం మేరకు ఎస్‌ఐ బాలకృష్ణయ్య తన సిబ్బందితో కలిసి నిర్వహించిన ఈ దాడుల్లో కోడి పందేలు ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 1 కోడిపుంజు, రూ.1580 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

అగ్నిప్రమాద బాధితుడికి రెడ్‌క్రాస్ చేయూత



అగ్నిప్రమాద బాధితుడు మధుబాబుకి రిలీఫ్‌కిట్లు అందచేస్తున్న రెడ్‌క్రాస్ బాధ్యులు

కావలి, మే 23(ఆంధ్రజ్యోతి): కొండాపురం మండలం రామానుజపురంకు చెందిన అగ్నిప్రమాద బాధితుడు మధుబాబుకు శుక్రవారం కావలి రెడ్‌క్రాస్ భవనంలో రెడ్‌క్రాస్ రిలీఫ్ కిట్లను అందచేశారు. ఇటీవల మధుబాబు ఇల్లు కాలిపోయి సర్వం కోల్పోవడంతో ఆయన కావలి రెడ్‌క్రాస్‌ను సంప్రదించారు. దీంతో రెడ్‌క్రాస్ తక్షణ సహాయం కింద వంటపాత్రలు, దుస్తుల కిట్లను అందచేసింది. ఈ కర్యాక్రమంలో రెడ్‌క్రాస్ బాధ్యులు డీ.రవిప్రకాష్, కే.హరినారపరెడ్డి, నల్లిపోగు ప్రణీత, బీఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

ఎన్నాళ్లకెన్నాళ్లకో..!

- కావలి కాలువ కింద పూర్తి స్థాయిలో రెండో పంటకు సాగునీరు
- సోమశిల జలాలతో పాటు వర్షం నీటితో సీబీఆర్‌లో జలకళ
- బోరుబావుల కింద ముందుగానే నారుమడులు
- వరి సాగుకు సమాయత్తమైన రైతులు
- వ్యవసాయ కూలీలకు వేసవిలో పనులు



సోమశిల జలాలతో పాటు వర్షపునీరు చేరడంతో నిండుకుండను తలపిస్తున్న చినక్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయరు

జలదంకి, మే 23(ఆంధ్రజ్యోతి) : సోమశిల ప్రాజెక్ట్ నిర్మాణం జరిగిన 50 ఏళ్ల తరువాత మెట్టప్రాంతగా పిలువబడే కావలి కాలువ ఆయకట్టుకు పూర్తిస్థాయిలో 74 వేల ఎకరాలకు రెండో పంటకు సాగునీటి కేటాయింపులు చేశారు. గత కొన్నేళ్లుగా పెన్నానదిపై సంగం బ్యారేజీ నిర్మాణం తరువాత కావలి కాలువ ఆయకట్టు డెల్టా ప్రాంతంతో సమానంగా రెండు పంటలకు సోమశిల జలాలు పంపిణీ జరుగుతాయనుకున్న ఆయకట్టు రైతుల కల ఈ ఏడాదితో నెరవేరింది. సోమశిలప్రాజెక్ట్‌లో 40 టీఎంసీలకు పైగా నీరు నిల్వ ఉండడంతో ఇటీవల నెల్లూరులో జరిగిన ఐఏబీ (జిల్లా సాగునీటి సలహా మండలి) సమావేశంలో కావలి కాలువ కింది పూర్తి ఆయకట్టుకు సాగునీటి కేటాయింపులు చేస్తూ అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఈ ప్రాంత అన్నదాతల కల ఆ నాటితో నెరవేరినట్లయింది. అయినా నిన్నమొన్నటి వరకు సక్రమంగా కాలువలకు నీరు వస్తాయో, రావోననే అనుమానంతో రైతులందరూ సాగుకు సిద్ధం కాలేదు. కొందరు రైతులుమాత్రమే వ్యవసాయ బోర్లు, బావుల కింద ఈనెల మొదటి వారంలోనే వరినారుమళ్లు పోశారు. కాగా మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో రైతుల్లో మనోధైర్యం ఏర్పడి కావలి కాలువ ఆయకట్టు కింద వరి నారుమళ్లు జోరుగా పోస్తున్నారు. అలాగే అటు సోమశిల జలాలు, ఇటు అకాల వర్షంతో వస్తున్న నీరుతో చినక్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయరు నిండుకుండను తలపిస్తోంది. ముందుగా నారుమడులు సిద్ధం చేసుకున్న రైతులు వరినాట్లు వేసేందుకు ట్రాక్టర్లతో దుక్కులు చేస్తున్నారు. గ్రామాల్లో వ్యవసాయపనులు ముమ్మరం కావడంతో కూలీలకు ఉపాధి దొరుకుతోంది. మామూలుగా ఈ ప్రాంతంలో ప్రతి ఏడాది ఒక్క పంట మాత్రమే వరిసాగు జరిగేది. దీంతో వ్యవసాయ కూలీలకు వేసవిలో పని దొరికేది కాదు. కానీ ఈ ఏడాది మాత్రం వేసవిలో కూడా పనులు దొరుకుతుండడంతో వ్యవసాయ ుకూలీలలో ఆనందం వ్యక్తమవుతోంది.

● ఎరువులు, విత్తన దుకాణాలు కళకళ

కావలి కాలువ కింద సుమారు 74 వేల ఎకరాల్లో రెండో పంట సాగుచేసేందుకు అవకాశం లభించడంతో కావలి పట్టణం, జలదంకి, బోగోలు తదితర ప్రాంతాల్లో ఎరువులు, విత్తన దుకాణాలు రైతన్నలతో కళకళలాడుతున్నాయి. దుకాణదారులకు వ్యా పారం వేసవిలో కూడా జరుగుతుండడంతో వ్యాపారుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. సాధారణంగా నవంబరు నుంచి మార్చి మాసాల మధ్య కాలంలోనే ఎరువుల దుకాణాల్లో వ్యాపపారం ఉం టుంది. కానీ ఈ ఏడాది అందుకు భిన్నంగా ఈ ఏడాదంతా వీరికి వ్యాపారం జరగనుంది.

● రైతులకు సలహాలు అవసరం

కావలి కాలువ కింద ఆయకట్టు రైతులకు రెండో పంటగా వరి సాగు మొదటి సారి కావడంతో వీరికి వ్యవసాయశాఖ అధికారులు సాగులో మెలకవలతో కూడిన సూచనలు, సలహాలు ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా విత్తనశుద్ధి నుంచి నారుమడి పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మం దుల వాడకంపై అవగాహన కల్పిస్తే రైతులకు ప్రయోజనం ఉంటుంది. దీనితో అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని రైతులు అంటున్నారు.



అన్నవరంలో బోరుబావి కింద సిద్ధం చేసుకున్న నారుమడి

టీడీపీ హయాంలోనే కాలువ అభివృద్ధి

జలదంకి, మే 23(ఆంధ్రజ్యోతి) : కావలి కాలువ అభివృద్ధి నాడు, నేడు టీడీపీ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సంగం వద్ద సోమశిల జలాలు వదిలితే చినక్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయరుకు చేరాలంటే వారం రోజులపైనే పట్టేది. కాలువ పూడికతో నిండి, తూములు మరమ్మతులకు గురైనా పట్టించుకునే నాథుడు లేక సాగునీటి కోసం రైతులు అల్లాడిపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సాగునీటిరంగంపై దృష్టిపెట్టి గత వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకుండా వదిలేసిన కావలి కాలువ పూడికతీతకు రూ.3.78 కోట్లు కేటాయించారు. దీంతో నెలరోజుల వ్యవధిలో 56 కిలోమీటర్లు పొడవునా పూడిక తీత పనులు పూర్తి చేయించి కాలువకు ఇరువైపులా జీప్‌ట్రాక్‌పై ఉన్న చెట్లను తొలగింపజేశారు. నాడు కావలి ఎమ్మెల్యేగా ఉన్న వంటేరు వేణుగోపాల్‌రెడ్డి బ్రాహ్మణక్రాకలో జన్మభూమి సభకు హాజరైన అప్పటి సీఎం చంద్రబాబునాయుడుకు కావలికాలువ దుస్థితి వివరించడంతో ఆ సభలోనే రూ.కోటి మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. వెంటనే ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో అప్పట్లో పూడికతీత పనులు చేశారు. తదనంతరం ఉదయగిరి ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు బీద సోదరులతో కలసి మరోసారి కావలికాలువ దుస్థితిపై అప్పటి సీఎం చంద్రబాబుకు వివరించి కాలువ స్థిరీకరణకు, సీబీఆర్‌కు పైభాగాన బైపాస్ కాలువకు రూ.45 కోట్లు మంజూరు చేయించారు. దీంతో సంగం నుంచి కాలువ చివరి వరకు వెడల్పు పనులు చేపట్టడంతో 500 క్యూసెక్కులకు పరిమితమైన కాలువలో నేడు 1000 క్యూసెక్కులు ప్రవహిస్తోంది. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ఈ కాలువకు ఒక్కరూపాయి విదల్చలేదు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్నా ఇకసారి రూ.2కోట్లు మంజూరు చేసింది. ప్రస్తుతం కావలి, ఉదయగిరి ఎమ్మెల్యేలు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, కాకర్ల సురేష్‌లు కాలువ పూడికతీత, తూముల మరమ్మతులు, గేట్లు దుస్థితిని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి పూడికతీతకు రూ.3.78 కోట్లు మంజూరు చేయించి పనులు పనులు పూర్తిచేయించారు. దీంతో ఈనెల 15న సంగం వద్ద 700 క్యూసెక్కుల సోమశిల జలాలు కావలికాలువకు విడుదల చేయగా 16వ తేదీకి 24 గంటల వ్యవధిలో 50 కిలోమీటర్లు దూరంలో ఉన్న చినక్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయరు చేరాయి. దీంతో గురువారానికి సీబీఆర్‌లో 192 ఎంసీఎఫ్‌టీ నీరు చేరి రిజర్వాయరు పూర్తిస్థాయిలో నిండిపోయింది. దీంతో రైతులు సీఎం చంద్రబాబును, ఎమ్మెల్యేలను ప్రశంసిస్తున్నారు.



కావలి కాలువ పూడికతీతతో సజావుగా సీబీఆర్‌కు చేరుతున్న సోమశిల జలాలు

బాలికల ఉజ్వల భవిష్యత్ కోసమే కిశోరి వికాసం



వలేటివారిపాలెం : పోకూరు అంగన్‌వాడీ కేంద్రంలో బాలికలకు కిశోరి వికాశంపై అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ సునీత



చిట్రగుంట : కిశోరి వికాసంపై గోడపత్రిక ఆవిష్కరించి అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ సుప్రజ

వలేటివారిపాలెం, మే 23(ఆంధ్రజ్యోతి) : యుక్త వయస్సులో ఉన్న బాలికల ఉజ్వల భవిష్యత్‌కు కిశోరి వికాసం కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీత తెలిపారు. మండలంలోని పోకూరు అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం బాలికలకు కిశోరి వికాసంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్త సరస్వతి, హెల్పర్‌లు నయోమి, శ్యామల, బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

విద్య, వ్యక్తిగత పరిశుభ్రత అవసరం

చిట్రగుంట : కిశోర బాలికలకు ముఖ్యంగా విద్య, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన అవసరమని సూపర్‌వైజర్ సుప్రజ అన్నారు. బోగోలు మండలంలోని బీజీపీ కండ్రిక, కమ్మవారిపాలెం అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం జరిగిన కిశోరి వికాశం కార్యక్రమాల్లో సూపర్‌వైజర్ సుప్రజ పాల్గొని కిశోరి బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. దీంతో పాటు ప్రభుత్వం అందచేస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్‌ఎం, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు. సూపర్‌వైజర్ కోటేశ్వరి ఆధ్వర్యంలో ఉమామహేశ్వరపురంలో జరిగిన కార్యక్రమంలో ఎంఎస్‌కే మౌనిక, ఈఏ భరత్, ఏఎన్‌ఎం తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్ల పేరుతో సీసీ రోడ్లు ధ్వంసం

● పట్టించుకోని అధికారులు



ఆర్వోబీ వంతెన కింది దక్షిణ అప్రోచ్ రోడ్డులో సీసీ రోడ్డును పగలకొడుతున్న ప్రైవేట్ వ్యక్తులు

కావలి, మే 23(ఆంధ్రజ్యోతి): పైపులైన్ల పేరుతో ప్రైవేట్ వ్యక్తులు సీసీ రోడ్లు ధ్వంసం చేస్తున్నా మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అసలే అధ్వానంగా ఉన్న రోడ్లు బాగుచేయడం కనాకష్టంగా ఉన్నా పట్టణంలో బాగున్న రోడ్లను ధ్వంసం చేస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. పట్టణంలోని ఉదయగిరి రైల్వే ఓవర్ బ్రిడ్జికి దక్షిణ వైపున ఉన్న అప్రోచ్‌రోడ్డుకు ఎంతో పోరాటఫలితంగా గత టీడీపీ ప్రభుత్వంలో సీసీ రోడ్డు వేశారు. దీంతో రాకపోకలకు అనువుగా ఉన్న ఆ రోడ్డును ప్రైవేట్ వ్యక్తులు తమ ఆక్రమణలలో ఉన్న స్థలానికి మంచి నీటి పైపులైన్ల కోసం శుక్రవారం సీసీ రోడ్డు పగుల కొట్టారు. వాస్తవంగా మంచినీటి కుళాయి కనెక్షన్ తీసుకోవాలంటే మున్సిపాల్టీకి డిపాజిట్ కట్టి సీసీరోడ్డు కట్ చేయాలంటే దానిని కట్ చేసేందుకు తిరిగి కాంక్రీట్‌తో నిర్మాణం చేపసట్టేందుకు అయ్యే మొత్తం మున్సిపాల్టీకి చెల్లించాలి. దీంతో మున్సిపాల్టీ నిబంధనల మేరకు రోడ్డు కట్ చేసి కనెక్షన్ ఇస్తారు. కానీ కావలిలో మున్సిపల్ అనుమతులు లేకుండా ఎవరికి వారు ఇష్టానుసారంగా రోడ్లు పగుల కొట్టి కుళాయి కనెక్షన్‌లు వేసుకుంటున్నా అడిగేవారు లేరు. మున్సిపల్ అధికారులు స్పందించి ప్రభుత్వ నిబంధనలు అమలు చేసి మున్సిపల్ ఖజానాకు నష్టం జరుగకుండాచూడడంతో పాటు రోడ్లు ధ్వంసం కాకుండా చూసుకోవాలన్నారు.

అకాల వర్షం జామాయిల్‌కు మేలు!

● పూర్తిస్థాయిలో భూముల పదును ● దుక్కులు దున్ని ఎరువులు వేసేందుకు కర్షకుల సన్నద్ధం



కందుకూరు ప్రాంతంలో సాగు చేసి ఉన్న లేత జామాయిల్ తోట

కందుకూరు, మే 23(ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా మండువేసవిలో ఉష్ణతాపం నుంచి ప్రజలకు ఉపశమనం కలిగించటమే గాక జామాయిల్ తోటలు పెంచుతున్న రైతులకు ఎంతో మేలు చేస్తోంది. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కందుకూరు ప్రాంతంలో మూడు రోజుల పాటు కురిసిన వర్షాలతో ఈ ప్రాంతంలో భూములు పూర్తిస్థాయిలో పదునెక్కి పంటలకు ఎంతో మేలుచేసిందని చెబుతున్నారు. వేలాది ఎకరాలలో సాగుచేసి ఉన్న జామాయిత్‌తో పాటు వేసవి పంటలుగా సాగు చేసిన నువ్వు, పెసర, పొద్దుతిరుగుడు, వేరుశనగ సాగుకి ఈ వర్షం ఎంతో ఉపయోగపడుతుంది. కొన్ని దశాబ్దాలుగా కందుకూరు ప్రాంతంలో జామాయిల్ సాగు అత్యధిక సాగువిస్తీర్ణంలో చేపడుతారు. దీనికితోడు రెండేళ్లుగా అనూహ్యంగా జామాయిల్ కర్రకు మంచి గిట్టుబాటు ధర లభించడంతో ఈ ఏడాది వేలాది ఎకరాల్లో తోటలు సాగుచేసి ఉన్నారు. మొత్తంగా కందుకూరు డివిజన్‌లో కనీసం 60వేల ఎకరాలకు పైనే జామాయిల్ సాగు జరిగి ఉందని అంచనా. లేత జామాయిల్ ఎండల ప్రభావంతో కునారిల్లుతాయని రైతులు రుతుపవనాల కోసం ఎదురుచూస్తున్న తరుణంలో అనూహ్యంగా ఉపరితల ఆవర్తనం ఈ ప్రాంతంలో సరాసరిన 6 సెం.మీటర్ల వర్షం కురవటంతో భూములు పూర్తిస్థాయిలో నీరు తాగటమే గాక కుంటలు, చెక్‌డ్యాంలకు ఓమోస్తరు నీరుకూడా చేరింది. దీనికితోడు ఈనెలాఖరులోగా నైరుతి రుతుపవనాలు కూడా వస్తాయని ఇందుకు అనుకూల వాతావరణం ఏర్పడిందని వాతావరణశాఖ అధికారులు ప్రకటించటంతో రైతులు జామాయిల్ సాగుచేసిన భూముల్లో సేద్యాలుచేసి ఎరువులు పెట్టేందుకు సన్నద్ధమవుతున్నారు. సాధారణ పరిస్థితుల్లో అయితే తొలకరి వర్షాలకు భూములు పదునైతే ఆగస్టు, సెప్టెంబరు మాసాల్లో ఎరువులు వేసేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి. కానీ ఈ ఏడాది మేలోనే ఎరువులు వేసేందుకు అనుకూల పరిస్థితులు రావడంతో లేత జామాయిల్ సాగు చేసిన రైతులు ఎంతో ఆనందిస్తున్నారు. ప్రస్తుతం భూమిలో ఉన్న పదునుతో ఎరువులు వేస్తే నైరుతి రుతుపవనాల ప్రభావంతో ఈ నెలాఖరు నుంచి జూన్ ప్రథమార్థంలోగా వర్షాలు పడనున్నందున ఎరువులు బాగాపట్టి చెట్లు ఏపుగా పెరుగుతాయని, దీనివల్ల సాధారణ సమయం కన్నా ఆరు నెలలు ముందే తోటలు కటింగ్‌కు వచ్చేలా పెంచుకునే అవకాశం కలిగిందని రైతులు చెబుతున్నారు. అంతేగాక పెద్దగా వేసవితాపం ప్రభావం కూడా లేకుండాపోయినందున చెట్లు గిడసబారిపోకుండా పెరుగుదలలో ఉన్నాయని ఆనందిస్తున్నారు జామాయిల్‌కు డీఏపీ, 20-20, యూరియా లాంటి ఎరువులకు కొరతలేకుండా అందించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

కనుల పండువగా హనుమంతుడి గ్రామోత్సవం

● ఉత్సవాల్లో అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శన

కావలిటౌన్, మే 23(ఆంధ్రజ్యోతి): కావలి పట్టణం ముసునూరు మందాటి చెరువు వద్ద వెలసివున్న హనుమత్ క్షేత్రంలో జరుగుతున్న హనుమత్ జయంత్యుత్సవాలు శుక్రవారం ముగిశాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఉదయం అభిషేకాలు, నిత్య హోమం, పంచముఖ హనుమత్ గాయత్రి హోమం, మహా నివేదన, హారతి అనంతరం తీర్థప్రసాద వితరణ జరిగాయి. సాయంత్రం నిత్య హోమం, పూర్ణాహుతి ప్రత్యేక పూజలు జరిగాయి. రాత్రి ఆంజనేయస్వామి ఒంటె వాహనంపై మంగళ వాయిద్యాలు, బాణాసంచాల నడుమ గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో రాముల వారికి మంగళ హారతి అందించిన జరిగిన చిన్నారుల నృత్యరూపం భక్తులను అలరించింది. మద్దూరుపాడు వీరాంజనేయస్వామి ఆలయంలోనూ ఉత్సవాలు ముగిశాయి.



ఒంటె వాహనంపై ఊరేగుతున్న ఆంజనేయస్వామి



మంగళహారతి నృత్య ప్రదర్శనలో చిన్నారులు

బాబోయ్.. కుక్కలు!



వలేటివారిపాలెం, మే 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని కాకర్లపాలెం, వలేటివారిపాలెం, పోకూరు, చుండి తదితర గ్రామాల్లో కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. గ్రామాల్లో ఎక్కడ పడితే అక్కడ కుక్కలు దర్శనమిస్తూ స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. బస్టాండు సెంటర్లలోని మాంసం దుకాణాలు వద్ద చికిన్, మటన్ వ్యర్థాలు విరివిగా దొరుకుతుండడంతో కుక్కల సంఖ్య గణనీయంగా పెరిగి చికిన్, మటన్ తీసుకెళ్లేవారి వెంట పడి దాడి చేస్తున్నాయి. వాహనాల వెంట పడి వాహనదారులను తరుముతున్నాయి. చిన్నపిల్లల వెంట పడి వారి చేతుల్లో ఉన్న తినుబండారాలను లాక్కెళ్లి గాయపర్చుతున్నాయి. రాత్రి వేళ్లలో కుక్కలు దెబ్బకు ప్రజలు బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. పగలు పొలాల్లో ఉన్న మేక, గొర్రెపిల్లలను చంపి తినేస్తున్నాయి. గత వారంలో మల్లెబోయిన కృష్ణయ్యకు చెందిన ఆరు గొర్రె పిల్లలను చంపి తిన్నాయి. దీంతో పాదచారులు, ఇటు ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు. కుక్కలను నియంత్రించాల్సిన పంచాయతీ అధికారులు తమ బ్యాధ్యత కాదులే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయమై ఎంపీడీవో నరేంద్రదేవ్‌ను వివరణ కోరగా కుక్కలు, కోతులు నియంత్రణకు చర్యలు చేపడతామన్నారు.

సీతారాములకు కుంభాభిషేకం



పూర్ణకుంభాలను తీసుకువస్తున్న ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు

అల్లూరు, మే 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని తూర్పుగోగులపల్లి పంచాయతీ చంద్రశేఖరపురంలోని సీతారాముల ఆలయంలో శుక్రవారం మండల కుంభాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. నూతన ఆలయ నిర్మాణం సందర్భంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ చేపట్టి 48 రోజులు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ పాలక మండలి సభ్యులు తెలిపారు. ఉదయం గణపతి పూజ, పుణ్యాహవచనం, మండపారాధన, సీతారాములకు పంచామృతాభిషేకం, మూలమంత్ర హోమాలు, కుంభాభిషేకం, ప్రత్యేక పూజ, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని భక్తులు విశేషంగా పాల్గొని సీతారాములను దర్శించుకుని తీర్థప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కీర్తి వెంకయ్య, ముంతా శ్రీనివాసులు, నెల్లూరు కాంతారావు తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ జెండాను ఆవిష్కరిస్తూ..

పసుపు పండుగ!

అట్టహాసంగా నెల్లూరు పార్లమెంట్ టీడీపీ మహానాడు



మహానాడు వేదికపై నృత్యం చేస్తున్న యువతులు

జిల్లావ్యాప్తంగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలతో నెల్లూరు పార్లమెంట్ టీడీపీ మహానాడు విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకుల్లో అత్యధిక శాతం మంది పసుపు వస్త్రాలు ధరించి రావడంతో సభా ప్రాంగణం పసుపుమయం అయ్యింది. ఇక ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు ఒకరినొకరు అలింగనం చేసుకుంటూ సరదాగా మాట్లాడుకున్నారు.

- నెల్లూరు (ఆంధ్రజ్యోతి)



ఎంపీ వేమిరెడ్డితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి, మధ్యలో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



మంత్రులు ఆనం, నారాయణ ముచ్చట్లు



ఎమ్మెల్యేలు కాకార్ల సురేష్, కావ్య కృష్ణారెడ్డి, నాగేశ్వరరావుల మాటామంతీ



మంత్రి నారాయణతో మాట్లాడుతున్న నుడా చైర్మన్ కోటంరెడ్డి



భారీగా పెరిగిన నగదు రహిత చెల్లింపులు

కాఫీ, టీ, బిస్కెట్... అన్నీ ఆన్‌లైనే!

ఒకప్పుడు జేబునిండా డబ్బులుంటే మురిసిపోయే వారు. ఇప్పుడు చొక్కా జేబులో చిల్లిగవ్వ లేకపోయినా, క్రెడిట్, డెబిట్ కార్డులు లేకపోయినా స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు ఎన్ని లక్షల లావాదేవీలైనా చేసేయొచ్చు. సామాన్యుల నుంచి కోటీశ్వరుల వరకు అందరూ అనుసరిస్తున్న విధానం ఒక్కటే... అదే ఆన్‌లైన్ పేమెంట్. రోడ్డు పక్కన బండిపై టీ తాగే దగ్గర్నుంచి షోరూమ్‌లో బంగారం కొనేవరకు అన్నింటికీ ఆన్‌లైన్ చెల్లింపులే!. పెద్దనోట్ల రద్దు, కొవిడ్ తదితనంతర పరిణామాలతో క్యాష్‌లెస్ పేమెంట్స్ విపరీతంగా పెరిగాయి. దీనికితోడు సాంకేతిక విప్లవంతో స్మార్ట్‌ఫోన్ వాడకం పెరగడం, పలు రకాల యాప్‌లు అందుబాటులోకి రావడంతో ఆన్‌లైన్ చెల్లింపులు ఊపందుకున్నాయి.



- స్మార్ట్ ఫోన్‌తోనే లావాదేవీలు
- యూపీఐ, నెట్ బ్యాంకింగ్‌తో కొనుగోళ్లు
- పెద్ద నోట్ల రద్దు... కొవిడ్ ప్రభావం...
- సాంకేతిక విప్లవంతో తగ్గిన నగదు చెలామణి

నెల్లూరు (హరనాథపురం), మే 23 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఆన్‌లైన్ లావాదేవీలు బాగా పెరిగిపోయాయి. 2016 నవంబరు 8న ప్రధాని మోదీ పెద్దనోట్ల రద్దును ప్రకటించాక కొద్ది రోజులు సామా న్యులు నగదుకు తీవ్ర ఇబ్బందులు పడిన ప్పటికీ ఆ తర్వాత ఆన్‌లైన్ చెల్లింపులు జోరందుకున్నాయి. నల్లడబ్బును వెలికి తీయం, ఉగ్రవాదానికి ఊతమిస్తున్న నకిలీ కరెన్సీని అదుపు చేయడం, స్విస్ బ్యాంకులో మూలుగుతున్న రూ.లక్షల కోట్లను వెనక్కు రప్పించడం, అదే సమ యంలో నగదు రహిత లావాదేవీ లను పెంచడం లక్ష్యంగా ప్రధాని తీసుకున్న నిర్ణయం మంచి ఫలితాలను ఇచ్చింది. దీనికితోడు కొవిడ్ మహమ్మారి విజృంభిం చిన సమయంలో ఇళ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితుల్లో ఎక్కువ మంది ఆన్‌లైన్ కొనుగోళ్లకు అలవాటుపడ్డారు. ఇంటికి కావలసిన చిల్లర సామాన్లు మొదలు, రోజువారీ అవసరమైన కూరగాయలు, భోజనం వరకు అన్నింటినీ ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవడం పెరిగింది. నేరుగా వెళ్లాల్సిన అవసరం లేకపోవడం, ఇంటి వద్దకే కావలసినవి వస్తుండటంతో ఈ విధానాన్ని కొనసాగిస్తున్నారు.

యూపీఐలతో సులభతరం

స్మార్ట్‌ఫోన్ల వాడకం బాగా పెరగడం, గూగుల్ పే, ఫోన్, పేటీఎం, భీమ్ వంటి పలు యూపీఐలు అందుబాటులోకి రావడంతో సామాన్యులకు కూడా ఆన్‌లైన్ లావాదేవీలు చేయడం సులభతరమైంది. టీ, కాఫీ తాగినా, చిన్న బిస్కెట్ ప్యాకెట్ నుంచి కూరగాయలు, టెంకాయ నీళ్లు, ఇడ్లీ, దోశ కూడా ఆన్‌లైన్ పేమెంట్ చేసేస్తున్నారు. ఫలితంగా జిల్లాలో డిజిటల్ లావాదేవీలు బాగా పెరిగాయి. ముఖ్యంగా వర్తక, వాణిజ్యాలలో కొనుగోలుదారులు ఆన్‌లైన్ పేమెంట్ చేయడంతో చిల్లర సమస్య తగ్గడమే కాకుండా సమయం ఆదా అవుతోంది. దీంతో ఆన్‌లైన్ లావాదేవీల వైపు వర్తకులు మొగ్గుచూపుతున్నారు. పన్ను చెల్లింపు ఇబ్బంది ఉన్న వర్తకులు, నాలుగైదు ఆన్‌లైన్ ఖాతాలతో లావాదేవీలు జరుపుతున్నారు. అయితే టర్నోవర్‌ను బట్టి పన్ను చెల్లించాల్సిన పరిస్థితి ఉండడంతో కొంతమంది వర్తకులకు ఆన్‌లైన్ పేమెంట్లు ఇబ్బంది కలిగిస్తున్నాయి. ఇక, కొందరు వినియోగదారులు నెట్ బ్యాంకింగ్, ఫోన్ బ్యాంకింగ్ వంటి సదుపాయాల ద్వారా లావాదేవీలు కొనసాగిస్తున్నారు. బ్యాంకు ఖాతాలకు పెద్ద మొత్తాల్లో నగదు బదిలీలకు కూడా ఆన్‌లైన్ విధానాలనే అనుసరిస్తున్నారు. దీంతో నగదు చెలామణి బాగా తగ్గిపోయింది.

నగదును దాచేస్తున్నారు...

ఒకవైపు ఆన్‌లైన్ చెల్లింపులు భారీగా పెరుగుతుండగా మరోవైపు ప్రజలు నగదును దాచేస్తున్నట్లు నిపుణులు విశ్లేషిస్తున్నారు. వ్యక్తిగతంగా ఒకరి వద్దగానీ, ఒక కుటుం బంలోగానీ రూ.2లక్షలకు మించి నగదు ఉండకూడద నేది కేంద్ర ప్రభుత్వ నిబం ధన. అయినప్పటికీ అవకాశం ఉన్నంత మేరకు లిక్విడ్ క్యాష్‌ను భద్రపరు చుకుంటు న్నారు. కొందరైతే అనధికారిక సంపాద నంతా నగదు రూపంలో తీసుకుంటూ కోట్ల రూపాయలు దాచేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. స్థిరాస్థి విక్రయాలు తగ్గడం, మార్కెట్ అస్థిరత, యుద్ధ భయాలు, ఆర్థిక మాంద్యం వస్తుందనే ఊహాగానాల నేపథ్యంలో నగదు దొరకడం కష్టమవుతుందని కొందరు దాచేస్తున్నట్లు సమాచారం. ఒకవైపు మార్కెట్‌లో నగదు ఇబ్బంది ఎదురవుతుంటే, మరోవైపు సంపన్నుల వ్యక్తిగత లాకర్లలో నగదు నిల్వలు పేరుకుపోతున్నాయని పరిశీ లకులు వ్యాఖ్యా నిస్తు న్నారు. ఇప్పటికే మార్కెట్‌లో రూ.500 నోటు చలా మణి తగ్గుతూ వస్తోంది. బ్యాంకు లలో పలు సందర్భాలలో ఖాతాదా రులకు పెద్ద మొత్తంలో నగదు చెల్లించడానికి ఇబ్బందులు పడుతు న్నారు. ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా లాభాలు ఉన్నట్లే, నష్టాలు కూడా కనిపి స్తున్నాయి.

సీపెట్ డిప్లమో కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు (హరనాథపురం), మే 23 (ఆంధ్రజ్యోతి) : విజయవాడలోని భారత ప్రభుత్వ సంస్థ అయిన సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రో కెమికల్స్ అండ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ (సీపెట్) డిప్లమో కోర్సులలో ప్రవేశానికి ఈనెల 29లోగా దరఖాస్తు చేసుకోవాలని సీపెట్ డైరెక్టర్, సెంటర్ హెడ్ డాక్టర్ సీహెచ్ శేఖర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉద్యోగ కల్పనే లక్ష్యంగా టెక్నికల్ డిప్లమో, పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లమో కోర్సులను సీపెట్ అందిస్తోందని తెలిపారు. 10వతరగతి విద్యార్హతతో 3 సంవత్సరాల డిప్లమో ఇన్ ప్లాస్టిక్స్ టెక్నాలజీ (డీపీటీ), డిప్లమో ఇన్ ప్లాస్టిక్స్ మౌల్డ్ టెక్నాలజీ (డీపీఎంటీ), బీఎస్సీ విద్యార్హతతో 2 సంవత్సరాల పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లమో ఇన్ ప్లాస్టిక్స్ ప్రాసెసింగ్ అండ్ టెస్టింగ్ (పీజీడీ - పీపీటీ)అనే కోర్సులు సీపెట్‌లో ఉన్నాయని తెలిపారు. ఈ కోర్సులు పూర్తి చేసిన వారికి ప్రముఖ బహుళ జాతి కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తా మని పేర్కొన్నారు. ఈ కోర్సులకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ సదుపాయం కల్పించిందని తెలిపారు. 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు కూడా ఆన్‌లైన్ విధానంలో లింకు ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. సీపెట్ అడ్మిషన్ టెస్ట్ (సీఏటీ)ను జూన్ 8వతేదీ నిర్వహిస్తారని తెలిపారు. అందులో వచ్చిన ర్యాంక్ ఆధారంగా విజయవాడ కేంద్రంలో గల 150 సీట్లను భర్తీ చేస్తారని వివరించారు. పూర్తి వివరాలకు 98404 06117 నెంబరును సంప్రదించాలని కోరారు.

మహానాడు జనసమీకరణ పరిశీలకుడిగా కోటంరెడ్డి

నెల్లూరు (వైద్యం), మే 23 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 27, 28, 29 తేదీలలో కడపలో జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి వెంకటగిరి నియోజకవర్గం నుంచి జనసమీకరణ పరిశీలకుడిగా నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డికి టీడీపీ రాష్ట్ర కమిటీ బాధ్యతలు అప్పగించింది. ఆ నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివచ్చేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా కోటంరెడ్డి పేర్కొన్నారు.

రెండు బైక్‌ల ఢీ : యువకుడి మృతి

బుచ్చిరెడ్డిపాళెం, మే 23 (ఆంధ్రజ్యోతి) : రెండు బైక్‌లు ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన కాగులపాడు సెంటర్‌లో ముంబయి జాతీయ రహదారిపై శుక్రవారం చోటు చేసుకుంది. రేబాల పంచాయతీ అమ్మోరుతోపునకు చెందిన తమ్మిరెడ్డి శ్రీనివాసులు, సురేఖ దంపతులు తమ పిల్లలతో ఓ బైక్‌పై వెళుతుండగా, రోడ్డు దాటుతున్న మరో బైక్ అడ్డురావడంతో రెండూ ఢీకొన్నాయి. దీంతో రెండు బైక్‌లు తగిలి అటుగా వెళుతున్న పెనుబల్లికి చెందిన ఏడుకొండలు(35) తీవ్రంగా గాయపడి మృతి చెందినట్లు ఎస్‌ఐ సంతోష్‌రెడ్డి తెలిపారు. ఈ ప్రమాదంలో మొత్తం ఏడుగురికి గాయాలు అయ్యాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు.

‘ఉపాధి’ క్షేత్ర సహాయకురాలిపై విచారణ



సిబ్బందిని విచారిస్తున్న డ్వామా ఏపీడీ మృధుల

కొండాపురం, మే 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని భీమవర ప్పాడు ఉపాధి హామీ క్షేత్ర సహా యకురాలుపై గ్రామస్థుల ఫిర్యా దు మేరకు డ్వామా ఏపీడీ మృదుల శుక్రవారం గ్రామ సచి వాలయం వద్ద బహిరంగ విచారణ చేపట్టారు. కొంతకా లంగా ఉపాధి హామీ పనులకు సంబంధించి సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, ఎన్‌ఆర్‌ఐలు, వివాహమై ఇతర ప్రాంతాలకు వెళ్లిన వ్యక్తుల పేర్లను మస్టర్లలో నమోదు చేసుకోవడంతోపాటు ఒకరికి బదులు మరొకరిని పనుల్లో వినియోగిస్తూ క్షేత్ర సహాయకురాలు భాగ్యలక్ష్మి అవినీతికి పాల్పడినట్టు మాజీ సర్పంచు చాగంటి కృష్ణతోపాటు పలువురు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గ్రామంలో బహిరంగ విచారణ చేపట్టి పలువురి నుంచి రాతపూర్వక స్టేట్‌మెంట్లు సేకరించారు. దీనిపై సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు అందజేసి తదుపరి చర్యలు తీసుకుంటామని ఏపీడీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆదినారాయణ, ఏపీవో మురళి, వీఆర్వో పోలయ్య తదితరులు పాల్గొన్నారు.



చేజర్ల : చిత్తలూరు పీహెచ్‌సీ కేంద్రం

పీహెచ్‌సీలలో ప్రసవ వేదన!

ఆశించిన స్థాయిలో జరగని కాన్పులు • ఇలాగైతే ప్రభుత్వ లక్ష్యం నెరవేరేనా!?

నెల్లూరు (వైద్యం), మే 23 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ఓ లక్ష్యాన్ని నిర్దేశించి దీనికి అనుగుణంగా ఆదేశాలిస్తున్నా ఆ ఆదేశాలను వైద్య ఆరోగ్యశాఖ తుంగలో తొక్కుతోంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఎప్పటికప్పుడు పరిశీలించాల్సిన అధికారులు ఆ దిశగా కృషి చేయడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఇటీవల మార్చి నెలకు సంబంధించి ఆయా ఆరోగ్య కేంద్రాల పనితీరుపై గ్రేడ్‌లు ఇచ్చిన స్థతిలో నెల్లూరు నగరానికి కూతవేటు దూరంలో ఉన్న అల్లీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎలాంటి గ్రేడ్‌లకు నోచుకోలేదు. ఇదిలా ఉంటే ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాల పరిస్థితి మరింత అగమ్య గోచరంగా మారుతోంది. ఒక్కో కేంద్రంలో ఇద్దరు వైద్యులు ఉన్నా ప్రభుత్వ లక్ష్యం ప్రకారం ప్రసవాలు జరగడం లేదు. ఇదేమని అధికారులను ప్రశ్నిస్తే సరిదిద్దుతామని చెబుతున్నారే తప్ప ఆచరణలో చేతులెత్తేస్తున్నారు.

నెలకు 10 ప్రసవాలు జరగాలి

జిల్లాలో మొత్తం 52 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉండగా ఒక్కో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకు 10 ప్రసవాలు జరిగేలా ప్రభుత్వం ఓ లక్ష్యాన్ని నిర్దేశించింది. అయితే ఆ లక్ష్యాలను తుంగలో తొక్కుతున్న పీహెచ్‌సీలు తమ వద్దకు వచ్చే గర్భవతులను ప్రసవాల కోసం ఏరియా, జిల్లా ఆసుపత్రులకు రెఫర్ చేసి, చేతులు దులుపుకుంటున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోనే సాధారణ ప్రసవాలతోపాటు సిజేరియన్ ఆపరేషన్లు చేసే అన్ని వైద్య పరికరాలు నిపుణులైన వైద్యులు ఉన్నా అక్కడ ప్రసవాలు మాత్రం నామమాత్రంగా చేస్తున్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని చిత్తలూరు పీహెచ్‌సీలో 2024-25 కాలంలో ఒక్క ప్రసవం కూడా జరగలేదు. నెలకు 10 ప్రసవాల లెక్కన 52 పీహెచ్‌సీల పరిధిలో సంవత్సరానికి 6,240 ప్రసవాలు జరగాల్సి ఉన్నా కేవలం 498 ప్రసవాలు చేశారు. ఒక్కో పీహెచ్‌సీలో నెలకు 120 ప్రసవాలు చేయాల్సి ఉండగా, రెండంకెలు కూడా దాటలేదు. కేవలం రామతీర్థం పీహెచ్‌సీలో 30 ప్రసవాలు, లింగసముద్రంలో 27 ప్రసవాలు అత్యధికంగా జరిగినట్లు గణాంకాలు తెలియజేస్తున్నాయి.

ప్రసవాలు జరిగేలా మెరుగు పరుస్తాం



జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆశించిన స్థాయిలో ప్రసవాలు జరిగేలా కృషి చేస్తున్నాం. ప్రతి పీహెచ్‌సీ పరిధిలో నెలకు 10 ప్రసవాలు జరగాల్సి ఉంది. దీనికి సంబంధించి స్పష్టమైన ఆదేశాలు కూడా ఇచ్చాం. ఏదైనా హైప్రెగ్నెన్సీ కేసులు వస్తేనే ఏరియా, జిల్లా ఆసుపత్రులకు సిఫారసు చేయాల్సి ఉంటుంది. అయితే కొన్ని కేసులను అవసరం లేక పోయినా పెద్దాసుపత్రులకు సిఫార్సు చేయడం సరికాదు. తక్కువ ప్రసవాలు జరిగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం.

- డాక్టర్ సుజాత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి

2024-25 మధ్య కొన్ని పీహెచ్‌సీలలో జరిగిన ప్రసవాల సంఖ్య

పీహెచ్‌సీలు	ప్రసవాలు
చిత్తలూరు	0
గట్టుపల్లి	1
కొడవలూరు	1
మమ్మదాపురం	1
తుమ్మలపెంట	2
చిరమన	2
వేపినాపి	2
గిద్దలూరు	3
చాకలికొండ	3
నర్రవాడ	3
కోవూరుపల్లి	4
యల్లాయపాళెం	4
గండిపాళెం	4
ఇస్కపాళెం	4

122 పొగాకు బేళ్లు తిరస్కరణ

కలిగిరి, (ఆంధ్రజ్యోతి): స్థానిక పొగాకు వేలం కేంద్రానికి శుక్రవారం రైతులు 468 పొగాకు బేళ్లు విక్రయానికి తీసుకొచ్చారు. వేలంలో 10 కంపెనీల ప్రతినిధులు పాల్గొని 346 బేళ్లు కొనుగోలు చేశారు. కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.280, కనిష్ఠ ధర రూ.200, సగటు ధర రూ.246.48గా నమోదైంది.

ఆరోగ్య సమస్యలతో ఆత్మహత్య

నెల్లూరు(క్రైం), (ఆంధ్రజ్యోతి) : ఒంటరితనం, ఆరోగ్య సమస్యలతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల సమా చారం మేరకు... కృష్ణ జిల్లా గుడివాడకు చెందిన నరేష్‌కుమార్ (40), రఫియాబేగం ఏడేళ్ల కిందట ప్రేమ వివాహం చేసుకున్నారు. వారికి ఆరేళ్ల కుమారుడున్నాడు. నరేష్ కుమార్ పలు వ్యాపారాలు చేస్తూ మద్యానికి బానిసయ్యాడు. అనారోగ్యానికి గురికావడంతో గుండె ఆపరేషన్ చేయించుకున్నాడు. అయి నా అతను మద్యం మానకపోవంతో సంవత్సరం క్రితం భార్య అతనిని వదిలి పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పటి నుంచి నరేష్‌ను తల్లి రమా సుందరి చూసుకుంటోంది. వారిద్దరు ఆరు నెలల క్రితం నెల్లూరులోని జనార్దన్‌రెడ్డి కాలనీలో ఉంటున్న రమాసుందరి సోదరి పద్మావతి ఇంటికి వచ్చారు. స్థానికంగా ఓ ఇల్లు అద్దెకు తీసుకుని జీవిస్తున్నారు. ఒంటరితనం, అనారోగ్యంతో నరేష్‌కుమార్ బాధపడుతూ ఉండేవాడు. ఈ నేపథ్యంలో గురువారం ఇంట్లో తల్లి లేని సమయంలో ఫ్యానుకు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రాత్రి ఇంటికి వచ్చిన తల్లి కుమారుడిని చూసి కన్నీరుమున్నీరైంది. శుక్రవారం తెల్లవారుజామున నవాబుపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్‌ఐ రెహమాన్ మృతదేహాన్ని పరిశీలించి జీజీహెచ్ మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చాముండేశ్వరి బ్రహ్మోత్సవాలపై సమీక్ష

ఇందుకూరుపేట, మే 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గంగపట్నంలో వెలిసి ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రమైనచాముండేశ్వరి బ్రహ్మోత్సవాలపై తహసీల్దారు కృష్ణప్రసాద్, ఆలయ కార్యనిర్వాహణాధికారి తాతా శ్రీనివాసులు అధ్యక్షతన శుక్రవారం సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దారు కృష్ణప్రసాద్ మాట్లాడుతూ జూన్ 2 నుంచి 13వ తేదీ వరకు జరిగే ఈ బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి లోటుపాట్లు, అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. జూన్ 11, 13, 14వ తేదీల్లో ముఖ్య ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. బ్రహ్మోత్సవాలు సందర్భంగా జంతు బలులు నిషేధమన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల కృష్ణారెడ్డి, సాయినిరంజన్, కొండూరు వెంకటరమణారెడ్డి, బొద్దుకూరు సుధీర్, మారుబోయిన జనార్ధన్‌గౌడ్, బీజేపీ మండల ఉపాధ్యక్షులు కేతిరెడ్డి అవినాష్‌రెడ్డి, అమ్మహేచరీస్ అధినేత దుగ్గా శంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో పాల్గొన్న అధికారులు

సెంట్రల్ డివిజన్ ఈఈకి షోకాజు నోటీసు

- డీసిల్టింగ్‌లో అవకతవకలపై వివరణ ఇవ్వాలని ఆదేశించిన ఎస్‌ఈ

నెల్లూరు, మే 23 (ఆంధ్రజ్యోతి) : సంగం, నెల్లూరు బ్యారేజీల వద్ద జరుగుతున్న ఇసుక డీసిల్టింగ్ ప్రక్రియలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని పేర్కొంటూ ఇరిగేషన్ సెంట్రల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే నాగరాజుకు ఆ శాఖ ఎస్‌ఈ దేశానాయక్ షోకాజు నోటీసు ఇచ్చారు. చట్ట ప్రకారం తనపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని అందులో పేర్కొన్నారు. సూరాయపాలెం వద్ద ఓ కాంట్రాక్టర్ డ్రెడ్జింగ్ చేయకుండా నేరుగా భారీ యంత్రాలతో నదిలోనే ఇసుక తవ్వుతున్నా పట్టించుకోక పోవడం, నదిలో నీరు పారకుండా అడ్డంగా రోడ్డు వేసినా చర్యలు తీసుకోకపోవడంపై ఎస్‌ఈ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం మేజర్ ప్రాజెక్టులైన సం గం, నెల్లూరు బ్యారేజీ వద్ద డీసిల్టింగ్ అను మతులిచ్చే అధికారం సీఈకి ఉందని, మరి ఉన్నతాధికారులకు చెప్పకుండా డివిజన్ స్థాయిలోనే ఎలా అనుమతులు ఇచ్చారో వివరణ ఇవ్వాలంటూ ఎస్‌ఈ షోకాజు నోటీసులో పేర్కొన్నారు. అలానే రూ.40 లక్షలకు మించి టెండర్ పిలిచే అధికారం ఈఈకు లేదని, మరి రూ.కోట్లు విలువ చేసే డీసిల్టింగ్ టెండర్లను ఈఈ ఎలా పిలుస్తున్నారో కూడా వివరణ ఇవ్వాలంటూ ఆదేశించారు. దీనిని బట్టి చూస్తే డీసిల్టింగ్ ప్రక్రియలో భారీగా అవకతవకలు జరిగినట్లు స్పష్టమవుతోంది. అయితే మరో వారం రోజుల్లో పదవీ విరమణ చేయనున్న ఈఈ ఇప్పుడు షోకాజు నోటీసు అందుకోవడం ఇరిగేషన్ శాఖలో చర్చనీయాంశంగా మారింది.

కసుమూరు దర్గాలో భక్తుల రద్దీ

వెంకటాచలం, మే 23 (ఆంధ్రజ్యోతి): మండలం లోని కసు మూరు మస్తాన్ వలి దర్గాలో శుక్ర వారం భక్తుల రద్దీ నెలకొంది. తమిళ నాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాలతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.



దర్గా ప్రధాన ద్వారం వద్ద నెలకొన్న భక్తుల రద్దీ